19-2Pg1exHMNWJQE.qxd:19-2Pg1exHMNWJQE.qxd 1/1/02 8:19 AM Page 1

సాహిత్య
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 19 పేజీలు: 16 వెల: 6.50

బంగ్లా కొత్త అధ్యక్షుడిగా యూనస్! 2లో
శ్రీలంకలో ఎంపీల పెన్షన్లు రద్దు 5లో

## ఇక నాలుగుసార్లు ఓటర్ల నమోదు


పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న మంత్రి కందుల దుర్గేష్

### పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం
### కేంద్రచట్టంతో అనుసంధానం చేస్తూ చరిత్రాత్మక నిర్ణయం
### అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఇక ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో నేడుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2026కి కు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ తరపున పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులందరూ బిల్లును స్వాగతించారు. బిల్లులోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే గతంలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఓటుహక్కు పొందడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునే వారు. దీనివల్ల జనవరి 2న 18 ఏళ్లు నిండిన యువత మరోఏడాది వేచి చూడాల్సి వచ్చేది. తాజా సవరణ ప్రకారం, ఏడాదికి నాలుగు సార్లు (జనవరి 1,ఏప్రిల్ 1, జూలై 1, మరియు అక్టోబర్ 1)ఓటు హక్కు నమోదుకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్రచట్టం ఇప్పటికే ఈ నాలుగు >>2



బుధవారం విశాఖ తీరంలో జరిగిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు తదితరులు

## తీరప్రాంత భద్రతలో నౌకాదళం కీలకం

### అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
### రివ్యూలో పాల్గొన్న వివిధ దేశాల నౌకలు
### హాజరైన గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ తదితరులు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 18:** దేశ తీరప్రాంత ప్రయోజనాలు పరిరక్షించడంలో నావికాదళానికి కీలక పాత్ర అని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. సముద్ర వాణిజ్యంలో కూడా మన నేవీ >>2



## మరింత నాణ్యతతో తిరుమల లడ్డూలు

**తిరుమల,పిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూలకు అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు పారదర్శకంగా నిర్వహించేలా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే తిరుమలకు 2024 సెప్టెంబర్ నుండి కర్నాటక నందిని డెయిరీ ఆవునెయ్యి సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. నెయ్యి తరలించే ట్యాంకర్లకు తాళాలు సీల్ వేయడంతోబాటు జిపిఎస్ విధానం అమలుచేస్తున్నారు. అదేగాక గతంలో 2019-2024 మధ్య కాలంలో నెయ్యిసరఫరాకు నిబంధనలు మార్చి టెండర్లు కేటాయించిన విధానాన్ని రద్దుచేసిన ప్రస్తుత టిటిడి బోర్డు, అధికారులు నెయ్యిసరఫరా చేసేందుకు గతంలో 1,500కిలోమీటర్ల పరిధిలో డెయిరీలకు అనుమతించి సేకరణ చేసేలా చూశారు. ఇప్పుడు ఆ విధానంలో కూడా మార్పుచేసి ఆ పరిధిని 800 కిలోమీటర్లకు తగ్గించారు. ఈ పరిధిలో ఉన్న అన్ని అర్హతలు ఉన్న నిబంధనల మేరకు నెయ్యి సరఫరా చేసే డెయిరీలకు మాత్రమే అనుమతులు ఇచ్చినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. తిరుమల లడ్డూల నాణ్యత,పవిత్రతను కాపాడటానికి బోర్డు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.2024 సంవత్సరానికి ముందు శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత,రుచిపై వచ్చిన విమర్శలు, భక్తుల అనుమానాలను పరిగణనలోనికి తీసుకుని ప్రస్తుతం టిటిడి నెయ్యికొనుగోళ్ళలో భారీ మార్పులు చేపట్టిందని తెలిపారు. 2024 -2025 మధ్య కాలంలో గుత్తాధిపత్యానికి తావివ్వకుండా ఏడు విడతలుగా టెండర్లు నిర్వహించి, పారదర్శకంగా మొత్తం >>2

### ఆవు నెయ్యి కొనుగోలు పారదర్శకం
### 800 కి.మీ పరిధిలోనే నెయ్యిసేకరణ
### నిబంధనల మేరకే డెయిరీలకు టెండర్లు

## 37 రాజ్యసభ సీట్లకు మార్చి 16న ఎన్నికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి18:** రాజ్యసభ స్థానాల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని రెండు స్థానాలు సహా 10 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ నుంచి సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీలతో పాటు 37 మంది పదవీ కాలం ఏప్రిల్ నెలతో ముగియనుంది. మహారాష్ట్రలో 7(భగవత్ కిషన్‌రావు,ఫౌజియా తహసీన్,ప్రియాంక విక్రమ్,శరత్‌చంద్ర గోవిందరావు, మోహన్ పాటిల్,రజనీ అశోక్‌రావు, రాందాస్ అతవాలా), ఒడిశా 4(మమతా, ముజిబుల్లా ఖాన్,సుజీత్‌కుమార్,నిరంజన్), తమిళనాడు 6(ఎన్ఆర్ ఎలాంగో,సెల్వరాజు, తంబిదురల్,తిరిచి శివ,కణిమొళి,జి.కె,వాసన్), పశ్చిమ బెంగాల్ 5(సాకేత్,రితాబ్రత, వికాస్ రంజన్, మౌసమ్ నూర్,సుబ్రతా బక్షీ), అసోం 3(రామేశ్వర్,భువనేశ్వర్,అజిత్‌కుమార్), బీహార్ 5(ధారి సింగ్,ప్రేమ్‌చంద్,రామ్‌నాథ్, ఉపేంద్ర, నారాయణసింగ్), ఛత్తీస్‌గఢ్ 2(తేజ్‌పాల్‌సింగ్, ఫూలో దేవి),హర్యానా 2(కిరణ్ చౌదరి, రాం చందర్), హిమాచల్ ప్రదేశ్ 1(బాల గోస్వామి), తెలంగాణలో 2స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## భూముల తొలగింపు సరళం

### 22ఎ జాబితా నుంచి

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** 22ఎ నిషేధిత జాబితా నుండి భూములను తొలగించే ప్రక్రియను మరింత సరళతరం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు భూ ఆక్రమణ, 22ఎ జాబితా నుండి తొలగింపు అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సమాధానమిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూములను తొలగించేందుకు ఇప్పటికే మెమోను జారీ చేశామని, ఇందులో ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు కలుగజేసుకొని 22ఎ నిషేధిత భూముల సమస్య రాష్ట్ర మంతా ఉందని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా మంచి మార్గదర్శకాలు కూడా ఇచ్చిందని, ఇవి అమలయ్యేలా చూడాలని మంత్రి అనగానిని కోరారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ 22ఎ నిషేధిత జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామన్నారు. తమ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తాను, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకుంటూ ఒక టీమ్ గా ఏర్పడి 22ఎ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని చెప్పారు. పేదలకు లబ్ది జరిగేలా, సామాన్యులు నష్టపోకుండా ఉండేలా 22ఎ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించమని ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు మార్గ నిర్దేశం చేశారని, తాము ఆ దిశగా పని చేస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో 22ఎ భూముల తొలగింపునకు ఇచ్చిన ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక డ్రైవ్ చేపడతారని చెప్పారు. తిరువూరు మండలంలోని రామన్న పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 22 లో ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణపై ప్రశ్న అడగగా ఆ భూములకు సంబంధించి కోర్టు కేసులు నడుస్తున్నాయని, కోర్టు తీర్పు వచ్చేంత వరకు ఎదురు చూడాల్సి ఉందన్నారు. అలాగే విశాఖలో మాజీ సైనికోద్యోగులకు అసైన్డ్ చేసిన భూముల అమ్మకాలకు సంబంధించి బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములను పదేళ్ల తర్వాత వారు గానీ, వారి వారసులు గానీ అమ్ముకోవచ్చని, అయితే అలా కేటాయించిన భూముల్లో నీటి వనరులు ఉంటే కొన్ని సుప్రీం కోర్ట్, హైకోర్టుతీర్పుల రీత్యా, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని, అందుకే వాటిని నిషేధిత జాబితాలో పెట్టినట్లు మంత్రి తెలిపారు.

### అసెంబ్లీలో మంత్రి అనగాని సత్యప్రసాద్
### ఇంఛార్జ్ మంత్రులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ప్రత్యేక డ్రైవ్
### పేదలకు లబ్ధి చేకూరేలా నిషేధిత జాబితా భూములపై నిర్ణయం



## 24 నుంచి ఎమ్మెల్యేల క్రీడల పోటీలు

### ట్రోఫీలు, ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), మండలి సభ్యులకు (ఎమ్మెల్సీ లు) నిర్వహించనున్న ప్రత్యేక క్రీడా పోటీలను ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరపాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నిరంతరం రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజాప్రతినిధులకు మానసిక ఉల్లాసాన్ని పంచేలా ఈ క్రీడోత్సవం ఉండాలని, ఏర్పాట్లు ఎక్కాగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానంగా క్రీడల ఎంపిక, విజేతలకు అందించే ట్రోఫీలు, మరియు వారికి అందించే ప్రత్యేక క్రీడా దుస్తుల (జెర్సీ లు)పై లోతుగా చర్చించారు. పరుగు పందెం, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, >>2


బుధవారం అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులతో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## విద్యార్థులకు త్వరలో పోలవరం సందర్శన

### వారికి విజ్ఞాన యాత్రలు కూడా అవసరం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాలల విద్యార్థులకు త్వరలో పోలవరం ప్రాజెక్టును కూడా వీక్షించే అవకాశం కల్పిస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయాలంటే నాయకత్వం స్వీకరించాలని సూచించారు.బుధవారం కృష్ణాజిల్లా ఉయ్యూరు ప్రాంతానికి చెందిన దాదాపు 300మంది పాఠశాల, కళాశాలల విద్యార్థులు సభా గ్యాలరీల్లో కూర్చొని ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలు, చట్టాల రూపకల్పన ప్రక్రియను ప్రత్యక్షంగా >>2

## బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ సంస్థ తరపున న్యాయవాది జి. మల్లిఖార్జున్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. అసత్య, నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రకు పాల్పడ్డారంటూ బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు పంపించింది. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ దశాబ్దాలుగా ప్రజల నమ్మకాన్ని పొందిన హెరిటేజ్ సంస్థపై తప్పుడు ప్రచారంపై ఆయన సమాధానం చెప్పాలంటూ నోటీసులో తెలిపింది. హెరిటేజ్ సంస్థను చట్టబద్ధంగా నడుపుతూ పారదర్శక విధానాలతో పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు, గుర్తింపు పొందిందని హెరిటేజ్ సంస్థ పేర్కొంది. పూర్తి స్థాయిలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ దేశంలోనే ప్రీమియం బ్రాండ్‌గా హెరిటేజ్ గుర్తింపు పొందిందని తెలిపింది. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స ఇతర వైసీపీ నేతలతో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో తప్పుడు వ్యాఖ్యలతో సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా అసంబద్ధ ఆరోపణలు చేశారని నోటీసులో పేర్కొంది హెరిటేజ్ >>2

## చింతూరు ఐటిడిఎ ముట్టడి

### రహదారి సమస్య పరిష్కరించాలని ఆదివాసీల ఆందోళన
### అటవీశాఖ అభ్యంతరాలతో అవస్థలు పడుతున్నామని ఆవేదన


బుధవారం చింతూరు ఐటిడిఎను ముట్టడించిన ఆదివాసీలు

**చింతూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** దశాబ్దాకాలంగా రహదారి సమస్యతో అవస్దలు పడుతున్నా,అటు అధికారులు కాని,పాలకులు కాని పట్టించుకోక రహదారి సమస్యతో నిత్యం నరక చూడాల్సి వస్తుందని ఆగ్రహించిన ఆదివాసిలు బుధవారం చింతూరు ఐటిడిఎను ముట్టడించారు.మన్యం రహదారుల సమస్యలపై ఈనెల 10వ తేదిన అభివృద్ధిని వెక్కిరిస్తున్న మన్యం రహదారులు అనే శీర్షికన ప్రభాతవార్త కథనాన్ని ప్రచురించింది.దీనిపై అధికారులు పరిష్కార చర్యలకు శ్రీకారం మొదలు పెట్టి నేపథ్యంలో తమ సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంత ఆదివాసిలు ఆందోళన చేపట్టి ,ఐటిటిఎను ముట్టడించటం గమనార్హం.ఈ సందర్భంగా ఆదివాసిలు తమ 24 గ్రామాల ప్రజల అవస్దలు అర్దం చేసుకోని పరిష్కరించాలని, ముఖ్యమంత్రి మా ఓట్లు కావాలి కాని మాకు రోడ్లు వద్దా!,ఆదానిలకు అడవులు ఇవ్వటానికి అడ్డంకులు లేవు, మాకు రోడ్లు వేయటానికి ఎందుకు అడ్డంకులు అంటూ నినాదాలు చేశారు. పేగ, ఏడుగురాళ్ళపల్లి పంచాయితీల పరిధిలోని నెలకొని ఉన్న తమ సమస్యకు పరిష్కారం చూపాలని ఐటిడిఎను ముట్టడించారు.గత 40 సంవత్సరాల క్రితం బిటి రోడ్లు వేశారు.అదే రోడ్డు మరో సారి రోడ్డు వేయటానికి ఎందుకు ఈ ఇబ్బందులు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.దాంతో విషయం తెలుసుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ నెలరోజుల్లో రహదారి నిర్మాణాకి అటవిశాఖ నుండి అనుమతులు వస్తా యని,రహదారి నిర్మాణం వల్ల నష్టపోతున్న అటవి ప్రాంతాన్ని గంగవరం,లింగవరం గ్రామాల్లో ఇప్పటికే కేటాయించారని, సర్వేలు కూడా పూర్తి అవుతున్నాయని,ధర్నను విరమించాలని ఆదివాసిలకు ప్రాజెక్టు అధికారి హామి ఇచ్చారు.అయితె గత 8సంవత్సరాల క్రితం చింతూరు మండలం సర్వేల వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30ను ఆనుకోని తెలంగాణగా సరిహద్దు వరకు రూ॥8కోట్ల 40లక్షలతో 22కిలోమీటర్ల రహదారి మంజూరు అయ్యింది.కొంత భాగం రహదారి నిర్మాణం జరగగా అటవీశాఖ అభ్యంతరాలతో >>2



బుధవారం కానాలపల్లి గ్రామంలో రచ్చబండ వద్ద మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# ఉపాధిహామీ పరిరక్షణకు షర్మిల యాత్ర

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా ఏపీసీసీ (ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కానాలపల్లి గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆమె, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కలిసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని బలహీనపరు స్తున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ ఉద్యోగ కార్డుల తొలగింపు - గ్రామాల్లో ఉపాధి సంక్షోభం రాష్ట్రంలో గతంలో 1.10 కోట్ల ఉపాధి హామీ ఉద్యోగ కార్డులు ఉండేవని, దాదాపు రెండున్నర కోట్ల మంది ఉపాధి ద్వారా లబ్ధి పొందారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి పనులు గ్రామాల్లో పండుగలా జరిగేవని, పనిస్థలాల్లో అన్ని వసతులు కల్పించేవారని తెలిపారు. అయితే గత ఏడాది కాలంలో 18.5 లక్షల ఉద్యోగ కార్డులు తొలగించారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం సారాన్ని తీసేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ కొత్త గ్రామీణాభివృద్ధి చట్టం పేరుతో మార్పులు తెచ్చారని విమర్శించారు. పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ చేస్తున్న పోరాటం ఉపాధి హామీ పరిరక్షణ కోసం. మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణ జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని షర్మిల స్పష్టం చేశారు. వైయస్ షర్మిల నిర్వహించిన యాత్రలో కర్నూలు జిల్లా ఇంచార్జీ జంగిటి లక్ష్మీనర సింహాయాదవ్ ఆళ్లగడ్డ తాలూక కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు బరగొడ్ల వుశేన్ బాష, నంద్యాల జిల్లా సెల్ ఉపాధ్యక్షులు మౌలాన అబ్దుల్ అజీద్, మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్ఎంకే పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# నేడు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ విశాఖ పర్యటన

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం విశాఖపట్నంలో పర్యటించనున్నారు. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నౌకాదళ విన్యాసాల కార్యక్రమం 'మిలాన్-2026' ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి నౌకాదళ ఉన్నతాధికారులతో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం నౌకాదళ స్థావరంలోని సముద్రిక ఆడిటోరియంలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై దేశీయ, విదేశీ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసం గించనున్నారు. పర్యటన అనంతరం అదే రోజు ఆయన ఢిల్లీకి తిరిగి పయనం అవుతారు.

# బంగ్లాదేశ్ అధ్యక్షుడుగా మహ్మద్ యూనస్!

## పదవినుంచి దిగిపోతున్న ప్రస్తుత అధ్యక్షుడు షాబుద్దీన్



**ఢాకా, ఫిబ్రవరి 18:** బంగ్లాదేశ్ నూతన అధ్యక్షుడుగా ఇప్పటివరకు పనిచేసిన కేర్‌టేకర్‌చీఫ్ నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్‌యూనస్‌ను నియమించాలని ప్రస్తుత పాలక ప్రభుత్వం యోచిస్తోంది. చీఫ్‌గా ఉన్న కాలంలోనే బిఎన్పీ నేతలపై ఉన్న కేసులు మొత్తం ఎత్తివేయ డంతో యూనస్‌పట్ల అపారమైన గౌరవాభిమానాలు పెంచుకున్న నేతలు ఆయన్ను సముచితంగా గౌరవించుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ ఆ పదవినుంచి దిగిపోతారని తద్వారా ఏర్పడిన ఖాళీని యూనస్‌తో భర్తీచేయవచ్చని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి షాబుద్దీన్ పదవీకాలం 2028 ఏప్రిల్‌వరకూ ఉంది. అయినా కూడా ఆయన పదవినుంచి దిగిపోయేందుకు అంగీకరించినట్లు తేలింది. యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం గౌరవం ఇవ్వడంలేదని గతంలో పలుమార్లు చెప్పిన షాబుద్దీన్ ఫిబ్రవరిలో బంగ్లా ఎన్నికలు జరిగిన అనంతరం పదవికి రాజీనామాచేస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే యూనస్‌కు అధ్యక్షబాధ్యతలు రావచ్చునని జోరుగాప్రచారం జరుగుతోంది. అయితే బంగ్లా ప్రభుత్వం నుంచి అధికారికప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా పదవిలోకొనసాగినంతకాలం యూనస్ భారత్‌పై తన ద్వేషాన్ని వెదజల్లుతూనే ఉన్నారు. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హాసీనాను తమకు అప్పగించాలన్న డిమాండ్‌ను పెడచెవిన పెడుతోందని గతంలోకూడా పలు విమర్శలుచేసారు. అంతేకాకుండా చైనా, పాకిస్థాన్ కనుసన్నల్లో నడుస్తున్నారన్న విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. అంతేకాకుండా చైనాను తమ దేశంలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయంటూ ప్రాధేయపడిన సందర్భాలు కూడా లేకపోలేదు. వీటన్నిటికి తోడు పదవినుంచి దిగిపోతూ కూడా భారత్‌పై విషం కక్కినట్లు ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి. నిరంతరం ఈశాన్యంలో ఉన్న సెవెన్‌సిస్టర్స్ కూడా బంగ్లా నియంత్రణలోనివే అంటూ అసందర్భపు అనాలోచిత ప్రకటనలుచేసి భారత్‌కు ఆగ్రహం రప్పించారు. యూనస్ అధ్యక్షుడుగా వచ్చినట్లయితే భారత్‌ఢాకా మధ్య సంబంధాలు మరింతగా క్షీణిస్తాయని అంతర్జాతీయ పరిశీలకులు కూడా చెపుతున్నారు. అలాగే బంగ్లాలో నివసిస్తున్న హిందూ మైనార్టీలకు రక్షణ మరింతగా కరువవుతుందన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

# ఇక నాలుగుసార్లు ఓటర్ల నమోదు

>> తేదీల విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లో కూడా ఇదే విధానం ఉంది. ఇప్పుడు పంచాయతీరాజ్ సంస్థలను కూడా వీటికి అనుసంధానించడం ద్వారా రాష్ట్రంలో ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డిసెంబర్ 23, 2025న ఈ అంశంపై ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనికి శాసనసభ చట్టబద్ధత కల్పించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి (నెల్లిమర్ల), ఎన్. ఈశ్వరరావు (ఎచ్చెర్ల), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని వారు సూచించారు. సభ్యుల సూచనలను ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సభ్యులందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2026.. ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# మరింత నాణ్యతతో తిరుమల లడ్డూలు

>> 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. టిటిడికి నెయ్యి సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియలో మొత్తం ఏడు డెయిరీసంస్థలు పాల్గొన్నట్లు వెల్లడించారు. కర్నాటక నందిని (కెఎంఎఫ్) నాలుగు టెండర్లు, మదర్ డైరీరెండు టెండర్లు, ఇందాపూర్ డైరీ రెండుటెండర్లు, సంగం డైరీ ఎకటెండర్ ను దక్కించుకున్నాయి. ప్రీమియర్ అగ్రి డైరీ, కొల్హాపూర్ డైరీ (గోకుల్), గోవింద్ మిల్క్ సంస్థలకు టెండర్లు దక్కించుకోలేదన్నారు. 2024 నుండి నందిని (కెఎంఎఫ్) డైరీని తప్పించారనే ప్రచారంలో వాస్తవం లేదని ప్రకటించారు. నెయ్యిసరఫరా టెండర్లలో పాల్గొన్న ఏడు డైరీల్లో నాణ్యత ప్రమాణాల ప్రకారం నందిని, మదర్ డైరీ, సంగం, ట్టి వాటికి ఆర్డర్లు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం స్వచ్ఛమైన ఆవునెయ్యి, నాణ్యత కలిగిన ముడి సరుకులతో శ్రీవారి లడ్డూ, అన్నప్రసాదాలను టీటీడీ తయారు చేస్తోంది.



ఆదివాసీలతో మాట్లాడుతున్న పివో శుభం నోక్వాల్

# చింతూరు ఐటిడిఏ ముట్టడి

>> నిలిచిపోయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ సమస్య పరిష్కారం అవ్వకపోగా ,వేసి రోడ్డు కూడా మొత్తం రాళ్ళు లేచిపోయి నరకకూపంగా మారింది. దాంతో ఆ రహదారుల్లో ప్రయాణం అంటె ఒళ్ళు జలదరించే పరిస్థితి. ఇదే కోవలో చింతూరు మండలం ఏడుగురాళ్ళపల్లి నుండి పేగ వరకు ఉన్న పాత బిటి రోడ్డు మరమత్తులతో పాటు కొత్త బిటిరోడ్డు వేయటానికి టెండర్లు పిలవగా దాదాపు నాలుగు కిలోమీటర్ల రోడ్డు అటవిశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయింది. ఆ ప్రాంతంలో ప్రయాణించటం నరకప్రాయంగా మారింది. దాంతో అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేశారిపోయిన ఆదివాసిలు బుధవారం కధం తోక్కి ఐటిడిఎను ముట్టడించారు. అయితె ఆందోళకారులతో మాట్లాడుతున్న సమయంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.ఎ.ల్యాండ్‌కు సంబంధించి రహదారి నిర్మాణానికి ఉన్న అడ్డకులు తొలగించటానికి తాను తీసుకున్న చర్యల వివరాలను ఆందోన చేపట్టిన ఆదివాసిలకు వివరించారు. ఇది మన్యం ప్రాంతాల్లో ఉన్న రహదారి సమస్యల తాజా పరిస్దితి. వాటితో పాటు అనేక చోట్ల యన్.ఆర్.ఇ.జి.యస్ క్రింద మంజూరు చేసిన అనే అభివృద్ధి పనులు నిలిచిపోవటం ఆందోళన కలిగించే అంశం. ప్రతి పంచాయితీ పరిధిలో కేవలం 20 పనులు మాత్రమే ఉండాలి అన్న నిభంధనలు తెచ్చి కుడిచేత్తో పనులను మంజూరు చేయటం, ఎడమ చేత్తో వాటిని రద్దుచేయటంలా ఉంది పరిస్దితి. ఈ కోవలో చింతూరు మన్యంలో మంజూరైన అనేక రోడ్లు, వంతెనలు, కల్వర్టులకు సంబంధించి ఆన్‌లైన్‌లో మస్టర్‌లు జనరేట్ కాకపోవటం, ప్రారంభమైన పనులు కూడా గాల్లో ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికే రహదారుల సమస్యతో ఆదివాసి ప్రాంతాలు సతమతం అవుతుంటె మంజూరైన పనులు కూడా నిలిచిపోతె ఆదివాసి గ్రామాల్లో మరింత ఆందోళనకర పరిస్దితి తలెత్తవచ్చు. దీనిపై ఇప్పటికైనా పాలక ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి మన్యం గ్రామాల్లో ఉపాధిహామి పథకం ద్వార రహదారుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి తప్ప మంజూరైన వాటిని కొత్త నిబంధనల పేరుతో రద్దు చేస్తె మన్యం ప్రాంత రహదారులకు గడ్డుకాలమే. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించాలని సర్వత్రా ఆదివాసి ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం: హోంమంత్రి అనిత

**విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని, ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని, రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ 34 సంవత్సరాలుగా ఉన్న సంస్థ అని, హెరిటేజ్ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధన పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. .సభలో రాద్ధాంతం చేస్తే కుదరదు: వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని, ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు.



బుధవారం విశాఖ తీరంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, డిసిఎం పవన్

# తీరప్రాంత భద్రతలో నౌకాదళం కీలకం

>> సుస్థిరతను తెచ్చిందని ప్రశంసించారు. విశాఖ తీరం వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమం బుధవారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందు నేవీ సిబ్బందినుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రపతి మాట్లాడుతూ భారత నౌకాదళ శక్తి, సాంకేతిక నైపుణ్యం, క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తోందని, భారత నౌకాదళం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటమే కాకుండా, సముద్ర మార్గాల భద్రత, మానవతా సహాయ కార్యక్రమాలు, విపత్తు సహాయక చర్యల్లోనూ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సురక్షిత సముద్రం - సుసంపన్నభారత్ అనే లక్ష్యంతో మన నౌకాదళం నిరంతరం కృషి చేస్తోందని, ఈ ఫ్లీట్ రివ్యూ కేవలం శక్తి ప్రదర్శన మాత్రమే కాదు. ఇది అంతర్జాతీయ స్నేహబంధాలకు ప్రతీక అని ముర్ము పేర్కొన్నారు. వివిధ దేశాల నౌకాదళాల పాల్గొనడం ద్వారా "వసుధైవ కుటుంబకం" అనే భారతీయ తత్వాన్ని మనం ఆచరణలో చూపిస్తున్నామని, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధం, సముద్ర దోపిడీ నియంత్రణ వంటి అంశాలలో అంతర్జాతీయ సహకారం అత్యవసరమన్నారు. మన యువతకు, ముఖ్యంగా విశాఖపట్నం వంటి తీరప్రాంతాల్లో పెరుగుతున్న విద్యార్థులకు, భారత నౌకాదళం స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావం ఇవే మన నావికుల విశేష లక్షణాలని ప్రశంసించారు. భారతదేశ సముద్ర శక్తి మరింత బలోపేతం కావాలని, ప్రపంచ శాంతి, భద్రత, సహకారం కోసం మన దేశం ముందంజలో నిలవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. ఈ ఫ్లీట్ రివ్యూలో వివిధ దేశాలనుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నౌకాదళానికి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్‌నేవీ, పరిశోధన నౌకలు తొమ్మిది ఫ్లీట్ రివ్యూలో పాల్గొ న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ ఎస్ఎ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు పాల్గొని కొంతసేపు రాష్ట్రపతితోపాటు ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు.

# బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు

>> సంస్థ. ఇందాపూర్ డైరీతో ఎటువంటి సంబంధం లేకపోయినా 2014 2019 మధ్య ఆ సంస్థ పేరుతో హెరిటేజ్ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిందంటూ తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పింది. 22 సంస్థలతో హెరిటేజ్ సిండికేట్ ఏర్పాటు చేసిందంటూ 33 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థపై నిరాధార ఆరోపణలు చేశారని హెరిటేజ్ సంస్థ తెలిపింది. పదేపదే తప్పుడు ఆరోపణలతో హెరిటేజ్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేశారని నోటీసులో ప్రస్తావించింది. సెక్షన్ 356 ఆఫ్ బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం సంస్థకు పరువు నష్టం కలిగించినందుకు బొత్స సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. తక్షణమే బొత్స చేసిన నిరాధార ఆరోపణలకు క్షమాపణ చెప్పి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరింది. లేని పక్షంలో బొత్సపై సివిల్ అండ్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందంటూ నోటీసులో హెరిటేజ్ సంస్థ స్పష్టం చేసింది.

# విద్యార్థులకు త్వరలో పోలవరం సందర్శన

>> వీక్షించారు. 6రోజులుగా కొనసాగుతున్న ఈ విజ్ఞాన యాత్రలో ఇప్పటికే దాదాపు 1400 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. సభ విరామ సమయంలో స్పీకర్ స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి వారి ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో యువత పాత్రను స్పీకర్ వివరించడం వారిలో స్ఫూర్తిని కలిగించింది. భావి భారతపౌరులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఏపీ శాసనసభ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ రోజు 300 మంది విద్యార్థులు అసెంబ్లీనిసందర్శించి సభా కార్యక్రమాలనుప్రత్యక్షంగా వీక్షించారు. గత 6 రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 1400 మంది విద్యార్థులు భాగమయ్యారు. ప్రజా సమస్యలపై చర్చలు, చట్టాలరూపకల్పన విధానం, బడ్జెట్ ఆమోద ప్రక్రియవంటి అంశాలను ఆసక్తిగా గమనించారు.

# 24 నుంచి ఎమ్మెల్యేల క్రీడల పోటీలు

>> చెస్, క్రికెట్, టెన్నికాయిట్, త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, పికిల్ బాల్ వంటి క్రీడలను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపైనా దృష్టి సారించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాస్, ఆదిరెడ్డి శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, సాప్ (శీతిశి) చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. క్రీడల నిర్వహణ విజయవంతం చేయడానికి వారు పలు సూచనలు చేశారు.

## వారం - వర్జ్యం

19-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
విదియ మ.3.58
పూర్వాభాద్ర రా.8.52
వర్జ్యం : రా.9.13-11.46
దు.ఉ.10.25-11.12, మ.3.05-3.52
శుభసమయం: ఉ.8.00-9.00, సా.5.00-6.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** బ్యాంక్ లావాదేవీలలో తేడాలు, లోపములను పరిశీలించి మౌనంగా తగు చర్యలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం:** వాగ్దానభంగము చేసిన వ్యక్తులను వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేస్తారు. వ్యాపార విషయ చర్చలలో సానుకూలం.

**మిథునం:** వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండటం మంచిది. నిలిపివేసిన కళా సంబంధమైన వాటిని పునః ప్రారంభిస్తారు.

**కర్కాటకం:** కార్యాలయాలలో మీరు లేకపోయినా సక్రమంగా కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులను ఎంచుకుంటారు. వివాహయత్నాలు.

**సింహం:** దైవ కార్యములను, శుభ కార్యములను నిర్విఘ్నముగా పూర్తిచేస్తారు. రాజకీయ వ్యవహారములకు అనుకూల కాలం.

**కన్య :** బంధువులతో చర్చించి అభివృద్ధి కార్యక్రమాలను ఆదరణలో పెడతారు. నూతన కాంట్రాక్టులు శ్రమానంతరము దక్కుతాయి.

**తుల :** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గచూపే కన్నా స్థిరాస్తుల కొనుగోళ్ళ పైన పెట్టుబడిని మదుపు చేయుట మంచిదని భావిస్తారు.

**వృశ్చికం:** ఆధునిక సాంప్రదాయ పద్ధతు లను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తిని పెంచుకుంటారు.

**ధనుస్సు:** ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. అందువలన కొందరికి దూరం కావలసి వస్తుంది. కోర్టు వ్యవహారములు అనుకూలిస్తాయి.

**మకరం:** గృహనిర్మాణ సంబంధమైన విషయములు స్వల్పమార్పులను చోటుచేసు కుంటాయి. మీశక్తి సామర్థ్యములు వెలుగులోకివస్తాయి.

**కుంభం:** మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకువస్తాయి. వాహన సౌఖ్యం.

**మీనం:** అధికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేర్పడవు. మీకు రావలసిన ధనం కొంతమేరకు చేతికి అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నెదర్లాండ్స్‌పై టీమిండియా సూపర్ విక్టరీ

## 17 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శివమ్ దూబే







**అహ్మదాబాద్, ఫిబ్రవరి 18:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 18న జరిగిన కీలక లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు మరోసారి తన సత్తానుచూపించింది. నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా, గ్రూప్ దశను అగ్రస్థానంలో ముగించింది. అజేయంగా నాకౌట్ దశకు చేరింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ సమిష్టి ప్రదర్శన కనబర్చిన భారత్ అభిమానులకు పూర్తి సంతృప్తి ఇచ్చింది. టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభ ఓవర్లలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జాగ్రత్తగా ఆడుతూ మంచి బేస్ వేశారు. మధ్య ఓవర్లలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ రన్‌రేట్ నిలబెట్టారు. అయితే మ్యాచ్‌ను పూర్తిగా మలుపుతిప్పింది శివమ్ దూబే దూకుడైన ఇన్నింగ్స్. భారత్‌నెదర్లాండ్స్ మ్యాచ్‌లో శివమ్ దూబే 31 బంతుల్లో 66 పరుగులు చేసాడు. దూబే నాలుగు ఫోర్లు, ఆరు భారీ సిక్సర్లు బాది నెదర్లాండ్స్ బౌలర్లను గందరగోళానికి గురి చేశాడు. అతని బ్యాటింగ్‌తో స్కోరు వేగంగా పెరిగింది. చివరి దశలో హార్దిక్ పాండ్యా 21 బంతుల్లో 30 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు బలాన్నిచ్చాడు. మూడు సిక్సర్లు బాది డెత్ ఓవర్లలో వేగం పెంచాడు. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్ బాది అజేయంగా నిలిచాడు. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 6 వికెట్ల నష్టానికి 193 పరుగులు నమోదు చేసింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు ధైర్యంగా ఆరంభించింది. మైఖేల్ లెవిట్ 24 పరుగులు చేసి మంచి స్టార్ట్ ఇచ్చాడు. బాస్ డి లీడ్ 33 పరుగులతో జట్టులో అత్యధిక స్కోరు నమోదు చేశాడు. జాచ్ లయన్‌కాచెట్ 26 పరుగులు, కోలిన్ అకెర్మాన్ 23 పరుగులు చేసి మ్యాచ్‌ను పోటీగా మార్చే ప్రయత్నం చేశారు. మధ్య ఓవర్లలో వరుస వికెట్లు కోల్పోవడం నెదర్లాండ్స్‌కు భారీ దెబ్బైంది. అవసరమైన రన్‌రేట్ పెరగడంతో ఒత్తిడి పెరిగింది. చివరికి 20 ఓవర్లలో 176 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ముగిసింది. లక్ష్యానికి 17 పరుగుల దూరంలోనే ఆగిపో యింది. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి మూడు కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. మధ్య ఓవర్లలో అతని స్పిన్ దాడి నెదర్లాండ్స్ బ్యాటర్లకు కష్టాలు కలిగించింది. శివమ్ దూబే రెండు వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ చూపించాడు. జస్ప్రీత్ బుమ్రా తన అనుభవంతో కీలక ఓవర్లు బిగించాడు. హార్దిక్ పాండ్యా తలో వికెట్ సాధించి బౌలింగ్ విభాగానికి తోడ్పడ్డాడు. ఫీల్డింగ్‌లోనూ టీమిండియా చురుకుదనం ప్రదర్శించింది. ఈ విజయంతో భారత్ గ్రూప్ దశను అగ్రస్థానంలో ముగించింది.

తదుపరి సూపర్ 8 దశలో ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో కీలక పోరుకు సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్ టోర్నీలో కీలకంగా మారే అవకాశాలు ఉండటంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాగా ఈమ్యాచ్‌లో మాన్ ఆఫ్‌దిమ్యాచ్‌గా శివమ్ దూబే ఎంపిక య్యాడు. 31 బంతుల్లో 66 పరుగులుచేయడంతోపాటు 35 పరుగులిచ్చి రెండు వికెట్లు కూడా తీసాడు.

19-02Pg3exHMNWJQELCKT.qxd:19-02Pg3exHMNWJQELCKT.qxd 1/1/02 8:50 AM Page 1





ర్యాలీని ప్రారంభిస్తున్న ఎపిటిడిసి చైర్మన్ నూకసాని బాలాజీ

## రాష్ట్రంలో టెంపుల్‌టూరిజం అభివృద్ధికి చర్యలు

### ఎపిటిడిసి చైర్మన్ బాలాజీ

**విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వ సహకారంతో రూ.500 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ తెలిపారు. పర్యాటక అభివృద్ధిసంస్థ 50ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం విజయవాడ బందర్‌రోడ్డులోని పర్యాటకశాఖ డివిజనల్ కార్యాలయం వద్ద బైక్‌ర్యాలీని బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన సమ్మిట్‌లలో రూ.19వేలకోట్ల మేరకు వివిధ సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకున్నామన్నారు. 32హోటళ్ళు, రిసార్టులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పిపిపి పద్ధతిలో నడుస్తున్నాయన్నారు.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించండి

### - పర్యాటక శాఖ మార్కెటింగ్ కమిటీ భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి - 30 అంశాలతో కూడిన అజెండాపై సుదీర్ఘ చర్చ - రాబోయే ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయం..



**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి వివిధ రూపాల్లో మరింత ప్రాచుర్యం కల్పించి, పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 30 అంశాలతో కూడిన అజెండాపై మార్కెటింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖకు కల్పించాల్సిన ప్రచారం, మార్కెటింగ్, ఈవెంట్స్, ఉత్సవాలు, అడ్వర్ టైజ్ మెంట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యాటక ఉత్సవాలపై విశ్లేషించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, విశాఖ ఉత్సవ్, అరకు, అనకాపల్లి, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, పిఠాపురం సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఫెస్టివల్, ఎస్ యానాం బీచ్ ఫెస్టివల్, కంగుండి బౌల్డరింగ్ ఫెస్టివల్, పాకల బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక శాఖకు వచ్చిన గుర్తింపుపై మంత్రి దుర్గేష్ సమీక్షి ంచారు. ఉత్సవాల నిర్వహణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ మందికి చేరేలా సోషల్ మీడియా ప్రచారాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలిపే డిజిటల్ కంటెంట్, వీడియోలను వైరల్ చేయాలని ఆదేశించారు. పర్యాటకులకు లభించే వసతులపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. సంబంధిత ఉత్సవాలకు కల్పించే ప్రచార ప్రణాళిక, టూరిజం బ్రోచర్స్, కాఫీ టేబుల్ బుక్స్, అందుకు అయ్యే ఖర్చులను అధికారులకు మంత్రి దుర్గేష్ కు వివరించారు. 2026 మార్చిలో జర్మనీలో జరిగే ఖిఐటీబీ బెర్లిన్‌ఖి సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాభవాన్ని చాటిచెప్పేలా పకడ్బందీగా సిద్ధం కావాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గత ఏడాది బెర్లిన్ సదస్సులో లభించిన అద్భుత స్పందనను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే ప్రధాన కార్యక్రమాలపై కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా చూడటంతో పాటు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఏ ఉత్సవం జరిగినా ముందస్తుగాఖికర్టెన్ రైజర్స్‌ఖిద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇటీవల జరిగిన ఉత్సవాలను బాగా నిర్వహించినందుకు ఏపీటీఏ అధికారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, ఆర్థిక శాఖ ఎస్ వో లక్ష్మీ ్మ, ఏపీటీఏ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ అధికారిణి పద్మారాణి, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆయుష్ సేవల దిశగా చట్ట సవరణ

### - ఆయుష్ క్లినిక్‌లు,ఆస్పత్రుల నిర్వహణపై పర్యవేక్షణ - పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో సవరణలు సూచించిన మంత్రి సత్యకుమార్

**సచివాలయం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** ఆయుష్ సేవల విస్తృతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఈ సేవల నాణ్యతను పెంచుతూ ప్రజల్లో మరింత విశ్వాసాన్ని కలిగించేందుకు అవసరమైన చట్టసవరణ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శ్రీకారం చుట్టింది. ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న ఆయుష్ క్లినిక్‌లు,ఆస్పత్రులు తగు ప్రమాణాలతో కూడిన సేవల్ని అందించేందుకు శాసనసభలో వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదించిన చట్టసవరణ బిల్లును శాసనసభ అమోదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం అల్లోపతి వైద్యం అందిస్తున్న ఆస్పత్రులపైనే ప్రభుత్వ నియంత్రణకు అవకాశముంది. ఆయుష్ క్లినిక్‌లు,ఆస్పత్రులు నియంత్రణ పరిధిలో లేవు. దరిమిలా ఆయుష్ సేవల్ని అందిస్తామంటూ పెద్దఎత్తున క్లినిక్‌లు,ఆస్పత్రులు ఏర్పాటవుతున్నాయి. ఇవి తగు ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదు. ఈనేపథ్యంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2002చట్టానికి సవరణను మంత్రి ప్రతిపాదించారు. ఈ చట్టం ప్రకారం ప్రస్తుతం కేవలం అల్లోపతిక్ ఆస్పత్రుల నిర్వహణను మాత్రమే అజమాయిషీ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కుంది. ఆయుష్ ఆస్పత్రుల నిర్వహణలో కూడా తగు ప్రమాణాలు అనుసరించే లక్ష్యంతో ఈ చట్టం పరిధిలోనికి ఆయుష్ ఆస్పత్రుల్ని చేర్చాల్సిన అవసరముందని మంత్రి సభకు తెలిపారు. అయుష్ సేవలకు సంబంధించిన 1956చట్టం ప్రకారం అర్హులైన వారు మాత్రమే ఆయుష్ సేవల్ని అందించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆస్పత్రులకు సంబంధించి అటువంటి నియమ నిబంధనలు లేనందున అనర్హులైన వారు ఆయుష్ సేవల పేరుతో క్లినిక్‌లు,ఆస్పత్రులను పెద్దఎత్తున నిర్వహించడం ఆందోళనకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 2002చట్టాన్ని సవరించి ఆయుష్ ఆస్పత్రులు కూడా తగు ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించే దిశగా ముందడుగు వేసింది. ఈ చట్ట సవరణ బిల్లును ఉభయసభలూ ఆమోదించిన తర్వాత నిర్వహణ నియంత్రణకు సంబంధించిన బోర్డులు,అపిలేట్ బోర్డుల్లో ఆయుష్ వైద్యులకు తగు ప్రాతినిధ్యం కల్పిస్తారు. చట్ట సవరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయుష్ సేవల నిర్వహణ ప్రమాణాలు పెరుగుతాయని,పారదర్శకత వస్తుందని,నిర్ణీత అర్హతలతో సేవలందించే వారికి తగు రక్షణ లభిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యాచరణ : మంత్రి సత్యకుమార్ యాదవ్

### అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు బదులిచ్చిన మంత్రి

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. బుధవారం ప్రశ్నోత్తరాలతో సభ కార్యకలాపాలను స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు .ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభానికి ముందు అసెంబ్లీలో ఆడియో వ్యవస్థలో సాంకేతిక లోపం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అందుకు ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆడియో వ్యవస్థను బాగు చేసేందుకు సాంకేతిక నిపుణులు ముంబై నుంచి వస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల సామర్థ్యం పెంపుపై పలువురు సభ్యులు ప్రశ్నలు వేశారు. అందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జవాబు ఇచ్చారు. ఆళ్లగడ్డ, వాయల్పాడు, పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వురు, నెల్లూరు జిల్లా కోవూరులలో 50 పడకల ఆసుపత్రిలను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలంటూ ప్రభుత్వానికి టీడీపీ ఎమ్మెల్యే అఖిల ప్రియ విజ్ఞప్తి చేశారు. ఆళ్లగడ్డలో 50 పడకలు ఆసుపత్రిని కూటమి ఏర్పాటు చేసిందని.. దీనిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అయితే మాజీ ఎమ్మెల్యే, తన తల్లి శోభానాగిరెడ్డి యాక్సిడెంట్ జరిగిన తర్వాత.. ఆళ్లగడ్డ అనంతరం నంద్యాల.. అక్కడి నుంచి హైదరాబాద్‌కి షిఫ్ట్ చేసినప్పుడు గోల్డన్ అవర్ కోల్పోవడం వల్లే ఆమె చనిపోయారని ఈ సందర్భంగా అఖిల ప్రియ గుర్తు చేసుకున్నారు. తన తండ్రి విషయంలోనూ అలాగే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాల కారణంగా తమ ప్రాంతంలో లో చాలా మంది చనిపోతున్నారన్నారు. ఆళ్లగడ్డలో వైద్యులు లేరన్నారు. ఎక్స్‌పర్ట్‌లు కూడా లేరని చెప్పారు. అందువల్ల నంద్యాల, కర్నూలుకు రిఫరల్ చేసిన కేసులు వేలలో ఉన్నాయని ఆమె వివరించారు. ఆళ్లగడ్డలో కనీసం ట్రామా సెంటర్ సైతం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అఖిల ప్రియ కోరారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రులో 50 నుంచి 100 పడకల సామర్థ్యానికి పెంచాలంటూ తమకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. అయితే ట్రామా సెంటర్ల విషయంలో ప్రతి 100 కిలోమీటర్లకు ఒకటి ఏర్పాటు చేయాలంటూ ఇప్పటికే కేంద్రం ప్రకటన చేసిందని వివరించారు. ఇంతలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు జోక్యం చేసుకున్నారు.

# నగరాలు, పట్టణాల్లో ఖాళీ భూముల పన్ను తగ్గిస్తూ చట్టంలో సవరణలు

### - బిల్లును ఆమోదించిన శాసనసభ



మంత్రి నారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** నగరాలు, పట్టణాల్లో ఖాళీ భూముల పన్ను తగ్గిస్తూ పురపాలక చట్టంలో సవరణలు చేసే బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. సవరణ బిల్లును మంత్రి నారాయణ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. నారెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు భవన నిర్మాణ సమయంలో 50 శాతం మాత్రమే ఖాళీ స్థలం పన్ను చెల్లించేలా చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను ప్రోత్సహించేలా చట్టంలో సవరణలు చేశామన్నారు. దీని ప్రకారం భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చినప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే వరకూ కేవలం 50 శాతం పన్ను చెల్లించేలా మార్పులు చేశామని వివరించారు. ఈ సవరణ బిల్లుని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వాగతించారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు వల్ల నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. అనంతరం సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది. 22ఎ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రామన్నపాలెం భూ వివాదంపై ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రశ్నకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానం ఇచ్చారు. 22ఏకు సంబందించి జీవోను అమలు చేయడం ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గిట్టని వారి భూములను 22తిలో పెట్టారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. 22ఏ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉంది కాబట్టి మంత్రి దీనిపై దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంత్రికి సూచించారు.

# ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ సమస్యలు పరిష్కరిస్తాం

### - మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ రాజోలు నియోజకవర్గంలో తీవ్రంగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై ప్రశ్నించారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత మరియు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాల్లో పంటలు మునిగిపోయి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. ప్రభావిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, సముద్ర మట్టం పెరుగుదల, భూమి కుంగిపోవడం మరియు డ్రైనేజ్ నీటిలో ఉప్పు శాతం పెరగడం వంటి కారణాల వల్ల సుమారు లక్ష ఎకరాలకు పైగా కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయని, వేలాది కొబ్బరి చెట్లు ఎండిపోయి పాడైపోయాయని పేర్కొన్నారు. టెక్నికల్ కమిటీ నివేదికల ఆధారంగా ఈ సమస్యను ప్రకృతి విపత్తుగా గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. లైడార్ సర్వే కూడా జరుగుతోందని తెలిపారు. దీనికి సమాధానంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ , ఉభయ గోదావరి జిల్లాల్లో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని అంగీకరించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లుగా డ్రైనేజ్ అభివృద్ధికి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించిందని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రాజెక్ట్ రూపంలో తీసుకుని సర్వే చేయడానికి రూ.17 కోట్లు విడుదల చేశామని, సర్వే పూర్తి చేసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి బ్యాంకుల సహకారంతో సమగ్ర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కొబ్బరి తోటల నష్టంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, నిపుణుల బృందంతో పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. రైతులకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మల్కిపురం, మామిడికుదురు మండలాల పరిధిలోని కేసనపల్లి, శంకరగుప్తం తదితర గ్రామాల్లో పెద్దఎత్తున కొబ్బరి చెట్లు ఎండిపోయినట్లు నివేదికలు అందాయని పేర్కొన్నారు. దాదాపు ఒక లక్ష కొబ్బరి చెట్లు పాడైపోయిన నేపథ్యంలో, ప్రతి చెట్టుకు రూ.1,000 చొప్పున మొత్తం రూ.10 కోట్లు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్యానవన శాఖ ప్రతిపాదనలు సమర్పించిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపినట్లు వెల్లడించారు. దీర్ఘకాలిక పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం“శంకరగుప్తం మేజర్ డ్రైన్ ఆధునీకరణ” పనులకు రూ.20.77 కోట్లు మంజూరు చేసిందని, ఉప ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

# మహాశివరాత్రి ముగింపు ఉత్సవాలు



**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరు గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగేశ్వర స్వామికి చక్ర తీర్థ స్నానాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు రోజున ఎల్.ఎన్.పేట మండలం మిరియాపల్లి వద్ద వంశధార నదిలో శ్రీముఖలింగేశ్వరుడికి చక్ర తీర్థ స్నానాలు వైభవంగా నిర్వహించారు. జిల్లాతో పాటు విశాఖపట్నం, విజయనగరం, ఒరిస్సా, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. బుధవారం 11:45 నిమిషాలకు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను దక్షిణ ద్వారం నుంచి అత్యధిక సంఘం అధ్యక్షులు ఎస్‌విచలం, జనార్ధనరావు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు నడుమ బయటకు తీసుకువచ్చారు. ముందుగా మొదటిసారిగా కొబ్బరికాయను ఆర్డీవో సాయి ప్రత్యూష కొట్టిన అనంతరం హారతులు ఇచ్చారు. అనంతరం నంది వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది వాహనంపై స్వామివారి ఊరేగింపు ప్రారంభించారు. పార్వతీ పరమేశ్వరులు మిరియా పల్లి రేవుకు చేరుకోగా వేదమంత్రాల నడుమ ఉత్సవమూర్తులకు చక్ర తీర్థ స్నానాలు చేయించారు. ఆనవాయితీ ప్రకారం మిరియాపల్లిలో లుకులాపు వంశానికి చెందిన నాయుడు కుటుంబ సభ్యులు శ్రీముఖలింగేశ్వరుడి ఉత్సవమూర్తులకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మళ్లీ ఊరేగింపుగా స్వామి వారిని శ్రీముఖలింగంలోని గర్భగుడికి తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వెబ్ కాస్టింగ్ ద్వారా చక్ర తీర్థ స్నాన ఘట్టాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సమగ్ర భద్రతతో ఏర్పాటు చేశారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ కార్యక్రమం సక్సెస్ అయిందని అన్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎస్పీ మహేశ్వర్ రెడ్డి నిరంతర పర్యవేక్షణ చేశారు. ఉత్సవ విగ్రహాల రాకపోకలు, భక్తులు రద్దీ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు అప్రమత్తతపై దిశ నిర్దేశాలు చేరవేసేవారు. సీసీ కెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణ, బారికేడ్లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శివప్రసాద్ పాడి, ఈవో టి.ఏడుకొండలు, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, డీఎస్పీ లక్ష్మణరావు, 1400 పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. సీఐ శ్రీనివాసరావు, ఎమ్మార్వో జే.రామారావు, ఎంపీడీవో బి.చిన్నమ్మడు, ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తాడేల శ్రీకాంత్, జలుమూరు, అచ్యుతాపురం, సైరిగాం వైద్యాధికారులు గొలివి సుజాత, పూజారి సుజాత, పొన్నాన గురునాధరావు ఆరు టీములుగా ఏర్పడి తమ వైద్య సేవలను నిర్వహించారు. స్థానిక ఎస్సై అశోక్ బాబు, కాశీబుగ్గ ఎస్సై పాడినాయుడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లి చిన్నారి హత్య కేసులో నిందితుడు ఆత్మహత్య

### కనసానివారిపల్లి చెరువులో లభ్యమైన మృతదేహం

**మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మదనపల్లె పట్టణంలో కలకలం సృష్టించిన ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియ హత్యాచారం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. పోలీసుల అదుపులో నుండి తప్పించుకున్న ప్రధాన నిందితుడు కులవర్ధన్, బుధవారం ఉదయం కురబలకోట మండలం కనసానివారిపల్లి చెరువులో శవమై తేలాడు. మదనపల్లి నీరుగట్టువారిపల్లిలో నివాసముంటున్న గోపినాథ్, స్వర్ణలత దంపతుల కుమార్తె రిషిక ప్రియ సోమవారం అదృశ్యమై, హత్యాచారం కు గురైన విషయం తెలిసింది. చిన్నారి ఇంటి ఎదురుగానే ఉన్న కులవర్ధన్ పాపపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసి మృతదేహాన్ని డ్రమ్ములో దాచిపెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. మంగళవారం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సమయంలో స్థానికులు పెద్ద ఎత్తున ఆగ్రహంతో పోలీసు వాహనంపైకి దూసుకొచ్చారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు నిందితుడిని అక్కడి నుండి తరలించే ప్రయత్నం చేశారు. ఆ గందరగోళంలో కులవర్ధన్ పోలీసుల నుండి తప్పించుకుని పరారయ్యాడు. నిందితుడి కోసం ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రెండు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం కనసానివారిపల్లి చెరువులో ఒక వ్యక్తి మృతదేహం తేలుతున్నట్లు స్థానికులు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, కులవర్ధన్ కుటుంబ సభ్యులను పిలిపించి మృతదేహాన్ని చూపించగా, అది కులవర్ధన్‌దేనని వారు నిర్ధారించారు. మృత దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. చిన్నారి హత్య కేసుకు సంబంధించి మదనపల్లి పట్టణంలో మంగళవారం భారీ ధర్నా, ర్యాలీలు కొనసాగాయి.

## రాయలసీమ ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై ఉద్యమిస్తాం

### - వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నఅనంత వెంకటరామిరెడ్డి, పార్టీ నేతలు

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చేస్తున్న నిర్లక్ష్య వైఖరిపై వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా వైసిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయ కర్తలు శైలజానాథ్, విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోరని చంద్రబాబు హయాంలోనే ప్రాజెక్టులు నిర్వీర్యం అవుతాయని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఆల్‌మట్టి డ్యాం ఎత్తును పెంచారని, మరోమారు ప్రస్తుతం పెంచుతున్నారని అయినప్పటికీ చంద్రబాబునాయుడు పట్టించు కోకపోవడం లేదని విమర్శించారు. అదే విధంగా నేడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను గత వైసిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుడితే అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారన్నారు. ఎస్‌జిటి అనుమతి లేకపోవడంతోనే ప్రాజెక్టు పనులు ఆపారని అంతా అనుకున్నారని, కానీ తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రయోజనాల కోసం చంద్రబాబుతో మాట్లాడి పనులు ఆపేయించారని చెప్పారన్నారు.

# మార్చి 26 నుంచి ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

### - ఏప్రిల్ 1న సీతారాముల కల్యాణం - పట్టు వస్త్రాలు సమర్పించనున్న చంద్రబాబు - టిటిడి జెఇఒ



బ్రహ్మోత్సవాల ఏర్పాటలు పరిశీలిస్తున్న టిటిడి జెఇఒ వి.వీరబ్రహ్మాం



ఒంటిమిట్ట కోదండ రామాలయం ఏరియల్ వ్యూ

**రాజంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం జరగనుంది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో వి. వీరబ్రహ్మాం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టు కునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పా లంకరణలు ఏర్పాటు చేయాలన్నారు.

యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ
క్రీడల విభాగం
భారత ప్రభుత్వం

రూమ్ నం. 718-A, శాస్త్రి భవన్,
న్యూఢిల్లీ-110001

**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) సెక్రటరీ ఉద్యోగానికి పే మ్యాట్రిక్స్ (లెవల్ 14 రూ. 1,44,200-రూ. 2,18,200)లో డిప్యుటేషన్ ప్రాతిపదికన భర్తీ చేయడం.**

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, క్రీడా శాఖ కింద స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI) కార్యదర్శి పదవికి, పే మ్యాట్రిక్స్ యొక్క పే లెవల్14 (రూ. 1,44,200 - 2,18,200)లో డిప్యుటేషన్ ప్రాతిపదికన నియామకం కోసం అర్హత కలిగిన మరియు ఆసక్తిగల అధికారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. అర్హత ప్రమాణాలు, అనుభవం మరియు ఇతర షరతులు మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న 28.01.2026 నాటి వివరణాత్మక ఖాళీ సర్క్యులర్‌లో సూచించబడ్డాయి.

నిర్దేశించిన ప్రొఫార్మాలోని దరఖాస్తులను, ప్రోపర్ ఛానల్ ద్వారా సక్రమంగా పంపి, గత ఐదు సంవత్సరాలకు సంబంధించిన పూర్తి మరియు తాజా APAR పత్రాలు, విజిలెన్స్ క్లియరెన్స్, సమగ్రత ధృవీకరణ పత్రం, కేడర్ క్లియరెన్స్ మరియు జరిమానాల స్టేట్‌మెంట్ (ఏదైనా ఉంటే)తో పాటు, నిర్ణీత సమయంలోపు O/o శ్రీ యోగేష్ కుమార్, భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ, రూమ్ నంబర్ 718-A, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-01కి చేరాలి. ముందస్తు కాపీలను సమర్పించవచ్చు; అయితే, ప్రోపర్ ఛానల్ ద్వారా దరఖాస్తు అందిన తర్వాత మాత్రమే వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఫిబ్రవరి 27, 2026 లేదా అంతకు ముందు. వివరణాత్మక అర్హత పరిస్థితులు, సూచించిన దరఖాస్తు ఫార్మాట్ మరియు ఇతర నిబంధనలు & షరతుల కోసం, దరఖాస్తుదారులు అధికారిక వెబ్‌సైట్‌లను వీక్షించవచ్చును: https://yas.gov.in లేదా https://yas.gov.in/sites/default/files/Circular%20dated%2028.01.2026.pdf

(భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ) యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ

CBC 47103/12/0020/2526

19-2P□g7exHMNWJQE.qxd:19-2P□g7exHMNWJQE.qxd 1/1/02 8:02 AM Page 1



## ఇ-పెట్టి కేసుల్లో ముగ్గురు నిందితులకు జైలుశిక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నగరంలోని మూడు వేరువేరు పోలీసు స్టేషన్ల పరిధుల్లో నమోదైన ఇ-పెట్టి కేసుల్లో నిందితులుగా ఉన్న ముగ్గురికి ఇ-పెట్టి కేసులను విచారించే కోర్టు జైలుశిక్ష విధించింది. ఇందులో ఇద్దరికి మూడు రోజులు, మరొక వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష పడి ంది. వివరాలు ఇలావున్నాయి. ఈ నెల 17వ తేదీన అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించిన మహమ్మద్ సమీర్ (23), మహమ్మద్ ఫైజాన్ (29) (ఇద్దరు మల్లేపల్లి వాసులు) రోడ్డుపై అనుమానాస్పదంగా తిరుగుతూ గస్తీ పోలీసులకు తారసపడ్డారు. వీరిని విచారించగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. వీరిని వెంటనే అరెస్టు చేసిన పోలీ సులు బుధవారం ఉదయం ఇద్దరిని నాంపల్లి ఈ పెట్టి కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం ఇద్దరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా మరో ఘటనలో కుల్సుంపురా పరిధిలో మహమ్మద్ ఇంతియాజ్ (40) అనే ఆటో డ్రైవర్ (40) తన ఇంటి సమీపంలోనే నివసించే మహిళపై మంగళవారం రాత్రి మద్యం మత్తులో అకారణంగా దాడి చేసి న్యూసెన్స్ చేశాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని వెంటనే అరెస్టు చేసి బుధవారం ఉదయం కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయ మూర్తి ఐదు రోజుల జైలుశిక్ష విధించారు. ఇతన్ని కూడా చంచల్‌గూడ జైలుకు తరలించారు.



## నేను ఇప్పట్లో భారత్‌కు తిరిగిరాలేను..

### ముంబయి హైకోర్టుకు విజయ్‌మాల్యా పిటిషన్

**ముంబయి, ఫిబ్రవరి 18:** పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాను భారత్‌కు తిరిగిరాలేనని బాంబే హైకోర్టు కు తెలియజేశారు. తాను బ్రిటన్‌ను దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందువల్ల తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తాననేది కచ్చితంగా చెప్పలేనని మాల్యా పేర్కొన్నారు. ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సబ్మిట్ చేశారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని ఆ సబ్మిషన్‌లో అమిత్ దేశాయ్ పేర్కొన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అనఖాద్‌లతో కూడిన ధర్మాసనం గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై అతను భారత్‌కు రాకుండా విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా లేదా అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో విజయ్ మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సబ్మిట్ చేశారు. మాల్యా పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదని దేశాయ్ వాదించారు. కాగా మాల్యా 2016 మార్చి నుంచి యూకేలో ఉంటున్నారు. బ్యాంకు రుణాల ఎగవేత, మనీలాండరింగ్ తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనను 2019లో పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించారు.



## పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

### హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమిషనర్లకు సూచించిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎస్‌కు వివరించారు. ఈ సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సిఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్‌లో పొందుపరచాలని ఆదేశించారు. జిహెచ్‌ఎంసి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు చెత్త సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిరక్ష ్యం వహిస్తే ఉపేక్షి ంచమన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షి ంచేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో పెరిగిన బాధ్యత : ఎంపి చామల

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మామీద బాధ్యత మరింత పెరిగిందని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తన పార్లమెంట్‌లో రెండు మున్సిపాలిటిలు ఓడిపోయామన్నారు. చేర్యాల,తిరుమలగిరి మున్సిపాలిటీలలో నాయకులకు, కార్యకర్తలకు మధ్య గ్యాప్ ఉందన్నారు. అక్కడ ఉన్న నాయకులు కోవర్టులాగ మరారని, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలసి రెండు మున్సిపల్ పరిధిలోని కోఆర్డినెటర్లతో పోస్ట్ మార్టం చేస్తామన్నారు. రిపోర్ట్ తెప్పించి వాస్తవాలను తెలుసుకుంటామని, తిరుమలగిరిలో కాంగ్రెస్ ఓటమికి కారణమైన ఎవరైనా చర్యలు తీసుకోవాలన్నారు. చర్యలు తీసుకుంటే పార్టీ బాగు పడుతుందన్నారు. కెసిఆర్ ప్రత్యక్ష పాత్ర పోషించకుండా ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని, 2023 నుండి ఆరు సార్లు కెసిఆర్ ఘోరంగా ఓటమి పాలయ్యాడని, కెసిఆర్ లక్కీ నెంబర్ ఆరు కీలకమైన కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఓడిపోయాడని అన్నారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

### యుద్ధప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు

### దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

### గురుకులాల్లో అధికారుల పరిశీలన నిరంతరం జరగాలి

### ప్రీబడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి18:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష ్మణ్‌కుమార్, అజారుద్దీన్‌లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్‌తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబంలా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష ్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్‌కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్‌ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం బీసీ లకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అద్దెలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచేదని ప్రజాపాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, ఈసారి బడ్జెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మీ ్మ ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మీ ్మ నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు



ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆన్లైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ తెలిపారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం తగదు

### సోనియా, రాహుల్ కుట్రలను ఖండిస్తున్నా: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వాణిజ్య రవాణా విషయంలో భారతదేశం మరింత వ్యూహాత్మకంగా ముందడుగేయనుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత భూభాగమైన నికోబార్ దీవుల్లో హిందూ మహాసముద్రం, పసిఫిక్ సముద్రాన్ని (సౌత్ చైనా సీ) కలిపి అత్యంత కీలకమైన మలక్కా జలసంధి సమీపంలో గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టును చేపట్టనుంది. ఈ దీర్ఘకాలిక ప్రాజెక్టుకున్న అవాంతరాలను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. నికోబార్ దీవుల్లో రూ. 80వేల కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు బంగాళాఖాతంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, రవాణా హబ్‌గా అత్యంత కీలకమైన ఒక వాణిజ్య కేంద్రంగా తయారు చేయాలని గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలని లక్ష ్యంగా పెట్టుకుంది. ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రపంచ తూర్పుపడమర షిప్పింగ్ మార్గాల్లో వాణిజ్య రవాణాకు అనుకూలంగా ఉంటుంది. భారతదేశం ప్రస్తుతం ట్రాన్స్‌షిప్‌మెంట్ కోసం (వస్తు రవాణా కోసం) విదేశీ ఓడరేవులపై ఎక్కువగా ఆధారపడుతుంది. దీన్ని కాస్త తగ్గించుకునే లక్ష ్యంతో ప్రముఖ అంతర్జాతీయ వాణిజ్య మార్గమైన మలక్కా జలసంధికి సమీపంలో, అంతర్జాతీయ ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్, అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ ప్లాంట్, టౌన్‌షిప్‌ను నిర్మించడం ద్వారా ఈ ప్రాంతంపై పట్టుసాధించాలనుకుంటుందన్నారు. దీనికితోడుగా భారత్ ట్రాన్స్‌షిప్‌మెంట్ కోసం (వస్తు రవాణా కోసం) విదేశీ ఓడరేవులపై ఎక్కువగా ఆధారపడుతున్న సందర్భంలో గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రా ప్రాజెక్టు ఎంతో మనకెంతో ఉపయోగకరం కానుందన్నారు.

ఈ ప్రాజెక్ట్ కు అడ్డంకులు సృష్టించేందుకు అంతర్జాతీయంగా, మన దేశంలోనూ చాలామంది ప్రయత్నించారు. దాదాపు రూ. 80వేల కోట్ల విలువైన గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టును ముందుకు వెళ్ళకుండా అడ్డుకోవడానికి, అంతర్జాతీయ కుట్రదారులతో కలిసి తల్లీ, కొడుకులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు విశ్వప్రయత్నాలు చేస్తు న్నారని అన్నారు ట్రాన్స్‌షిప్‌మెంట్‌లో ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును ఇబ్బంది పెట్టడానికి, ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రచారాన్ని నిర్వహించడానికి, సోనియా గాంధీ సెప్టెంబర్ 5న ఒక ప్రముఖ ఆంగ్ల వార్తాపత్రికలో పూర్తి అబద్ధాలతో వాస్తవాలను వక్రీకరిస్తూ ఒక వ్యాసాన్ని కూడా రాశారన్నారు. కానీ, సోనియాగాంధీ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని తేల్చుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఇటీవల గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్ట్‌కు పచ్చజెండా ఊపిందన్నారు.

ఇది భారత ప్రభుత్వపు వ్యూహాత్మక ప్రాజెక్ట్ అని పేర్కొంటూ 2022లో మంజూరు చేసిన పర్యావరణ అనుమతులలో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణాలు కనిపించడం లేదని స్పష్టంగా పేర్కొంది. భారతదేశాన్ని, దేశ పురోగతిని వ్యతిరేకించే వారి కుట్రలు కుతంత్రాలు నెరవేరవని, వీరి దుష్టబుద్ధి ప్రజలకు అర్థమైందన్నారు.



## బిజెపి కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం హైదరాబాదులో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల బిజెపి నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థగత) బిఎల్ సంతోష్‌జి, జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్, జాతీయ సహ ప్రధాన కార్యదర్శి (సంస్థగత) శివ ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, దక్షి ణాది రాష్ట్రాల మహా ప్రశిక్షణ అభియాన్ ఇంచార్జ్ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థ గత) చంద్రశేఖర్ జి తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నేరాలపై మంత్రి అడ్లూరి సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అన్యాయానికి గురైన దళిత, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుచేస్తూ బాసటగా నిలుస్తుందని మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేకూరేలా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చొరవ తీసుకోవాలని సూచించారు. దురదృష్టవశాత్తు కొన్ని ఘటనలు జరిగినప్పుడు బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం మల్కాజ్‌గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేవలం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయడమే కాకుండా సంక్షేమశాఖ ద్వారా బాధితులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలతోపాటు జీవనోపాధి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దూరదృష్టి.. డిప్యూటీసిఎం భట్టి ఆర్థిక భరోసా

### టిజిఎస్‌డబ్ల్యుఆర్‌కు రూ.184.17 కోట్ల నిధులు విడుదల: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద, దళిత, గిరిజన, వెనుకబడినవర్గాల విద్యాభివృద్ధే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ స్పష్టం చేశారు. టీజీఎస్‌డబ్ల్యుఆర్ సంస్థల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.184.17 కోట్ల నిధులు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ చరిత్రలో కీలకమైన నిర్ణయమన్నారు. ఈ నిధులు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో మార్పుకు నాంది పలుకుతాయని స్పష్టం చేశారు.

పేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందితేనే నిజమైన సామాజిక మార్పు సాధ్యమని నమ్మి సీఎం రేవంత్‌రెడ్డి విద్యను ప్రభుత్వ ప్రధాన అజెండాగా మార్చారని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో కూడాప్రైవేట్ స్కూళ్ల స్థాయిలో సదుపాయాలు కల్పించాలనే దూరదృష్టితో సీఎం తీసుకుంటున్న నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.

సంక్షేమ శాఖకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అండగా నిలుస్తూ అడిగిన వెంటనే నిధులు విడుదల చేయడంలో చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సంక్షేమరంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క పూర్తి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

తాజాగా విడుదలైనరూ.184.17 కోట్ల నిధులతో విద్యార్థులకు రోజువారీ నాణ్యమైన భోజనంతో పాటు శుభ్రమైన వసతిగదులు, మెరుగైన పారిశుధ్య వ్యవస్థ, హాస్టల్ భవనాల అద్దె చెల్లింపులు చేస్తామని, ఇకపై హాస్టళ్ల నిర్వహణ అంతరాయం లేకుండా కొనసాగుతుందని వివరించారు. టీజీఎస్‌డబ్లూఆర్‌ఈఐఎస్ సంస్థల నిర్వహణలో ఉన్న సిబ్బంది లోటును కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని మంత్రి చెప్పారు. 625 మంది సిబ్బందిని పార్ట్‌టైమ్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించేందుకు అనుమతి ఇవ్వడం ద్వారా హాస్టళ్లలో బోధనేతర సిబ్బంది కొరత తొలగించామని తెలిపారు. విద్య ద్వారా పేదరికాన్ని నిర్మూలించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లా కేంద్రాలలో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఈ సందర్భంగా మంత్రి కోరారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మాదిరిగా కోచింగ్ సెంటర్లు ఉండాలన్నారు. స్టడీ సర్కిల్ ఏర్పాటు అయితే గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ లకు అవకాశం ఉంటుందన్నారు.

## కెటిఆర్ ఎన్ని ప్రగల్భాలు పలికినా ప్రజలు నమ్మరు

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్‌ను ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలు అనుకోవడం లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ స్థానానికి కెటిఆర్ సరిపోడు అన్నారు. కెసిఆర్, కెటిఆర్‌ను గ్రామీణ ప్రజలు ఆదరించలేదని, అర్బన్ ఓటర్లు ఆదరించలేదన్నారు. మీరు కలలు కంటున్న అధికారం ఎప్పటికి రాదని, ఇప్పటికైన కెసిఆర్ ఫామ్ హౌస్‌ను వీడి బయటకు వచ్చి ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు. అప్పుడే అధికారంలోకి వస్తారు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాటం చేసిందు కాబట్టి ముఖ్యమంత్రి అయ్యాడని, మీటింగ్‌లో తిట్టి, సోషల్ మీడియాలో పోకస్ అయితే అధికారం లోకి రారు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడానికి రేవంత్ రెడ్డి పరిపాలన విధానం, రైతులను మహిళలను మెప్పిస్తున్నారు, రాహుల్ గాంధీ డైరెక్షన్‌లో సిఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నారన్నారు.

## ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో ఎఐసిసి ఒబిసి స్టేట్ ఇన్‌చార్జి రుద్ర సంతోష్ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఏఐసిసి ఓబిసి స్టేట్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రుద్ర సంతోష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా షర్మిల నరేగఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, నరేగా బస్సు యాత్ర ప్రాముఖ్యత, అలాగే ప్రస్తుత సామాజిక-రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

## నెదర్లాండ్స్‌పై టీమిండియా సూపర్ విక్టరీ

### 17 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ ఓటమి

### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా శివమ్ దూబే

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 18:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 18న జరిగిన కీలక లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు మరోసారి తన సత్తానుచూపించింది. నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా, గ్రూప్ దశను అగ్రస్థానంలో ముగించింది. అజేయంగా నాకౌట్ దశకు చేరింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ సమిష్టి ప్రదర్శన కనబర్చిన భారత్ అభిమానులకు పూర్తి సంతృప్తి ఇచ్చింది. టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభ ఓవర్లలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జాగ్రత్తగా ఆడుతూ మంచి బేస్ వేశారు. మధ్య ఓవర్లలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ రన్‌రేట్ నిలబెట్టారు. అయితే మ్యాచ్‌ను పూర్తిగా మలుపుతిప్పింది శివమ్ దూబే దూకుడైన ఇన్నింగ్స్. భారత్‌నెదర్లాండ్స్ మ్యాచ్‌లో శివమ్ దూబే 31 బంతుల్లో 66 పరుగులు చేసాడు. దూబే నాలుగు ఫోర్లు, ఆరు భారీ సిక్సర్లు బాది నెదర్లాండ్స్ బౌలర్లను గందరగోళానికి గురి చేశాడు. అతని బ్యాటింగ్‌తో స్కోరు వేగంగా పెరిగింది. చివరి దశలో హార్దిక్ పాండ్యా 21 బంతుల్లో 30 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు బలాన్నిచ్చాడు. మూడు సిక్సర్లు బాది డెత్ ఓవర్లలో వేగం పెంచాడు. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్ బాది అజేయంగా నిలిచాడు. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 6 వికెట్ల నష్టానికి 193 పరుగులు నమోదు చేసింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు ధైర్యంగా ఆరంభించింది. మైఖేల్ లెవిట్ 24 పరుగులు చేసి మంచి స్టార్ట్ ఇచ్చాడు. బాస్ డి లీడ్ 33 పరుగులతో



జట్టులో అత్యధిక స్కోరు నమోదు చేశాడు. జాచ్ లయన్‌కాచెట్ 26 పరుగులు, కోలిన్ అకెర్మాన్ 23 పరుగులు చేసి మ్యాచ్‌ను పోటీగా మార్చే ప్రయత్నం చేశారు. మధ్య ఓవర్లలో వరుస వికెట్లు కోల్పోవడం నెదర్లాండ్స్‌కు భారీ దెబ్బైంది. అవసరమైన రన్‌రేట్ పెరగడంతో ఒత్తిడి పెరిగింది. చివరికి 20 ఓవర్లలో 176 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ముగిసింది. లక్ష్యానికి 17 పరుగుల దూరంలోనే ఆగిపోయింది. భారత్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి మూడు కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.

మధ్య ఓవర్లలో అతని స్పిన్ దాడి నెదర్లాండ్స్ బ్యాటర్లకు కష్టాలు కలిగించింది. శివమ్ దూబే రెండు వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రతిభ చూపించాడు. జస్ప్రీత్ బుమ్రా తన అనుభవంతో కీలక ఓవర్లు బిగించాడు. హార్దిక్ పాండ్యా తలో వికెట్ సాధించి బౌలింగ్ విభాగానికి తోడ్పడ్డాడు. ఫీల్డింగ్‌లోనూ టీమిండియా చురుకుదనం ప్రదర్శించింది. ఈ విజయంతో భారత్ గ్రూప్ దశను అగ్రస్థానంలో ముగించింది. తదుపరి సూపర్ 8 దశలో ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో కీలక పోరుకు సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్ టోర్నీలో కీలకంగా మారే అవకాశాలు ఉండటంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాగా ఈమ్యాచ్‌లో మాన్ ఆఫ్‌దిమ్యాచ్‌గా శివమ్ దూబే ఎంపికయ్యాడు. 31 బంతుల్లో 66 పరుగులుచేయడంతోపాటు 35 పరుగులిచ్చి రెండు వికెట్లు కూడా తీసాడు.

## హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన

### బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మి ్మగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేలను అప్ సెట్ ప్రైజ్ గా (కనీస ధరగా) నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని వివరించారు.

19-2Pg5.qxd:19-2Pg5.qxd 1/1/02 7:52 AM Page 1



# దేశ రక్షణలో ఎఐ కీలకం

## సరిహద్దుల్లో 'ఎఐ'తో చైనా కుట్రలు భగ్నం

### వెల్లడించిన ఆర్మీ అధికారి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** దేశ రక్షణ రంగంలో కృత్రిమ మేధ కీలకంగా మారుతోందని స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ దినేశ్‌సింగ్ రానా తెలిపారు. ఎఐ సాయంతో మన సైన్యం శత్రుదేశం కదలికలను ముందే గుర్తించగలిగిందని వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి చైనా దళాల దాడి యత్నాలను పసిగట్టి వాటిని భగ్నం చేయడంలో ఎఐ సమర్థంగా పనిచేసిందని పేర్కొన్నారు. ఢిల్లీలో జరుగుతోన్న ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమిట్‌లో లెఫ్టినెంట్ జనరల్ రానా ఈ కీలక విషయాలను వెల్లడించారు. ఆధునిక యుద్ధ పరిస్థితులు, వ్యూహాత్మక సిద్ధాంతాలు, జాతీయ భద్రతా ప్రణాళికలను కృత్రిమ మేధ మార్చేస్తోంది. స్వదేశీ పరిజ్ఞానంతో, తక్కువ ఖర్చుతో రూపొందించిన మన ఎఐ వ్యవస్థ సాయంతో ఇటీవల వివాదాస్పద సెక్టార్‌లో చైనా మోహరింపులను భారత సైన్యం ముందుగానే పసిగట్టగలిగింది. శత్రువుల కదలికలను, వ్యూహాలను మన బలగాలు ముందుగానే అంచనా వేశాయి. అలా ఎఐ ఆధారిత నిఘా సమాచారంతో భారత్ వైపు దళాల మోహరింపు చేపట్టాం. అత్యవసర పరిస్థితుల్లో తరలింపు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నాం. ఫలితంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చైనా ప్రయత్నాలను భగ్నం చేయగలిగాం అని లెఫ్టినెంట్ జనరల్ దినేశ్ రానా వివరించారు. అయితే అది ఎప్పుడు జరిగిందన్న వివరాలను ఆయన వెల్లడించలేదు. కృత్రిమ మేధ ఇప్పుడు ప్రపంచశక్తికి కేంద్రంగా మారిందని రానా అన్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ రంగానికి మాత్రమే ఇది పరిమితం కాలేదని, మౌలిక సదుపాయాలు, సైనిక వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సిస్టమ్స్ వంటి వాటిలోనూ ఎఐ మెరుగ్గా పనిచేస్తోందని తెలిపారు. ఇక, రక్షణ రంగంలోనూ స్వదేశీ ఆయుధాల తయారీ, శత్రువుల లక్ష్యాలను గుర్తించడం, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, సైబర్ డిఫెన్స్ వంటి వాటిలోనూ కృత్రిమ మేధ వినియోగం పెరుగుతోందన్నారు. అయితే ఎఐతో ప్రయోజనాలతో పాటు ప్రమాదాలు లేకపోలేదని లెఫ్టినెంట్ జనరల్ గుర్తుచేశారు. చెడ్డవ్యక్తుల చేతుల్లో ఈసాంకేతికత దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. మనదేశం బాధ్యతాయుతమైన అణ్వా యుధ శక్తి అని అలాగే మరింత సూపర్ పవర్ కావాలని కోరుకుంటున్నట్లు రానా వెల్లడించారు.

# వధువుపై కోట్ల రూపాయల నోట్ల వర్షం

**చండీగఢ్, ఫిబ్రవరి 18:** వివాహ సమయంలో వధువుపై కోట్ల రూపాయలతో నోట్ల వర్షం కురిపించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో పంజాబ్‌లోని తర్న్ తరణ్ జిల్లాలో జరిగిన ఓ వివాహంలో వధువు వేదిక వద్ద నిలబడి ఉండగా కుటుంబసభ్యులు ఆమెపై కరెన్సీ నోట్లను వెదజల్లుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పెళ్లి కుమార్తెపై వారు మొత్తం రూ.8.5 కోట్లు విలువైన కరెన్సీ నోట్లను వెదజల్లినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ వివాహం ఫిబ్రవరి 14న జరిగినట్లు తెలుస్తోంది. కోట్ల రూపాయలను వధువుపై వెదజల్లినట్లు వస్తున్న వార్తలను వరుడి కుటుంబం ఖండించింది. నృత్యం చేస్తున్న సమయంలో సరదాగా డబ్బును వధువుపై వెదజల్లినట్లు వరుడి సోదరుడు సికందర్ సింగ్ తెలిపారు. కాని సోషల్ మీడియాలో వస్తున్నట్లుగా ఇందుకు రూ.8.5 కోట్లను ఉపయోగించలేదని కేవలం రూ.2లక్షలు మాత్రమే వాడినట్లు వివరణ ఇచ్చారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న సోషల్ మీడియా ఖాతాలపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. మరోవైపు ఈ వివాహ కార్యక్రమాన్ని నిర్వహించిన ఈవెంట్ మేనేజర్ మాట్లాడుతూ వధువుపై వెదజల్లడానికి రూ.4 లక్షల విలువైన కరెన్సీ నోట్లను వినియోగించినట్లు తెలిపారు.

# జనాభా తగ్గుదలను అరికట్టాలి: భగవత్



**లక్నో, ఫిబ్రవరి 18:** హిందూ సమాజం సంఘటితమై జనాభా క్షీణతను అరికట్టేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. బలవంతపు మత మార్పిడులను నిలు వరించాలని, ఘర్‌వాపసీ ప్రయత్నాలను వేగవం తం చేయాలని ఆయన సూచించారు. లక్నోలోని నిరాలా నగర్‌లో జరిగిన ఓసామాజిక సామరస్య కార్య క్రమంలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. భగవత్ మాట్లాడుతూ హిందూ జనాభా తగ్గ డంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ప్రతి హిం దూ కుటుంబంలో కనీసం ముగ్గురు పిల్లలు ఉండాలని నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో సిక్కు, బౌద్ధ, జైనవర్గాలతో పాటు పలు ఆధ్యాత్మిక,సామాజికసంస్థలప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీలంకలో ఎంపీల పెన్షన్లు రద్దు



## ప్రభుత్వం కీలక నిర్ణయం

### బిల్లును ఆమోదించిన పార్లమెంటు

**కొలంబో, ఫిబ్రవరి 18:** పొరుగు దేశం శ్రీలంక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల పెన్షన్లను పూర్తిగా రద్దు చేసింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో మంగళవారం ఆమోదం పొందింది. 225 మంది సభ్యులు కలిగిన సభలో 154 మంది ఈ బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. కేవలం ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. శ్రీలంకలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన పార్లమెంట్ సభ్యులకు ప్రస్తుతం పెన్షన్ అందుతోంది. కొత్త చట్టం ఆమోదం పొందడంతో ఇప్పటికే అందుకుంటున్న వారితో పాటు, కొత్తగా అర్హత సాధించిన వారికీ పెన్షన్లు నిలిచిపోయాయి. ఇప్పటికే మాజీ అధ్యక్షులకు ఇచ్చే ప్రయోజనాలను దిసనాయకే ప్రభుత్వం నిలిపివేసింది. ఇంటి అద్దె, అల వెన్సులు, పెన్షన్లు, రవాణా సౌకర్యాలను గతే డాది సెప్టెంబరులో రద్దు చేసింది. పర్యాటకంపై ఆధారపడిన దేశమైన శ్రీలంకకు కరోనా, ఉగ్రవాద దాడుల కారణంగా విదేశీయుల రాక తగ్గింది. నాటి పాలకుల ఆర్థిక నిర్వహణ లోపం కారణంగా పరిస్థితి మరింత తీవ్రమైంది. 2022లో దివాళ తీసింది. దీంతో నాటి పాలకులపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దేశంలో ఆహారం, ఔషధాలు, విద్యుత్, చమురుకు తీవ్ర సంక్షోభవం ఏర్పడింది. ప్రజల నుంచి ఆందోళనలు చెలరేగడంతో నాటి అధ్యక్షుడు గొటబాయ రాజపక్స తన పదవికి రాజీనామా చేశారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్టు నేత దిసనాయకే విజయం సాధించి అధ్యక్ష పగ్గాలు చేపట్టారు.

ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడంలో భాగంగా ఎన్నికల వాగ్దానంలో ఒకటైన పెన్షన్ల రద్దుకు బిల్లు తీసుకొచ్చారు. దేశం క్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటున్న వేళ చట్ట సభ సభ్యులకు పెన్షన్లు పొందే నైతికత లేదం టూ ఈ బిల్లుపై చర్చ సందర్భంగా న్యాయ శాఖ మంత్రి హర్షణ నానాయక్కర పేర్కొన్నారు.

# శక్తివంతమైన యుద్ధవిమానాలతో ఇరాన్‌వైపు నౌకలు తరలింపు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 18:** ఇరాన్‌తో అణు ఒప్పందంపై చర్చలు జరుపుతూనే, అమెరికా తన సైనిక శక్తిని ప్రదర్శిస్తోంది. ఒకవైపు దౌత్యపరమైన చర్చలు కొనసాగిస్తుండగానే, మరోవైపు భారీగా యుద్ధ విమానాలను, నౌకలను మధ్యప్రాచ్యానికి తరలిస్తోంది. గత 24 గంటల్లో 50కి పైగా అధునాతన ఫైటర్ జెట్లను ఈ ప్రాంతంలో మోహరించడం అంతర్జాతీయంగా ఆసక్తి రేపుతోంది.

యాక్సియోస్ కథనం ప్రకారం అమెరికా వాయుసేనకు చెందిన ఎఫ్22 రాప్టర్స్, ఎఫ్35 లైట్నింగ్ 2, ఎఫ్16 ఫైటింగ్ ఫాల్కన్స్ వంటి శక్తిమంతమైన యుద్ధ విమా నాలు ఈ మోహరింపులో ఉన్నాయి. అమెరికా, యూరప్‌లోని స్థావరాల నుంచి ఈ విమానాలను జోర్డాన్, ఖతార్‌లోని సైనిక స్థావరాలకు తరలించారు. ఇదే సమయంలో, యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ విమానవాహక నౌక తన బృందంతో కలిసి కరేబియన్‌ను వీడి మధ్య ప్రాచ్యం వైపు పయనిస్తోంది. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో అమెరికా, ఇరాన్ మధ్య అణు ఒప్పందంపై రెండో విడత పరోక్ష చర్చలు జరిగిన నేపథ్యంలో ఈ సైనిక మోహరింపు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఒమన్ మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ చర్చలు ఫలప్రదంగా సాగాయని, నిర్మాణాత్మక వాతావరణంలో జరిగాయని ఇరు దేశాల అధికారులు తెలిపారు. చర్చలతో పాటు సైనిక ఒత్తిడిని కొనసాగించడం ద్వారా ఇరాన్‌పై మరింత ఒత్తిడి పెంచడమే అమెరికా వ్యూహంగా కనిపిస్తోంది. ప్రస్తుతం యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధ నౌక ఈ ప్రాంతంలో ఉండగా, ఇప్పుడు గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ రాకతో అమెరికా సైనిక బలం మరింత పెరగనుంది. రాబోయే రెండు వారాల్లో ఇరాన్ నుంచి ప్రతిపాదనలు అందాక, తదుపరి చర్చలు జరిగే అవకాశం ఉంది.

# అమెరికాకు ఇరాన్ ఖమేనీ సీరియస్ వార్నింగ్



**టెహ్రాన్, ఫిబ్రవరి 18:** అమెరికా ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడంలో అమెరికా ఎప్పటికీ విజయం సాధించలేదని, భవిష్యత్తులోనూ సాధించలేదని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యం ఉన్నవారికైనా తీవ్ర ఎదురుదెబ్బ తగలవచ్చని హెచ్చరించారు. ఇరాన్‌లో పాలన మార్పు, యుద్ధ నౌకల మోహరింపు అంశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేసారు. అదే సమయంలో జెనీవా వేదికగా ఇరాన్ అమెరికాల మధ్య పరోక్ష అణు చర్చలు కొనసాగుతుండటం ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యం తెచ్చింది. ఖమేనీ చేసిన వరుస ట్వీట్లలో తమ సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనదని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో అది కోలుకోలేనంత దెబ్బతినే అవకాశమూ ఉంది. జెనీవాలో అమెరికా ఇరాన్ మధ్య జరిగిన అణు చర్చలు సుమారు మూడు గంటల్లో ముగిశాయి. ఈ చర్చలు జరుగుతున్న సమయంలోనే ఇరాన్ హార్మూజ్ జలసంధిలో సైనిక విన్యాసాలు చేపట్టింది. భద్రతా కారణాలతో జలసంధిని కొన్ని గంటల పాటు మూసివేసి, లైవ్ క్షిపణులను ప్రయోగించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. అమెరికా సైనిక మోహరింపులు కొనసాగుతున్న వేళ ఆ ప్రాంతంలో టెహ్రాన్ ఈ చర్యలు చేపట్టింది.

# రాహుల్ వల్లే సీఎం ఛాన్స్ పోయింది

## హిమంత్ బిశ్వశర్మ

**గువాహతి, ఫిబ్రవరి 18:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కాంగ్రెస్ పార్టీలో తన పాత రోజులను గుర్తుచేసుకుంటూ సంచలన విషయాలు వెల్లడించారు. 2014లో తాను ముఖ్యమంత్రి కావడానికి అధినేత్రి సోనియా గాంధీ అంగీకరించినా, రాహుల్ గాంధీ జోక్యంతో ఆ అవకాశం చేజారిపోయిందని ఆయన ఆరోపించారు. కేబినెట్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన హిమంత ఆనాటి రాజకీయ పరిణామాలను వివరించారు. అప్పట్లో 58 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నాకు మద్దతుగా నిలిచారు. స్వయంగా సోనియా గాంధీ నన్ను పిలిచి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి తేదీ ఖరారు చేసుకోమని చెప్పారు. కామాఖ్య ఆలయంలో అంబుబాచి మేళా ముగిశాక బాధ్యతలు చేపడతానని కూడా ఆమెతో చెప్పాను అని హిమంత తెలిపారు. ఆ సమయంలో అమెరికాలో ఉన్న రాహుల్ గాంధీ చేసిన కొన్ని ఫోన్ కాల్స్‌తో పరిస్థితి మొత్తం తలకిందులైందని ఆరోపించారు.

# అణుస్థావరాలను సైతం టార్గెట్ చేయగల సత్తా భారత్‌దే..

## రక్షణరంగ నిపుణుడు టామ్ కూపర్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 18:** పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్ అణు కేంద్రంపై భారత వాయుసేన రహస్యంగా దాడి చేసిందని, ఆ దెబ్బతోనే ఇస్లామాబాద్ కాల్పుల విరమణ కోసం బతిమలాడిందని ప్రముఖ రక్షణ రంగ నిపుణుడు టామ్ కూపర్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపాయి. ఈ దాడితో మేము ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాంటి దాడి నైనా చేయగలం ఇక ఆపండి అనే బలమైన సందేశాన్ని భారత్ పాకిస్థాన్‌కు పంపిందని కూపర్ పేర్కొన్నారు. తన వాదనకు బలంగా కొన్ని ఆధారాలను కూడా కూపర్ ప్రస్తావించారు. పాక్ పౌరులు తీసిన వీడియోలలో మిసైళ్లు కొండల్లోకి దూసుకెళ్లడం, దట్టమైన పొగలు రావడం స్పష్టంగా కనిపించాయని తెలిపారు. భారత వాయుసేన మొదట రాఫెల్, సుఖోయ్30 యుద్ధ విమానాలతో పాక్ రాడార్ వ్యవస్థలను ధ్వంసం చేసి, ఆ తర్వాత అణు నిల్వ కేంద్రాల ప్రవేశ ద్వారాలను లక్ష్యంగా చేసుకునిందని వివరించారు. పాకిస్థాన్‌లోని తన వ్యక్తిగత వర్గాలు కూడా ఈ దాడిని ధ్రువీకరించాయని ఆయన అన్నారు. ఈ వాదనలను భారత వాయుసేన (ఐఏఎఫ్) ఖండించింది. ఈ నెల ప్రారంభంలో వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నాగేష్ కపూర్ మాట్లాడుతూ భారత్ కేవలం ఉగ్రవాద, సైనిక స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని స్పష్టం చేశారు. కిరానా హిల్స్‌పై దాడుల వీడియోలు పాకిస్థాన్ సృష్టించినవి కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అణు స్థావరాలపై జరిగిన దాడిని ఏ దేశమూ అధికారికంగా అంగీకరించదని రక్షణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇది అంతర్జాతీయంగా పెద్దయుద్ధానికి దారితీసే ప్రమాదం ఉన్నందున, భారత్ వ్యూహాత్మక మౌనంపాటిస్తోందని వారు భావిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో భారత ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (ఎస్400) పాక్ ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను గాలిలోనే కూల్చివేసి తన సత్తాచాటిన విషయం తెలిసిందే.

# మేకిన్ ఇండియాలో హామర్ క్షిపణుల తయారీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18:** మేకిన్ ఇండియాలో భాగంగా ఇప్పటికే భారత్ పలు ఆయుధాలను సొంతంగా తయారు చేస్తోంది. తాజాగా భారత్ మరో ముందడుగు వేసింది. ఫ్రాన్స్ సహకారంతో భారత్ దేశీయంగా హామర్ క్షిపణులను తయారు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రధాని మోదీ మధ్య దీనిపై ఒప్పందం కుదిరింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఈ క్షిపణులను కూడా వాడింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వద్ద ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు హామర్ క్షిపణులను జోడించారు. తాజాగా మరో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు భారత రక్షణ శాఖ క్లియరెన్స్ ఇచ్చింది. వీటికోసం అదనంగా హామర్ క్షిపణులు తయారు చేయాల్సి ఉంటుంది. స్వదేశీ తేజస్ యుద్ధ విమానాలకు కూడా ఈ క్షిపణులను జోడించనున్నారు.

# కోపం వస్తే గుండెపోటు!



## పక్షవాతానికి కూడా అవకాశం: వైద్యనిపుణులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** మనుషుల్లో కొద్దిసేపు వచ్చే కోపం కూడా రక్తనాళాలపై పెను ప్రభావం చూపుతుందని, గుండెపోటు లేదా పక్షవాతం బారిన పడే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాల్లో తేలింది. అమెరికాలోని వివిధ సంస్థలకు చెందిన నిపుణులు సుమారు 300 మంది ఆరోగ్యవంతులపై ఈ పరిశోధన చేశారు. వారికి గతంలో జరిగిన ఒక కోపంతో కూడిన సంఘటనను 8 నిమిషాల పాటు గుర్తుచేసుకోమని చెప్పారు. ఆ సమయంలో వారిపై జరిపిన అధ్యయనం ద్వారా వెలుగు చూసిన ఫలితాలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభావం ఎలా ఉంటుందంటే కోపంగా ఉన్నప్పుడు రక్తనాళాలు వ్యాకోచించే (విచ్చుకునే) సామర్థ్యం దాదాపు సగానికి పడిపోతుంది. ఈ పరిశోధనలో పాల్గొన్న వారు 8 మిషాల పాటు కోపంతో ఉన్నప్పటికీ రక్తనాళాలపై దాని ప్రభావం మరో 40 నిమిషాల పాటు ఉందని పరిశోధకులు చెప్పారు. బాధ లేదా ఆందోళన వంటి భావోద్వేగాలు రక్తనాళాలపై కోపం చూపించినంత తీవ్రమైన ప్రభావాన్ని చూపలేదని వివరించారు. రక్తనాళాలు బిగుసుకుపోవడం, కోపం వల్ల రక్తనాళాలు బిగుసుకుపోతాయని పరిశోధకులు తెలిపారు. దీంతో రక్తాన్ని పంప్ చేయడానికి గుండె మరింత కష్టపడాల్సి వస్తుందన్నారు. తరచుగా ఇలా జరగడంవల్ల అధికరక్తపోటు, ధమనులు దెబ్బతినడం, రక్తనాళాల్లో కొవ్వు పేరుకు పోవడం, గుండెపోటు, పక్షవాతం తదితర సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు. గుండెను దెబ్బతీసేదిలా కోపం వచ్చినప్పుడు శరీరంలో ఫైట్ ఆర్‌ఫ్లైట్ స్పందన మొదలవు తుంది. దీనివల్ల అడ్రినలిన్, కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి రక్త నాళాలను గట్టిపడేలా చేసి, రక్తపోటును మరి యు హృదయ స్పందన రేటును పెంచు తాయి. ముంబైలోని సైఫీ హాస్పిటల్ కార్డియా లజిస్ట్ డాక్టర్ నిమిత్ సిషా దీనిపై స్పందిస్తూ ఒక్కసారి కోప్పడితే శాశ్వత నష్టం జరగకపో వచ్చు, కానీ తరచుగా కోపగించుకోవడం వల్ల రక్తనాళాలు క్రమంగా దెబ్బతింటాయి, ఇది భవి ష్యత్తులో ప్రాణాంతక సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరించారు. నేటి ఆధునిక కాలంలో సరైన నిద్రలేకపోవడం, శారీరక శ్రమ తగ్గడం, దీర్ఘకాలిక ఒత్తిడి. అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఇప్పటికే గుండె జబ్బుల ముప్పుఎక్కువగా ఉంది. దీనికి తోడు అదు పులేని కోపం తోడైతే పరిస్థితి మరింత దిగజా రుతుంది. ఆరోగ్యంగా ఉండే యువత కూడా తరచుగా కోపగించుకోవడం వల్ల తమ గుండె ఆరోగ్యాన్ని రిస్క్‌లో పడేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## నా సోదరుడిని చంపేందుకు కుట్రలు: ఇమ్రాన్ సోదరీమణులు



**రావల్పిండి, ఫిబ్రవరి 18:** తన సోదరుడి హత్యకు కుట్ర పన్నారని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తోబుట్టువులు ఉజ్మా ఖాన్, అలీమా ఖాన్ సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ అసిమ్ మునీర్, పీసీబీ చీఫ్ మొహిసిన్ నఖ్వీ తమ సోదరుడి హత్యకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ విషయం స్వయంగా ఇమ్రాన్ ఖాన్ తమకు చెప్పారని ఆందోళన వ్యక్తం చేశారు. తనను చంపుతారని, చంపడానికి పథకం వేశారని ఇమ్రాన్ ఖాన్ తమతో చెప్పారని అన్నారు. మొహిసిన్ నఖ్వీ తమను బెదిరింపులకు గురిచేస్తున్నాడని వారు ఆరోపించారు. తమకు లేదా తమ సోదరుడికి ఏమైనా జరిగితే ఎవరినీ వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.

## సలీమ్‌ఖాన్‌కు మెదడులో రక్తస్రావం



**ముంబయి, ఫిబ్రవరి 18:** బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తండ్రి, ప్రముఖ రచయిత సలీంఖాన్ అస్వస్థతకు గురయి ప్రస్తుతం లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన స్వల్పంగా బ్రెయిన్ హెమరేజ్ (మెదడులో రక్తస్రావం)తో బాధపడుతున్నారని చికిత్స అందిస్తున్న వైద్యుడు జలీల్ పార్కర్ వెల్లడించారు. ప్రస్తుతం సలీమ్‌ఖాన్ ఆసుపత్రిలో ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. సలీం ఖాన్‌కు అయినది స్వల్ప బ్రెయిన్ హెమరేజ్ అని, దీనికి సర్జరీ అవసరం లేదని డాక్టర్ జలీల్ పార్కర్ స్పష్టం చేశారు. ఆయనకు అధిక రక్తపోటు కూడా ఉండటంతో ముందుజాగ్రత్త చర్యగా వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఆయనకు డిజిటల్ సబ్ట్రాక్షన్ యాంజియోగ్రఫీ పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## ఉద్యోగులకు గిఫ్టులుగా ఖరీదైన కార్లు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 18:** తమ సంస్థ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించిన ఉద్యోగులకు ఓకంపెనీ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఏకంగా రూ.20కోట్లు ఖర్చుచేసి ఖరీదైన కార్లను బహుమతిగా ఇచ్చింది. కంపెనీ ప్రారంభించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేరళలోని హైలైట్ గ్రూప్ ఈ కానుకలు అందచేసింది. రిటైల్ స్పేస్ రంగంలో రాష్ట్రంలో అగ్రగామిగా ఉన్న హైలైట్ గ్రూప్‌ను 1996లో స్థాపించారు. ఇటీవల ఈ కంపెనీ 30 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కాలికట్‌లో నిర్వహించిన వేడుకల్లో కంపెనీకి చెందిన ఉద్యోగులకు ఈ ఖరీదైన బహుమతులను అందచేశారు. సంస్థ ప్రారంభం నుంచి సేవలందించిన 47 మందికి రూ.20 కోట్ల విలువైన కార్లను పంపిణీ చేశారు.

## హిమంత్ బిశ్వశర్మ 'అసోం జిన్నా': గౌరవ్ గగొయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గగోయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిమంతను 'అస్సాం జిన్నా'గా ఆరోపించారు. బిజెపిలో చేరేవారంతా వారి రాజకీయ జీవితంలో ప్రాధాన్యం లేని వారిగా మిగిలిపోతారంటూ విమర్శలు చేశారు. గువాహటిలో గొగొయ్ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర మాజీ కాంగ్రెస్ చీఫ్ భూపెన్ కుమార్ బోరా రాజీనామా పత్రంపై తీవ్ర చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన బిజెపి లో చేరనున్నట్లు ప్రచారం జరిగింది. దీనిపై గొగొయ్ మాట్లాడుతూ కమలంలో చేరితే బోరా కూడా ప్రాధాన్యం లేని రాజకీయ నాయకుడిగా మిగిలిపోతారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిజమైన పోరాటం కాంగ్రెస్.. పాత కాంగ్రెస్ మధ్య ఉంటుందని వ్యాఖ్యానించారు.


## రాహుల్‌గాంధీ అత్యంత ప్రమాదకరం: కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాద కరమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశీయంగా, విదేశీ పర్యటనల్లో రాహుల్ నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో సమావేశాలు జరుపుతు న్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటువేయాలని కోరుతూ లోక్ సభలో మోషన్ ప్రవేశపెట్టారు.

# భారత్ సాయం మాకు అత్యంత కీలకం

## ఐరాస చీఫ్ గుటెరెస్ స్పష్టీకరణ



**న్యూయార్క్, ఫిబ్రవరి 18:** అంతర్జాతీయ సమాజ అభ్యున్నతి కోసం శాశ్వత ప్రాతిపదికన భారత్ అందిస్తున్న సాయం తమకెంతో కీలకమని ఐక్య రాజ్య సమితి (ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఇప్పుడు భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్ర పోషించే అత్యంత సానుకూల ధోరణి నడుస్తోందని తెలిపారు. దక్షిణార్థగోళ దేశాల పరిధిలో తొలిసారిగా భారత్ నిర్వహిస్తున్న ఎఐ ఇంపాక్ట్ సమిట్-2026లో పాల్గొనేందుకు అమెరికాలోని న్యూయార్క్ నుంచి బయలుదేరే ముందు ఆయన ఐటిఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో ఐరాస నిర్వహిస్తున్న పీస్ కీపింగ్ మిషన్లలో అత్యధికంగా 5 వేల మంది భారత భద్రతా సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇందుకోసం భారత్‌కు ఐరాస సదా రుణపడి ఉంటుందని చెప్పారు. 2007లో లైబీరియాలో పీస్ కీపింగ్ మిషన్ కోసం పూర్తిగా మహిళలతో కూడిన తొలి పోలీస్ యూనిట్‌ను అందించిన ఘనత భారత్‌కే దక్కుతుందని తెలిపారు. జి-20 సదస్సును భారత్ నిర్వహించిన సమయంలోనే పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకున్నారని గుర్తు చేశారు. 'ఒక బాధ్యతాయుత ప్రజాస్వామిక దేశంగా, ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ చేయూత అందిస్తోంది. ప్రత్యేకించి అం తర్జాతీయ మార్కెట్‌లో అత్యధిక వాటాను భారత్ ఆర్థికవ్యవస్థే కలిగిఉంది' అని గుటెరెస్ వ్యాఖ్యానించారు.

**భద్రతా మండలి వైఫల్యం వల్లే ఐరాసపై విమర్శలు**

'ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు సంక్షోభాలు, అన్యాయాలు, అసమానతలు, పేదరికం, ఆకలి పెరుగుతున్నాయి. చాలా దేశాల్లో ఉగ్రవాద భూతం వేళ్లూనుకుంటోంది. ఈ నేపథ్యంలో యూవత్ ప్రపంచం ఐక్యరాజ్య సమితివైపు చూస్తోంది. అయితే ఐరాస అంటే కేవలం భద్రతా మండలి ఒక్కటే కాదు. 193 దేశాలకు ప్రాతినిధ్యం ఉంది. వీటికి సమానమైన ప్రాధాన్యం ఉంటుంది. కానీ.. భద్రతా మండలి కొన్ని దేశాలకే పరిమితం అయినందువల్లే ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అది సరైన నిర్ణయాలన తీసుకోలేకపోతోంది. కేవలం భద్రతా మండలి వైఫల్యం కారణంగానే ఐరాస విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది' అని ఆంటోనియో వ్యాఖ్యానించారు.

**భారత రాష్ట్రపతి, ప్రధానితో భేటీ:** న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 'ఎఐ ఇంపాక్ట్ సమిట్-2026'కు వస్తున్న గుటెరెస్ భారత రాష్ట్రపతి ముర్ము, ప్రధాని నరేంద్రమోడీలతో భేటీ కానున్నారు. సదస్సులో పాల్గొనే అంతర్జాతీయ టెక్ కంపెనీల ప్రముఖులతోనూ ఆయన సమావేశమవుతారు. ఐరాస ఏర్పాటు చేసిన 'ఇంటర్నేషనల్ సైంటిఫిక్ ప్యానెల్ ఆన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' సభ్యులతో ఢిల్లీలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. ఈ ఐరాస విభాగంలో ఉన్న 40 మంది టెక్ నిపుణుల్లో ఐఐటీ మద్రాస్‌కు చెందిన బాలరామన్ రవీంద్రన్‌కు చోటు లభించింది.

19-2Pg6exHMNWJQE.qxd:19-2Pg6exHMNWJQE.qxd 1/1/02 7:55 AM Page 1



## చిన్నారి ప్రాణం తీసిన ఉయ్యాల ఆట

**మార్కాపురం, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త** పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటి వరండాలో చీరతో కట్టిన ఉయ్యాలలో ఆడుకుంటున్న ఏడేళ్ల చిన్నారి సునంద భాగ్యలక్ష్మి ్క ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఉయ్యాలలో తిరుగుతుండగా చీర మెడకు చుట్టుకోవడంతో ఊపిరాడక అపస్మారక స్థితికి చేరింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఎం సైదుబాబు సంఘటన స్థలానికి చేరుకొని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### జెఇఇలో సత్తా చాటిన జగ్గయ్యపేట విద్యార్థి జీవన్ జస్వంత్



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** జెఈఈ మెయిన్స్ సెషన్‌వన్‌లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట విద్యార్థి మద్దుల జీవన్ జస్వంత్ ప్రతిభ ప్రదర్శించి 99.312 పర్సంటేజ్ సాధించి సత్తా చాటాడు. జగ్గయ్యపేట పట్టణంలోని చేగు విద్యాలయంలో పదవ తరగతి వరకు చదివిన మద్దుల సురేష్‌బాబు–శ్రీదేవి దంపతుల కుమారుడు జీవన్ జస్వంత్ ప్రస్తుతం విజయవాడ శ్రీకృష్ణారెడ్డి చైతన్య కళాశాలలో ద్వితీయ ఇంటర్ చదువుతున్నాడు. అత్యుత్తమ ప్రతిభ చూపిన సందర్భంగా పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు జీవన్ జస్వంత్‌ను అభినందించారు.

## పశుపోషకులకు తక్కువ ధరల్లో జనరిక్ ఔషధాలు

### రాష్ట్రవ్యాప్తంగా 150 పశు ఔషధ విక్రయ కేంద్రాలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పశుపోషకులకు నాణ్యమైన జనరిక్ పశు ఔషధాలను తక్కువ ధరలకు అందుబాటులో ఉంచి పశుసంవర్ధక రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ, పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్ట్ లో చెప్పిన విధంగా పశుపోశకులకు సబ్సిడీపై మందుల పంపిణీ అందచేసేలా చేసిన హామీని నేడు నేరవేర్చనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 150 పశు ఔషధ విక్రయ కేంద్రాలు (శితిజుర్బీ)ను మొదటి దశలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా పశుపోషకులకు తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలు అందించడంతో పాటు జంతువుల చికిత్స ఖర్చులను గణనీయంగా తగ్గించగలమన్నారు. గ్రామ స్థాయి గొర్రెల పెంపక సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ కేంద్రాలు నిర్వహించబడతాయని, మహిళా సభ్యులకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆశావహ జిల్లాల్లో ఒక్కో కేంద్రానికి రూ.1.5 లక్షల ప్రత్యేక సహాయం అందిస్తామని వెల్లడించారు. యూనిట్‌కు రూ.3.61 లక్షల వ్యయంతో మొత్తం రూ.5.41 కోట్ల ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, కొనుగోలు మరియు నిల్వలపై 20 శాతం ప్రోత్సాహకం, విక్రయాలపై 20 శాతం మార్జిన్ లభిస్తుందని తెలిపారు. శిలీతీ। సమన్వయంతో నాణ్యత నియంత్రణ, సరఫరా నిర్వహణ జరుగుతుందని, ఈ కేంద్రాలు పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించబడతాయని, అన్ని లావాదేవీలు శివీళీ వ్యవస్థ (పాయింట్ ఆఫ్ సేల్) ద్వారా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, పశుసంవర్ధక రంగం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా



### - ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్

**తిరుపతి,ఫిబ్రవరి 18ప్రభాత వార్తప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ తిరుపతి కార్పొరేట్ సంస్థ పరిధిలో తొమ్మిదిజిల్లాల్లోని పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నామని సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు వీలుగా పారిశ్రామిక విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. ఒకటి రెండు చోట్ల ఓల్టేజ్ లో హెచ్చుతగ్గులు నమోదవుతున్నట్లు వినియోగదారులు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. తొలిసారిగా తిరుపతిలోని ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం ఉదయం పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సంబంధిత సమస్యలపై 26 వినతులు అందాయన్నారు. సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల నుంచి 26 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ సమ్యల్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు వీలుగా పారిశ్రామిక విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టామని సిఎండి శివశంకర్ తెలిపారు. సోలార్ విద్యుత్ బిల్లింగ్, ట్రూఅప్, ఎఫ్ పిపిసిఎలకు సంబంధించి కొందరు వినియో ాదారులు వినతులను అందజేశారని చెప్పారు. పారిశ్రామిక విని యోగదారుల సమస్యల్ని సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి నెలా మొదటి బుధవారం ఉదయం 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు ఆయా జిల్లాల్లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ, మూడవ బుధవారం తిరుపతిలోని ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యా లయంలోనూ పారిశ్రా మిక విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పారిశ్రామిక వినియోగదారులు నేరుగా సంబంధిత జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కు సమస్యను తెలియజేయాలని, అక్కడ ఆ సమస్యలు పరిష్కారం కాకుంటే మూడవ బుధవారం తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండిని కలిసి నేరుగా తమ విద్యుత్ సమస్యలను తెలియజేసి, పరిష్కారం పొందవచ్చని తెలిపారు. తొలిసారి ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య,డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్డి) కె. రామమోహన్ రావు (డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఎసి) ,చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, ఆర్. పద్మ, కె. ఆదిశేషయ్య, ఎం. ఉమాపతి, ఎం. కృష్ణా రెడ్డి, సిహెచ్ రామచంద్రరావు, కె. సంపత్ కుమార్, ఎం. మురళీ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, శ్రీనివాసులు, లత ,పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చారిటబుల్ ట్రస్టుచే నూతన వధూవరులకు తాళిబొట్లు వితరణ - తిరుపతి ఎంపి హాజరు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేకువ జామున జరిగిన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సతీమణి బియ్యపు వాణి, ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి సారధ్యంలో నూతన వధూవరులకు ప్రతి ఏడాది అందించినట్లే ఈ ఏడాది కూడా 48 మంది జంటలకు నూతన వస్త్రాలు, బంగారు తాళిబొట్టుల్ని అందించారు. జగన్ ఛారిటబుల్ ట్రుస్తు సారధ్యంలో 26 సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బియ్యపు కృష్ణారెడ్డి మండపంలో ఏర్పాటు చేసిన సంబరంలో ఆయన నూతన వధూవరుల్ని ఆశీర్వదిస్తూ సారె అందించారు. ఈ కార్యక్రవ రాలకు ముఖ్యఅతిథిగా తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి హాజరయ్యారు.

**సామాజిక కార్యక్రమాలు బియ్యపుకే సాధ్యం:** శ్రీకాళహస్తిలో జరిగే మహాశివ రాత్రి బ్రహ్మో త్సవాల్లో సుమారు 26 సంవత్సరాలు అధికారంలో ఉన్నా లేకున్నా జగన్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నిర్వహించటం అభినంద నీయం అన్నారు. బంగారు ధరలు ఆకాశానికి అంటిన నేడు తాళిబొట్టు బంగారు గుండ్లుతో కూడిన మంగళ సూత్రాలను అందించటం ఆయన సేవా భావానికి నిదర్శనం అన్నారు. నిరుపేదల కుటుంబాల్లో మధుసూధనరెడ్డికి శాశ్వత స్థానం ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లా డుతూ 'అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని తాము సమాజానికి చేసే సేవలే మనఖాతాలో' శాశ్వతం అన్నారు.



బంగారు తాళిబొట్లు అందిస్తున్న తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి, మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనంరెడ్డి

తాను సుమారు పాతిక సంవత్సరాల ముందే జగన్‌ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం గౌరీ శంకరుల కల్యాణం

**(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆలయ ఇఓ బాపిరెడ్డి గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించారు. అందుకు చర్యలు తీసుకున్నారు. ప్రణాళికలు రచించుకున్నారు. విజయం సాధించారు. శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా బుధవారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు, మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్యధారణ సందర్భంగా వివాహం చేసుకోవటంఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గొలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. బుధవారం వేకువజామున జరిగిన కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు దాదాపుగా క ్ స ్ బ డ ్ లే ద ్ నే చె ప్పా లి . వి వా హ ాలం చేసుకున్న వారంతా రెవెన్యూశాఖ అధికారుల వద్ద ధృవీకరణ పత్రాలు తెచ్చుకున్నారు. దాంతో సమస్య కనబడలేదు. కై లా స నా ద ు ని కళ్యాణోత్సవం అంటే శ్రీకాళహస్తి చుట్టుపక్కల జనానికి ఎంతో సంబరం తమ ఇంటిలో వివాహ సంబరం ఉన్నట్లు భావి స్తారు. చుట్టుపక్కల గ్రామా ల నుంచి తండోపతండాలుగా భక్త జనం కళ్యాణోత్సవం రాత్రి కదలి వచ్చారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా భక్తజనుల సందడికనబడింది. స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు సంబరపడు తుంటారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసిన కైలాసనాథుని వధువుగా ముస్తాబు చేసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారిని వధువుగా కన్నుల మిరుమిట్లుగోల్పునట్లు, ఇట్టె ఆకట్టుకునే విధంగా శోభాయమానంగా ముస్తాబు చేసారు. పట్టణంలోని తేరువీదిలో గల వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారి వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మొదట పూజల్ని ఆలయ కార్యనిర్వహాణాధికారి డి.బాపి రెడ్డి దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ దంపతులు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ దంపతులు మొదటి పూజలు అందించి శ్రీకారం చుట్టారు. ముందు స్వామి వారిని పట్టణంలోని నెహ్రూవీధి వద్దకు చేర్చి తరువాత అమ్మవారి పురప్రదర్శన ప్రారంభమైంది. ముందు మేళ తాళాలు, మంగళవాయిద్యాలు కోలాటాలు గెరిగెనృత్యాలు, పంచవాయిద్యాలు, బుట్టబొమ్మల నాట్యాలు, మయూరాల ఆటలు, కీలుగుర్రాల, లంబాడ నృత్యాలు ఒక్కటేమిటే ప్రతి ఒక్కటీ ప్రత్యేకంగా కళ్యాణ మండపం వద్దకు సాగించారు. వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా, అంబారి వాహనంపై అశీనుడైప వరుడు శ్రీకాళ హస్తీశ్వరుడు, సింహవాహనంపై ఆశీనురాలైప వదువు జ్ఞాన ప్రసూనాంబ దేవిల ముస్తాబు చూడటానికి వేయి కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదేమో. నాటి రాజులు అందించిన ఏడు వారాల నగలతో అలంకార గురుకుల్ రాజేష్ స్వామి అమ్మవార్లను ముస్తాబు చేయగా రాజసంగా కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు.



అమ్మవారి మాంగల్యం చూపుతున్న పూజారి

## మహారాష్ట్రలో ఐదుశాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు ముస్లింలకు ఫడ్నవీస్ సర్కారు రంజాన్ కానుక

**ముంబయి, ఫిబ్రవరి 18:** రంజాన్ ప్రారంభ వేళ మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవిస్ సర్కార్ భారీ షాకిచ్చింది. ముస్లిం రిజర్వేషన్లకు ముగింపు పలికింది. ముస్లింలకు కేటాయించే 5 శాతం కోటాను పూర్తిగా రద్దు చేసింది. పాత సర్క్యులర్లు, ఆదేశాలన్నింటినీ రద్దు చేసింది. విద్యలో ముస్లిం సమాజానికి 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోంది. ఈ రిజర్వేషన్ ఆర్డినెన్స్ 2014 నుంచి అమలులోకి వచ్చింది. కానీ చట్టం లేకపోవడం, కోర్టు స్టేలు కారణంగా సంవత్సరాలుగా అనిశ్చితిలో కొనసాగింది. ఈ క్రమంలో దానిని పూర్తిగా అధికారికంగా ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు ముస్లిం విద్యార్థులకు కళాశాలల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావు. అలాగే కుల ధృవీకరణ పత్రాలు కూడా జారీ కావు. ప్రభుత్వ నిర్ణయంపై ఆలిండియా మజ్లిస్ ఇత్తేహదుల్ ముస్లమీన్ ఎంపీ ఇంతియాజ్ జలీల్ తీవ్రంగా స్పందించారు. రంజాన్ కానుకగా ప్రభుత్వం ముస్లింలకు 5 శాతం విద్యా రిజర్వేషన్లను రద్దు చేసింది. ముస్లింలలో అత్యధిక డ్రాపౌట్ రేటు ఉందని హైకోర్టు అంగీకరించింది. అయినప్పటికీ మన అబ్బాయిలు, అమ్మాయిలు డ్రాప్ అవుట్ చేయవద్దని మేము చెబుతాము. చదువుకుంటే భారతదేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ నాయకురాలు, ప్రొఫెసర్ వర్ష ఏక్‌నాథ్ గైక్వాడ్ మండిపడ్డారు. ఇది ముస్లిం సమాజానికి పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల హక్కులను ఎందుకు తొలగిస్తోందని ఆమె ప్రశ్నించారు. ఇక మైనారిటీ వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ మిలింద్ షెనాయ్ కూడా బదిలీ అయ్యారు.

జనవరి 28ఫిబ్రవరి 2, 2026 మధ్య రికార్డు సమయంలో 75కి పైగా విద్యాసంస్థలకు మైనారిటీ హోదా మంజూరు చేయబడిందని ఆరోపిస్తూ ఈ చర్య తీసుకున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణం తర్వాత అనేక ఫైళ్లలో డిజిటల్ సంతకాలు నమోదు చేయబడ్డాయనే అనుమానాలు కూడా తలెత్తాయి. రాష్ట్ర సంతాప కాలంలో ఈ వేగవంతమైన ఆమోదాలు ఎలా జరిగాయనే దానిపై ప్రశ్నలు తలెత్తాయి. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మొత్తం 75 అనుమతులను నిలిపివేసి ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా ద్వాదశి ప్రదక్షిణలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో రాత్రి 7 గంటలకు ద్వాదశి ప్రదక్షిణలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు, ఆలయ ఈవో రామచంద్ర సీనా నాయక్ దంపతులు పాలకమండలి సభ్యులు శ్రీ ఆవారు శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి, శ్రీమతి సరోజిని పద్మశేఖర్, మరియు శ్రీమతి సరిత తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ ఈ సేవ మూడు రోజుల పాటు ఏకాంత సేవగా అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సింగపూర్ నివాసులైన శ్రీ విపిన్ కుమార్ మరియు వారి ధర్మపత్ని శ్రీమతి ప్రవీణ్ కుమారి గారు ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి నిత్య అన్నదాన పథకం కోసం రూ.1లక్ష, గుంటూరు జిల్లా, ఈస్ట్ అమరావతి రోడ్డు , గోరంట్లకు చెందిన మేడి కొండూరు కృష్ణమూర్తి, ఉమామహేశ్వరి దంపతులు శ్రీ అమ్మవారి అన్న ప్రసాదం నిమిత్తం రూ.1,00,001ల విరాళాన్ని అప్పగించారు. ఈనెల 21వ తేదీ (శనివారం) నిర్వహించనున్నారు. ఉదయం 8:00 గంటలకు మల్లికార్జున మహామండపం 6వ అంతస్తులో లెక్కింపు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ పౌర్ణమి రోజున అనగా ది.03.03.2026, మంగళవారం మధ్యాహ్నం కేతుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణము సందర్భముగా దేవస్థాన వైదిక కమిటీ వారి సూచనల మేరకు ఆగమ శాస్త్ర ప్రకారము ఉదయం గం. 10గంటలకు శ్రీ అమ్మవారి ప్రధానాలయం, ఇతర ఉపాలయముల కవాట బంధనము చేస్తామని, తిరిగి ది.04.03.2026, బుధవారము తెల్లవారుఝామున గం.03-00 ని.లకు శ్రీ అమ్మవారి ప్రధానాలయము మరియు ఉప ఆలయముల కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు నిర్వహించిన అనంతరం అర్చన, మహానివేదన, హారతి నిర్వర్తింప చేసిన తదుపరి ఉదయం గం. 08గం.లకు భక్తులకు దర్శనము కల్పించబడునని తెలియజేయడమైనది.



ద్వాదశి ప్రదక్షిణలు

# తిరుమల సమాచారం

## 28న జరగాల్సిన టిటిడి బోర్డు సమావేశం మళ్లీ వాయిదా

**తిరుమల,పిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బోర్డు సమావేశంలో ఇప్పటికే రెండు దఫాలు వాయిదాపడింది. సాధారణంగా పిబ్రవరి/మార్చిలో జరిగే టిటిడి బోర్డు సమావేశం వార్షిక బడ్జెట్‌కు సంబంధించి ప్రతిపాదనలు, ఆమోదంతోబాటు పలు కీలక నిర్ణయాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరుపై చర్చించడం జరుగుతుంది. ఈనెల 3వతేదీ టిటిడి బోర్డు సమావేశం జరగాల్సి ఉండగా టిటిడి ఇఒ అనిల కుమార్‌సింఘాల్ బదలీతో వాయిదాపడింది. మళ్ళీ 23న జరిగేలా అజెండా రూపొందించారు. అయితే కొన్ని అనివార్యకారణాలతో చివరకు 28వతేదీకి మార్పుచేశారు. మరీ 2026-27 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు ఉంటాయా, ఉద్యోగాల భర్తీ, టెండరుప్రక్రియ వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.



## శుభలేఖ పంపితే నవవధూవరులకు శ్రీవారి ఆశీర్వాదం అక్షింతలు

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నిత్యకల్యాణచక్రవర్తిగా విరాజిల్లుతున్నాడు. అలాగే తనను నమ్మిన భక్తకుటుంబంలో నూతనంగా పెళ్ళి చేసుకునే పెళ్ళికుమార్తె, పెళ్ళికుమారుడికి శ్రీవారి దీవెనలతోఅక్షింతలు, కుంకుమ, కంకణం, శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి ఫోటోలతో కూడిన ఆశీర్వచనం పత్రిక "కల్యాణ సంస్కృతి"పుస్తకం టిటిడి అందిస్తోంది. ప్రతి ఏడాది శుభలేఖ పంపిన లక్షకుపైగా వధూవరులకు శ్రీవారి దీవెనలతో కల్యాణం జరుగుతోంది. నూతన వధూవరులు కోటి ఆశలతో కొత్తజీవితాన్ని ప్రారంభిస్తారు. శ్రీవారి దివ్యఆశీస్సులకు పూర్తిచిరునామాతో శుభలేఖను టిటిడికి పంపాలి. వధూవరుల కల్యాణంలో మొదటి ఘట్టంగా కంకణధారణచేస్తారు. ఉపద్రవాల నుండి రక్షించే రక్షాబంధనమైన కంకణాలను వరుడి కుడిచేతికి, వధువు ఎడమచేతికి ధరింపజేస్తారు. ఇందుకోసం పద్మావతిఅమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు కోరుతూ కుంకుమ, కంకణధారణకు కంకణం పంపుతారు. వివాహంలో భాగంగా చివరగా తలంబ్రాలు పోసే ఆచారం. నవదంపతులకు సకల మంగళాలు కలగాలిన, సత్కర్మలు పెంపొందాలని దాంపత్యం ఫలప్రదం కావాలని, బార్యాభర్తలు పరస్పరం ప్రీతిపాత్రులు కావాలని, సిరిసంపదలు కలగాలని టిటిడి కోరుతూ శ్రీవారి ఆశీస్సులతో తలంబ్రాలు పంపుతుంది. తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనంలో శుద్ధప్రతివిభాగం(తపాల విభాగం)సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ ప్రతి సంవత్సరం లక్షకుపైగా నూతన జంటలకు శ్రీవారి ఆశీస్సులందిస్తున్నారు. శ్రీవారి ఆశీస్సులు పొందదలచిన నూతన వధూవరులు తమ పూర్తి చిరునామాతో "కార్యనిర్వహణాధికారి, టిటిడి పరిపాలన భవనం, కెటిరోడ్డు, తిరుపతి–517501"పేరున వివాహపత్రికను పంపాలి, మరిన్ని వివరాలకు టిటిడి కాల్‌సెంటర్ 155257 నంబర్‌కు సంప్రదించాలి.



## దేవునికి పాపం తలపెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

### - లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యత అద్భుతం :బిజెపి ఎంపి లక్ష్మణ్

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నైవేద్యాలు, లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి పాపంలో తప్పుచేసిన వారిని శిక్షించాలని బిజెపి ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం, గత బోర్డు అక్రమాలు, అవినీతికి పాల్పడిందని తేలిందన్నారు. తప్పుచేసిన వారిని వదలిపెట్టరని ఘాటుగా స్పందించారు. ప్రస్తుతం తిరుమల లడ్డూల, అన్నప్రసాదాల నాణ్యత రుచి అద్భుతంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీవారి దర్శనార్థం సామాన్యభక్తులకు మంచి దర్శన సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. టిటిడి బోర్డు, అధికారులు భక్తులసేవలో తరిస్తూ మంచి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన బిజెపి ఎంపి లక్ష్మణ్‌కు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న లక్ష్మణ్‌కుటుంబం శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రద్దీ ఎక్కువున్న ప్రాంతాల్లో భవిష్యత్తులో అదనపు కౌంటర్లు

### - తిరుమలలో పాద రక్షల ట్రాకింగ్ వ్యవస్థకు విశేష స్పందన







**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అదనపు కౌంటర్లు ఏర్పాటుచేయడం జరుగుతుందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టిటిడి అమలు చేస్తున్న క్యూఆర్ కోడ్ ఆధారిత పాద రక్షల ట్రాకింగ్, మేనేజ్‌మెంట్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ విశేష ఫలితాలను అందిస్తోందన్నారు. ఈ నూతన విధానంపై భక్తుల నుండి స్పందన రావడంతో త్వరలో మరిన్ని ప్రాంతాలకు సేవలు విస్తరించనున్నామన్నారు. ఆధునిక సాంకేతికతతో అమలులోకి వచ్చిన ఈ విధానం ద్వారా భక్తులు తమ పాద రక్షలను సులభంగా డిపాజిట్ చేసి, తిరిగి వేగంగా పొందగలుగుతున్నారు. 2025 సెప్టెంబర్‌లో అమలులోకి వచ్చిన ఈ పాదరక్షలు భద్రపరిచే నూతన కౌంటర్లకు ఈనెల ఫిబ్రవరి 15 వరకు మొత్తం 8,45,816 పాద రక్షల డిపాజిట్–డెలివరీ లావాదేవీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. భక్తుల నుంచి స్వీకరించిన 4,24,047 పాద రక్షల్లో, 4,21,769 పాద రక్షలను సురక్షి తంగా తిరిగి అందజేయడం జరిగింది. దాదాపు అన్ని కేంద్రాల్లో పాద రక్షల తిరిగి పొందే శాతం అత్యంత అధికంగా నమోదు కావడం ఈ వ్యవస్థ సమర్థతను ప్రతిబింబిస్తోంది. ఏటీజీహెచ్ కేంద్రంలో మొత్తం 44,714 పాద రక్షలు సేకరించగా, వాటిలో 44,340 పాద రక్షలు భక్తులకు పంపిణీ చేయబడ్డాయి. కృష్ణ తేజ సర్కిల్ కేంద్రంలో 56,019 పాద రక్షలు సేకరించగా, 55,428 పాద రక్షలు పంపిణీ అయ్యాయి. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో 55,238 పాద రక్షలు సేకరించబడగా, 54,928 పాద రక్షలు భక్తులకు అందించబడ్డాయి. పీఏసీ5 కేంద్రంలో అత్యధికంగా 1,38,270 పాద రక్షలు సేకరించగా, వాటిలో 1,37,904 పాద రక్షలు పంపిణీ చేయబడ్డాయి. అదే విధంగా రామ్ భగీచ విశ్రాంతి గృహం కేంద్రంలో 76,556 పాద రక్షలు సేకరించగా, 76,071 పాద రక్షలు పంపిణీ అయ్యాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కేంద్రంలో 53,250 పాద రక్షలు సేకరించబడగా, 53,098 పాద రక్షలు పంపిణీ చేయబడ్డాయి. ప్రత్యేకించి రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ విధానం భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఫిబ్రవరి 1 నుండి 15వ తేదీ వరకు కేవలం 15 రోజుల్లోనే 1,35,314 పాద రక్షల లావాదేవీలు జరగడం ద్వారా రద్దీ సమయాల్లోనూ ఈ వ్యవస్థ ఎంతో వేగంగా, క్రమబద్ధంగా పనిచేస్తోందో స్పష్టమవుతోందన్నారు. గతంలో తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో పాద రక్షలు అస్తవ్యస్థంగా పడి ఉండటం, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన టీటీడీ అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆ సమస్యలకు పరిష్కారంగా ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విధానానికి శ్రీకారం చుట్టారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ ఆధ్వర్యంలో పాద రక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమబద్ధత పెరగడంతో భక్తులకు కలిగే ఇబ్బందులు గణనీయంగా తగ్గాయి.



# సముద్ర వారసత్వం కలిగిన దేశం.. 'భారత్'

## దేశ సముద్ర శక్తి మరింత బలోపేతం కావాలి -ఐఎఫ్ఆర్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

భారతదేశం సముద్ర వారసత్వం కలిగిన దేశమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. బుధవారం ఆర్కే బీచ్ లో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ వీక్షించిన అనంతరం ఆమె ప్రసంగించారు. గవర్నర్, ముఖ్యమంత్రి, నౌకాదళ అధిపతి, రక్షణ దళాల ప్రతినిధులు, విదేశీ అతిథులు, నావిక సోదరులతో విశాఖ అనే సముద్రతీర మహానగరంలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో పాల్గొనడం అపారమైన గర్వాన్ని, ఆనందాన్నీ కలిగిస్తోందన్నారు. శతాబ్దాలుగా మన సముద్ర మార్గాలు వాణిజ్యానికి, సంస్కృతికి, భద్రతకు ప్రధాన ఆధారంగా నిలిచాయన్నారు. నేడు మన ముందున్న ఈ విశాల నౌకాదళ విన్యాసం భారత నౌకాదళ శక్తి, సాంకేతిక నైపుణ్యం, క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. భారత నౌకాదళం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటమే కాకుండా, సముద్ర మార్గాల భద్రత, 8వ పేజీలో

# సాగరతీరంలో..
# అదరహో.. నౌకల పండగ



## ఆర్కే బీచ్‌కు తరలివచ్చిన ప్రజలు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సాగరతీరంలో నౌకాదళ విన్యాసాలు అదిరాయి. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)లో భాగంగా విశాఖ ఆర్కే బీచ్‌లో బుధవారం నిర్వహించిన నావికాదళ సిబ్బంది చేపట్టిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. హెలికాప్టర్లు జాతీయ పతాకాన్ని, నౌకాదళం పతకాలను రెపరెపలాడిస్తూ ముందుకు సాగాయి. ఆ తరువాత చేతక్ హెలికాప్టర్లు, వాటి వెనుక జెట్ స్పీడ్‌తో మిగ్ 29కే యుద్ధ విమానాలు దూసుకువె ళ్లాయి. అనంతరం డార్నియర్, మిగ్ కే యుద్ధ విమానాలు, నిఘా విమానం పీ8ఐ, కమోవ్ హెలికాప్టర్లు, ఐదు ఫైటర్ జెట్స్ వరుసగా కనువిందు చేశాయి. ముఖ్యంగా డే ఏట్ సీలో పలు దేశాలకు చెందిన నేవీ సిబ్బంది పాల్గొన్నారు. తీరంలో యుద్ధ ట్యాంకులు శత్రుమూకలపై దాడి చేసే విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపించాయి. ఆ తరువాత ఆరు చేతక్ హెలికాప్టర్లు, రెండు ఏఎల్‌హెచ్ హెలికాప్టర్లు ఒకేచోట ఉం డగా కమోండోలు వాటి నుంచి తాళ్ల సాయంతో సముద్రం లోని బోటులోకి దిగి శత్రు స్థావరాలను పేల్చి వేసి, తిరిగి పైకి చేరుకున్న తీరు సందర్శకులను ఆశ్చర్యచకితులను చేసింది. అనంతరం వివిధ దేశాలకు చెందిన నేవీ సిబ్బంది, ఎన్‌సీసీ విద్యార్థులు, ఇతర విభాగాలకు చెందినవారు సిటీ పరేడ్ పాల్గొన్నారు. విన్యాసాల ముగింపు అనంతరం ప్రత్యేకంగా నిర్వహించిన లేజర్ షో అదుర్స్ అనిపించింది. సముద్రంలో ఉన్న ఒక షిప్‌పైనుంచి ప్రత్యేకంగా ఈ షోను నిర్వహించారు. సుమారు 15 నిమిషాలపాటు సాగిన లేజర్ షోతో తీరం సరికొత్త శోభను సంతరించుకుంది.

# ఐఎఫ్ఆర్‌లో యుద్ధ నౌకలు పరేడ్





విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

విశాఖ సాగర తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)లో బుధవారం ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. నావికాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నౌకాదళం నకు చెందిన 45 నౌకలు, కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఈ ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి. ఈ మహత్తర కార్యక్రమంలో దేశీయంగా 70కిపైగా యుద్ధనౌకలు, సబ్మెరైన్లు, కోస్ట్ గార్డు నౌకలు పాల్గొన్నాయి. రాష్ట్రపతి కోసం తూర్పు నౌకాదళం ప్రత్యేకంగా ఐఎనఎస్ సుమేధ యుద్ధనౌకను సుందరంగా అలంకరించింది. ఈ నౌక నుంచే ఆమె సమీక్ష నిర్వహిస్తున్నారు. సముద్ర మధ్య లో అద్భుత క్రమబద్ధతతో నిలిచే యుద్ధనౌకల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. ఆపరేషన్ సిందూర్లో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమాన వాహక నౌక ఐఎనఎస్ విక్రాంత్ ఈ సమీక్షలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా, నగరాల పేర్లతో నామకరణం చేసిన ఐఎన్ఎస్ చెన్నై, ఐఎన్ఎస్‌విశాఖ, ఐఎన్ఎస్‌ముంబై, ఐఎన్ఎస్ మైసూర్ నౌకలు కూడా పాల్గొన్నాయి.



# విశాఖలో డ్రోన్ల ఎగురవేతపై నిషేధం

## 20వరకు నో ఫ్లయింగ్ జోన్ అమలు చేస్తున్నట్లు ప్రకటించిన పోలీసులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విశాఖ మహా నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఐఎఫ్ఆర్, మిలాన్, ఐయాన్స్..కాన్ క్లేవ్ అఫ్ చీఫ్స్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ వరకు పోలీసులు పలు ఆంక్షలు 8వ పేజీలో

# ఐఎఫ్ఆర్‌లో అనకాపల్లి వాసికి అరుదైన గౌరవం

## హైడ్రోగ్రాఫిక్ సర్వే చేపట్టిన 'ఐ ఎన్ ఎస్ సంధాయిక్' - రాష్ట్రపతి ఎదుట నౌకను ప్రదర్శించిన కెప్టెన్ ధీరజ్



అనకాపల్లి ఫిబ్రవరి 18 ( ప్రభాతవార్త)

ప్రస్తుతం విశాఖ నగరంలో సముద్ర తీరాన జరుగుతున్న ఐ జి ఎఫ్ ఆర్ లో అనకాపల్లి వాసికి అరుదైన గౌరవం దక్కింది.భారత నౌకాదళానికి చెందిన మొదటి స్వదేశీ సర్వే వెసెల్ (లార్జ్)" ఐ ఎన్ ఎస్ సందాయిక్' విస్తృత హైడ్రోగ్రాఫిక్ సర్వేను పూర్తి చేసింది ఫలితంగా, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ - 2026 కోసం విశాఖపట్నం హార్బర్‌కు సంబంధిం చిన నవీకృత నావిగేషనల్ చార్ట్ విడుదలైంది, ఇది సురక్షిత అంకరింగ్, సముద్ర లోతులు , సముద్రపు అడుగుభాగం లక్షణాలపై కీలక సమాచారాన్ని అందిస్తుంది. ఈ ఓడకు అనకాపల్లి జిల్లాకు చెందిన కెప్టెన్ నట్టువ ధీరజ్ కమాండింగ్ అధికారిగా వ్యవహరించడం విశేషం. కెప్టెన్ ధీరజ్ అనకాపల్లి లోని సర్వేపల్లి కాలేజీ, దాడి వీరునాయుడు కాలేజీ, ఏ ఎం ఏ ఎల్ కాలేజీలో విద్యాభ్యాసం చేశారు. ఆయన ఎన్‌సీసీ 'సి' సర్టిఫికెట్ హోల్డర్ . 1996లో డిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. 1995లో ఆల్ ఇండియా నాటికల్ క్యాంప్‌లో కాంస్య పతకం సాధించి, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి సత్కారం పొందారు. ఆయన జూలై 1998లో భారత నౌకాదళంలో అధికారిగా చేరి, హైడ్రోగ్రఫీ నిపుణుడిగా సేవలందిస్తున్నారు. 2015-16లో అంటార్కిటిక లో జరిగిన 35వ భారత శాస్త్రీయ యాత్రలో డిప్యూటీ లీడర్‌గా కీలక పాత్ర పోషిం చారు. కెప్టెన్ ధీరజ్ కమాండింగ్ ఆఫీసర్‌గా ప్రస్తు తం జరుగుతున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భార త రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో తను నౌకా ధిపతిగా వ్యవహరిస్తూ నౌక ఐఎన్ఎస్ సందాయక్‌ను ప్రదర్శించడం విశేషం.

# ఏయులో రచ్చ

**ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ సంఘాల మధ్య విభేదాలు -ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడడంతో బందుకు పిలుపునిచ్చిన ఎస్ఎఫ్ఐ -బందు విరమించాలని సూచించిన ఏయూ అధికారులు -అధికారుల సూచనలమేరా చర్చలకు హాజరుకావడానికి వస్తున్న సమయంలో ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ తోపులాట -దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి - ప్రజా సంఘాలు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఏయూ కాంపౌండ్ లోకి ఫిబ్రవరి 17న సాయంత్రం బయట నుండి వచ్చిన ఆర్.ఎస్.ఎస సంఘ విద్యార్థులు ఆంధ్రాయూనివర్శిటీ విద్యార్థులపై కర్రలతో తీవ్ర దాడి చేయడాన్ని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు నాగరాజు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె అత్యుతరావు,8వ పేజీలో

# విశాఖచరిత్రలో నిలిచిపోయే ఘట్టం .. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ..

## విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్.



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విశాఖపట్నంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ నగర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని విశాఖపట్నం పార్ల మెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు. దేశ సముద్ర శక్తి, వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ విశిష్ట వేడుక మన అందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. భారత సాయుధ దళాల సర్వసైన్యాధికారిణి హోదాలో గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రభపది ముర్మూ నిర్వహించిన నౌకాదళ సమీక్ష కార్యక్రమంలో ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రెసిడెన్షియల్ యాచ్ ఐ.ఎన్.ఎస సుమేధ పై నుంచి సముద్రంలో సమీకృతమైన నౌకాదళాలను సమీక్షించిన ఘట్టాన్ని ఆయన స్వయంగా వీక్షించారు. ఈ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భారత నౌకాదళంతో పాటు 71 దేశాలకు చెందిన యుద్ధ నౌకలు, సబ్‌మరైన్లు, కోస్ట్ గార్డ్ నౌకలు పాల్గొని గౌరవ వందనం సమర్పించాయి. ప్రపంచ దేశాలతో మైత్రి, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేస్తూనే, స్వదేశీ పరిజ్ఞానంతో అధునాతన రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటున్న భారతదేశం తన ప్రత్యేకతను ప్రపంచానికి చాటుతోందని శ్రీభరత్ తెలిపారు. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భాగంగా ఐ.ఎన్.ఎస సుమిత్ర నౌకను అధిరోహించిన ఎంపీ శ్రీభరత్, నౌకలోని అతిథి పుస్తకంలో సంతకం చేశారు. భారత నౌకాదళ సిబ్బందితో పరస్పరం మాట్లాడి వారి సేవా స్ఫూర్తిని అభినందించారు. అదేవిధంగా దేశానికి గర్వకారణమైన విమాన వాహక నౌక ఐ.ఎన్.ఎస విక్రాంత్ ను సందర్శించిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా స్పందిస్తూ, స్వదేశీ సాంకేతికతతో 8వ పేజీలో

## హలో రాకీ.. హౌ ఆర్ యూ..?

### కేంద్ర మంత్రితో కరచాలనం చేసుకున్న పోలీస్ జాగిలం



విశాఖపట్నం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విశాఖపట్నం ఎయిర్పోర్ట్ లో ఆసక్తికర దృశ్యం చోటు చేసుకుంది. ఉదయం నుండి సుడిగాలి పర్యటనలు చేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. విశాఖ లో ఫ్లీట్ రివ్యూ కార్యక్రమాన్ని ముగించుకుని ఢిల్లీ పయనం అయ్యారు. ఇదే సంధర్భంలో విశాఖ విమానాశ్రయం కు చేరుకున్నారు. వి.ఐ.పి లాంజ్ నుండి బయటకు వస్తున్న సమయంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసు జాగిలం రాకీ.. రామ్మోహన్ నాయుడు కంట పడింది. స్వతహాగా పెంపుడు జంతువులు, సాధు జంతువులు అంటే అమితమైన ప్రేమ కలిగిన రామ్మోహన్ నాయుడు.. రాకీ ను చూడగానే దగ్గరికి చేరిపోయారు. రాకీ ను మచ్చిక చేసుకుని కరచాలనం చేసుకున్నారు. ఈ సంధర్భంగా అక్కడున్నవారితో పోలీసు జాగిలాల ప్రత్యేకతను వివరించారు. ఈ రోజు దేశంలో అనేక విమానాశ్రయాలలో భద్రత విషయంలో పోలీసు జాగిలాల పాత్ర ప్రత్యేకమైనదనీ అన్నారు. విశ్వాసం, విధేయతకు అవి కట్టుబడి ఉంటాయని తెలిపారు. కాగా పెంపుడు జంతువులు, సాధు జంతువులపై అమితమైన ప్రేమ కలిగిన రామ్మోహన్ నాయుడు.. శ్రీకాకుళం లోని తన ఇంట్లో గోశాల నిర్వహిస్తూ ఉండగా.. శ్రీకాకుళం, డిల్లీ ఇళ్లలో సైతం నాలుగు జాగిలాలను పెంచుతున్నారు.

## సముద్ర వారసత్వం కలిగిన దేశం.. 'భారత్'

7వ పేజీ తరువాయి ..

మానవతా సహాయ కార్యక్రమాలు, విపత్తు సహాయక చర్యల్లోనూ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. "సురక్షిత సముద్రం- సమృద్ధి భారత్" అనే లక్ష్యంతో నౌకాదళం నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. ఈ ఫ్లీట్ రివ్యూ కేవలం శక్తి ప్రదర్శన మాత్రమే కాదని, ఇది అంతర్జాతీయ స్నేహబంధాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. వివిధ దేశాల నౌకాదళాల పాల్గొనడం ద్వారా "వసుధైవ కుటుంబకం" అనే భారతీయ తత్వాన్ని ఆచరణలో చూపిస్తున్నాం.. అని ఆనందం వ్యక్తం చేశారు. సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధం, సముద్ర దోపిడీ నియంత్రణ వంటి అంశాలలో అంతర్జాతీయ సహకారం అత్యవసరమని ఆమె స్పష్టం చేశారు. విశాఖ వంటి తీరప్రాంతాల్లో పెరుగుతున్న విద్యార్థులకు, భారత నౌకాదళం స్ఫూర్తిదాయకమన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం.. ఇవే మన నావికుల విశేష లక్షణాలని తెలిపారు. ఈ సందర్భంగా దేశ సేవలో అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి నౌకాదళ సిబ్బందికి రాష్ట్రపతి హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. భారత దేశ సముద్ర శక్తి మరింత బలోపేతం కావాలని, ప్రపంచ శాంతి, భద్రత, సహకారం కోసం దేశం ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.

## విశాఖలో డ్రోన్ల ఎగురవేతపై నిషేధం

7వ పేజీ తరువాయి ..

విధించారు. విశాఖ పోలీస్ శాఖ పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు నగరంలో డ్రోన్ కెమెరాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ బుధవారం నుంచి 20వ తేదీ వరకు నగరంలోని బీచ్‌రోడ్డు పరిధిలోని కానీ, శివారు ప్రాంతాల్లో కానీ డ్రోన్ కెమెరాలు వినియోగించరాదంటూ పోలీసులు హెచ్చరించారు. టెంపరరీ రెడ్ జోన్ నగరంలోని ఐఎన్ఎస్ డేగా నుంచి బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ రోడ్డు వరకూ సుమారు ఐదు కి.మీ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రోన్ కెమెరాలు వినియోగించకూడదంటూ పోలీసులు ఆంక్షలు విధించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవంటూ విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## విశాఖచరిత్రలో నిలిచిపోయే ఘట్టం ..

7వ పేజీ తరువాయి ..

నిర్మితమైన విక్రాంత్ దేశ రక్షణ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. యువతకు ఇది గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. విశాఖపట్నం నగరం అంతర్జాతీయ వేదికగా మారిన ఈ చారిత్రాత్మక రోజు ఎప్పటికీ గుర్తుండిపోతుందని, దేశ భద్రతలో నౌకాదళ పాత్రను ప్రపంచానికి తెలియజేసే గర్వకారణ సందర్భంగా ఈ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ నిలిచిపోతుందని ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు.

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విశాఖ పర్యటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం విశాఖపట్నంలో పర్యటించనున్నారు. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నౌకాదళ విన్యాసాల కార్యక్రమం "మిలాన్--2026" ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి నౌకాదళ ఉన్నతాధికారులతో సమావేశమై కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం నౌకాదళ స్థావరంలోని సముద్రిక ఆడిటోరియంలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై దేశీయ, విదేశీ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పర్యటన అనంతరం అదే రోజు ఆయన ఢిల్లీకి తిరిగి పయనం అవుతారు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనంగా వీడ్కోలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ -2026 (ఐఎఫ్ఆర్) పాల్గొన్న అనంతరం బుధవారం నేవల్ ఎయిర్ స్టేషన్ లో రాష్ట్ర గవర్నర్ జా. అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, జిల్లా ఇన్ ఛార్జ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, తూర్పు నావికాదళం కమాండర్, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.







# ఏయులో రచ్చ

7వ పేజీ తరువాయి ..

ఎన్ఎఫ్ఐడబల్యూ జిల్లా అధ్యక్షురాలు కె వనజాక్షి, డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి జి రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం మన్మధరావు, ఎ పి ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎన్ అప్పన్న, ఇస్కఫ్ కార్యదర్శి కె సత్యాంజనేయ, ఐయిప్సో జిల్లా కార్యదర్శి రాం ప్రభు, ఎ పి మత్స్య కార్మిక సంఘంజిల్లా అధ్యక్షుడు వి నల్లయ్య, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షురాలు ఎం డి బేగం తదితరలు తీవ్రంగా ఖండించారు బుధవారం వి.సి వద్దకి చర్చలకు వెళ్తుతున్న విద్యార్థులపై పోలీసుల సమక్షంలోనే ఏబీవీపీ మరలా దాడికి పాల్పడినా మిన్నకుండి పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసాయి. ఈ అరాచకపు దాడులను ప్రతి యూనివర్శిటీ విద్యార్థి, అధ్యాపకులు, ఉద్యోగులు అందరూ ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. దాడికి పాల్పడి ఆర్.ఎస్.ఎస్ గ్యాంగ్ లను వెంటనే అరెస్ట్ చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని పోలీసులను డిమాండు చేసాయి. అలాగే వైస్ ఛాన్సలర్ ఈ మతోన్మాద ఆర్.ఎస్.ఎస్ శక్తులను క్యాంపస్లోకి జొరబడకుండా, విద్యార్థుల మధ్య మత ఘర్షణలు సృషించకుండా నిషేధించాలని సూచించాయి. గత నాలుగు రోజులుగా యూనివర్శిటీ విద్యార్థులు కానివారు కొంతమంది ఆర్.ఎస్.ఎస్ గూండాలు బయట నుండి వచ్చి బాస్కెట్బాల్ గ్రౌండ్లో కర్రలతో విన్యాసాలు చేస్తూ మత ఉద్రిక్తలుకు దారితీసే నినాదాలు ఇస్తున్నారు. కాషాయి జెండాలు పాతారని, బాస్కెట్బాల్ గ్రౌండ్లో తీవ్ర భయానక పరిస్థితులు సృష్టించారన్నారు. గ్రౌండ్లో మన యూనివర్శిటీ విద్యార్థులు రకరకాలు ఆటలు ఆడుకుంటుంటే వారి క్రీడలకు తీవ్ర ఆటంకాలు సృష్టిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడ్డారని, ఆటలు ఆడుకునే గ్రౌండ్లో మతక్రతువులు ప్రారంభించారన్నారు గూండాగిరి చర్యలకు పాల్పడ్డారని తెలిపింది. వారిపై చర్యలు తీసుకోవాలని 16వ తేదీన ఏయు వైస్ఛాన్సలర్కి విద్యార్థులు మెమోరాండం ఇచ్చినా వి సి పట్టించు కోకపోవడన్ని తప్పు బట్టాయి.ఈ కారణం చేతనే ఆర్.ఎస్.ఎస్ ఎవరొస్తారో రండిరా! అంటూ కర్రలతో వీరంగం సృష్టించారని పేర్కొన్నాయి. ఐక్యంగా ఉన్న విద్యార్థుల మధ్య మతఘర్షణలు ప్రేరేపించటానికి ఈ చర్యలకు పాల్పడ్డారని అగ్రహం వ్యక్తం చేసాయి. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఈ మతోన్మాధ శక్తుల ఎడల కఠినంగా ఉండకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించాయి. యూనివర్శిటీ ప్రశాంత । వాతావరణాన్ని కాపాడుకోవడం కోసం మతం, కులం, ప్రాంతం, జండర్, పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థులందరం ఐక్యంగా ఈమతోన్మాదశక్తులను తిప్పికొట్టాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చాయి.





# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

### ప్రత్యేక ప్రార్ధనలకు ముస్తాబైన మసీదులు

విశాఖపట్నం ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభం మైంది. బుధవారం సాయంత్రం రంజాన్ చాంద్ (నెల వంక) తో బుధవారం రాత్రి నుంచి ప్రత్యేక తరావి నమాజ్ లు ఆచరించారు.గురువారం వేకువ జామున నుంచి రంజాన్ సెహరి ఆచరించ నున్నారు.ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా లో వున్న అన్ని మసీదులు ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబయ్యాయి. నెలరోజులపాటు ఈ దీక్షలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాటిస్తారు. సమత, మమతల సమ్మిళితాన్ని చాటిచెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించడం ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. బుధవారం సాయంత్రం నెల వంక దర్శనంతో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను జరుపుకోనున్నారు.. ప్రపంచంలోని ముస్లింలు అతి పవిత్రంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ రంజాన్ వేడుక. నెలవంక దర్శనంతో దీక్షలు చేపట్టి తిరిగి నెలవంక దర్శనంతో దీక్షను విరమిస్తారు. నెలరోజుల ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం కావడంతో ఏడాదిలో ఈ నెలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ఒక రాత్రి వేయి నెలల కంటే శ్రేష్ఠమైనదిగా భావిస్తారు.



# భారత నౌకాదళం గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోంది



విశాఖపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026లో భారత రాష్ట్రపతి ,సాయుధ దళాల సర్వసైన్యాధిపతి ద్రౌపది ముర్ము తో కలసి పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ ఎస్ సుమేధా నౌకపై ప్రయాణిస్తూ రాష్ట్రపతితో పాటుగా గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠిలతో కలసి భారత నౌకాదళం మిత్ర దేశాల నౌకాదళాలకు చెందిన 72 ఆధునిక యుద్ధ నౌకలు, సబ్‌మరైన్లను సమీక్షించారు. యునైటెడ్ త్రూ ఆడియన్స్ అనే థీమ్‌తో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్

భారత్ సముద్ర శక్తి పెరుగుదలను, ప్రపంచ దేశాలతో బలపడుతున్న భాగస్వామ్యాలను ప్రతిబింబించింది అని చెప్పారు. ఈ సందర్భంగా స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ పాల్గొనడం గర్వకారణమని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన ఈ నౌక రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతీకగా నిలిచిందనీ అన్నారు. అంతర్జాతీయ నావికాదళాల భాగస్వామ్యం ఇండో-పసిఫిక్ అంతటా సముద్ర భద్రత, సహకారం పట్ల సమిష్టి సంకల్పాన్ని తాజా కార్యక్రమం ప్రదర్శించిందనీ రామ్మోహన్ నాయుడు అన్నారు. భారత నౌకాదళం గ్లోబల్ స్థాయిలో ఎదుగుతొందని.. అందుకు తాజా కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు.






CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NAMMI RAMESH KRISHNA YADAV S/O NAMMI RAJASEKHAR previously called M RAMESH KRISHNA YADAV R/O 61-6-11/1, VENKANNAPALEM, MALKAPURAM, VIZAG now changed my name from M RAMESH KRISHNA YADAV to NAMMI RAMESH KRISHNA YADAV. Henceforth I will be called as NAMMI RAMESH KRISHNA YADAV for all purposes. (Ro.No.43805)

★ I, GEDDAM SUNITHA W/O GEDDAM RAJESH, previously called MUDAKALA SUNITHA R/O 23-63-13/6, BHASKAR RESIDENCY, DAYAL NAGAR, PEDAGANTYADA, VIZAG now changed my name from MUDAKALA SUNITHA to GEDDAM SUNITHA. Henceforth I will be called as GEDDAM SUNITHA for all purposes. (Ro.No. 43813)

FOR SALE

★ గజపతి నగరం 100 చ.గజాల భూమి - - ఫ్రూట్ ప్రాఫిట్ షేరింగ్‌తో 80 నెలల పాటు ప్రతి నెల ₹ 5,000 ఆదాయం సంపాదించండి. 6304674818. (Ro.No.42745)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు నగర మేయర్ ఘన స్వాగతం



విశాఖపట్నం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖ వేదికగా నిర్వహించే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కోసం విశాఖపట్నం చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు విశాఖ పట్నం ఐఎన్ఎస్ డేగాలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో కలిసి మంగళవారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్చాన్ని అందించారు.

# ట్రాఫిక్ పోలీసులకు 30 బారికేడ్లు..మెడికవర్ హాస్పిటల్స్ సాయం

ఆరిలోవ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త




నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ), మిలాన్-2026 ట్రాఫిక్ నిబంధ నలకు సహకరిస్తూ నగర ట్రాఫిక్ పోలీసులకు 30 ట్రాఫిక్ బారికేడ్లు (స్టాపర్లు) అందజేశారు. ఈ సందర్భం గా 3 టౌన్ ట్రాఫిక్ సీఐ అమ్మి నాయుడు మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బందిని అభినందిస్తూ, ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం, భద్రత కోసం మెడికవర్ హాస్పిటల్స్ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



# మధురవాడలో యువకుడి ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

నగరంలోని మధురవాడ ప్రాంతంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీలో ఈ సంఘటన చోటుచేసుకుంది. బ్లాక్ నంబర్ 88లో నివసిస్తున్న పీల శివ (19) బుధవారం తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు దారితీసిన కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసి పీఎం పాలెం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రుషికొండలో 'పార్కింగ్' పేరిట దోపిడి?

**- ప్రభుత్వ నియంత్రణలోనా... ప్రైవేటు చేతుల్లోనా? - పర్యాటకుల నుంచి రసీదు లేకుండా వసూళ్లు - శివరాత్రి రద్దీని సొమ్ము చేసుకున్నదెవరు..? - ప్రైవేటు స్థలాల్లో అనధికారిక పార్కింగ్ - అధికారుల నిర్లక్ష్యంపై సందేహాలు - ఏపీటీడీసీ పర్యవేక్షణపై ప్రశ్నలు..!**

(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త)



ప్రముఖ పర్యాటక కేంద్రమైన రుషికొండ బీచ్ వద్ద అనధికారిక పార్కింగ్ వసూళ్లు జరుగుతున్నా యన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. బీచ్ పరిసరాల్లో కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ వ్యక్తిగత స్థలాలను పార్కింగ్ స్థలాలుగా మార్చి పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చిన సందర్శకుల నుంచి రుసుములు వసూలు చేసి రసీదులు ఇవ్వలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**ప్రైవేటు స్థలాల్లో పార్కింగ్ పేరిట వసూళ్లు**

బీచ్ సమీపంలోని కొన్ని ఖాళీ స్థలాలను పార్కింగ్‌గా ఉపయోగించి వాహనదారుల నుంచి నగదు తీసుకుంటున్నారని పర్యాటకులు చెబు తున్నారు. వసూలు చేసినప్పటికీ ఎటువంటి రసీదు ఇవ్వకపోవడం గమనార్హం. "ప్రభుత్వం పేరుతో డబ్బులు తీసుకుంటున్నారు. కానీ రసీదు ఇవ్వడం లేదు" అని పలువురు వాపోయారు.

**బీచ్ నిర్వహణ ఎవరి చేతుల్లో?**

రుషికొండ బీచ్ నిర్వహణ ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో కొనసాగుతోంది. బీచ్ అభివృద్ధి, పార్కింగ్ వ్యవస్థ, వాణిజ్య సముదాయాల లైసెన్సులు, టెండర్లు తదితర అంశాలు సంస్థ పర్యవేక్షణలోనే ఉంటాయి. అధికారికంగా పార్కింగ్ సదుపాయాలు నేరుగా ఏపీటీడీసీ లేదా టెండర్ ద్వారా నియమిత కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహించబడాలి. వసూలు చేసే ప్రతి రుసుముకు రసీదు ఇవ్వడం తప్పనిసరి.

**అధికారిక రేట్లపై స్పష్టత అవసరం**

గత టెండర్ పత్రాల ప్రకారం రెండు చక్రాల వాహనాలకు సుమారు రూ.20, నాలుగు చక్రాల వాహనాలకు రూ.30--రూ.50 వరకు పార్కింగ్ రుసుములు ఉన్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న అధికారిక రేట్లపై స్పష్టమైన ప్రకటన వెలువడాల్సి ఉంది. పండుగల సమయంలో అధిక రుసుములు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**అధికారులకు తెలిసినా చర్యలేదా?**

రుషికొండ బీచ్‌లో అనధికార పార్కింగ్ వసూళ్లపై సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు సిబ్బంది ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వం స్పందించాలంటూ డిమాండ్**

రుషికొండ వంటి అంతర్జాతీయ ఖ్యాతి గల పర్యాటక కేంద్రంలో ఇలాంటి ఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనధికారిక పార్కింగ్ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పార్కింగ్ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పి ఎం జె జె బి వై పథకం ద్వారా లబ్దిదారునికి రెండు లక్షలు ఆర్థికభరోసా

పద్మనాభం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం మంజూరైన రెండు లక్షల రూపాయలను లబ్దిదారునికి బుధవారం పద్మనాభం గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ జె.రాముకుమార్ తమ కార్యాలయంలో అందజేశారు. మేనేజర్ అందించిన వివరాలు ప్రకారం కృష్ణాపురం గ్రామానికి చెందిన గాడు అప్పన్న ఇటీవల సహజమరణం పొందారు. అయితే అప్పన్న తమ బ్యాంకులో అకౌంట్ తెరిచినపుడు 436 రూపాయల పి ఎం జె జె బి వై పథకం ద్వారా భీమా కట్టారు. దీంతో మృతుడికి మంజూరైన రెండు లక్షల రూపాయలను భార్య గాడు లక్ష్మికి అందజేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె.గుణశేఖర్, ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. 1.49 కోట్లు

సింహాచలం ఫిబ్రవరి 18ప్రభాత వార్త



శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు ఆధ్వర్యంలో, అకౌంట్ సెక్షన్ ఏ ఇ ఓ జగ్గారావు, పర్యవేక్షణ అధికారి రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించ బడింది. ?గత 21 రోజులకు సంబంధించి భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ అధికారులు, సిబ్బంది , సేవాదారులు లెక్కించారు. ఈ లెక్కింపులో స్వామివారికి నగదు రూపంలో మొత్తం రూ. 1,49,03,091/- ఆదాయం లభించింది. ?సగటు రోజువారీ ఆదాయం: రూ. 7,09,671/-

**బంగారం మరియు వెండి కానుకలు**

బంగారం 187 గ్రాముల 180 మిల్లీగ్రాములు. ?వెండి: 5 కిలోల 775 గ్రాములు. ?దేశ విదేశాల నుండి వచ్చిన భక్తులు సమర్పించిన కరెన్సీలో అమెరికా (190 డాలర్లు), మలేషియా (1789 రింగిట్స్), ఆస్ట్రేలియా (100 డాలర్లు) తో పాటుగా యూఏఈ, ఖతార్, ఇంగ్లాండ్, ఉజ్బెకిస్తాన్, సింగపూర్, నేపాల్ మరియు సౌదీ అరేబియా దేశాల నోట్లు లభించాయి.

# అభినందనలు అందుకున్న "స్వరార్చన స్వరాంజలి"

## -ముఖ్య అతిథి ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

స్వరార్చన స్వరాంజలి ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియములో బుధవారం జరిగిన సినీ సంగీత విభావరి సంగీత అభిమానుల హర్ష ధ్వానాలు అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు గాయని, గాయకుల బృందాన్ని శాలువాలు కప్పి అభినందించారు. ఇంతటి కార్యక్రమాన్ని క్రమశిక్షణతో నిర్వహించిన నిర్వాహకులు భూపతి రావు, కృష్ణం రాజు, ఎంవిఆర్, పట్టం వెంకటేష్ లను ప్రశంశించారు. ఈ కార్యక్రమానికి సంగీతం సమకూర్చిన సోమేష్ బృందాన్ని అభినందించారు. ఈ సంధర్బంగా సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు ను స్వరాంజలి బృందం సత్కరించింది.

# మిలాన్‌కు కట్టుదిట్టమైన బందోబస్తు

**- బీచ్ రోడ్‌లో ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ ఏర్పాట్లపై సీపీ శంఖబ్రత బాగ్చి స్వయంగా పర్యవేక్షణ - ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు - ఉల్లంఘనలకు కఠిన హెచ్చరిక**

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



విశాఖ నగరంలో నేడు నిర్వహించనున్న 'మిలాన్' కార్యక్రమం సందర్భంగా బీచ్ రోడ్‌లో చేపట్టనున్న ఇంటర్నేషనల్ సిటీ పేరేడ్ ఏర్పాట్లను బుదవారన్ నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్వయంగా పర్యవేక్షించారు. పార్క్ హోటల్ నుంచి నేవల్ కోస్టల్ బ్యాటరీ వరకు నిర్వహించిన పేరేడ్ రిహార్సల్స్‌కు చేపట్టిన పటిష్ట పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ విధానాన్ని ఆయన కీలక కూడళ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు.

## హోల్డింగ్, కట్‌ఆఫ్ పాయింట్ల పరిశీలన

రిహార్సల్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లు, కట్‌ఆఫ్ పాయింట్లు, బీచ్ ఎంక్లోజర్లు, పార్కింగ్ ప్రాంతాలను సీపీ స్వయంగా సందర్శించారు. సంబంధిత అధికారులకు, సిబ్బందికి భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## కమాండ్ అండ్ కంట్రోల్‌లో సమీక్ష

అనంతరం కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీపీ, సీసీటీవీ నిఘా, బాడీ వార్న్ కెమెరాలు, ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థ, ఈ-పాత్ యాప్, యూహెచ్‌ఎఫ్ కమ్యూనికేషన్, డ్రోన్ నిఘా, సెక్యూరిటీ, సోషల్ మీడియా మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్క్‌ల పనితీరును సమీక్షించారు. రిహార్సల్స్ అనంతరం ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

## నిబంధనల ఉల్లంఘనకు కఠిన చర్యలు

నగర భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన సీపీ, ప్రజలు మరియు పర్యాటకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రత్యేక హెల్ప్‌లైన్

ఏవైనా అసాధారణ పరిస్థితులు లేదా భద్రతా ముప్పులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కమిషనర్‌ను నేరుగా సంప్రదించేందుకు 79950 95799 నంబరు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మిలాన్ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం కీలకమని, విశాఖ నగర ప్రతిష్టను నిలబెట్టేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి చేశారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**పెందుర్తిలో కాలనీవాసులతో మమేకమైన ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ - గంజాయి దుష్పరిణామాలపై అవగాహశ్రీ - విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొం దించేందుకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ బుధవారం జేఎన్ఎన్‌యూర్ఎం కాలనీ, అప్పన్నపాలెం, వేపగుంట ప్రాంతాలను సందర్శించి కాలనీవాసులతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు.

**గంజాయి వంటి మత్తు పదార్థాలపై హెచ్చరిక**

ఈ సందర్భంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా , సమాజంపై కలిగే తీవ్రమైన దుష్పరిణామాలను వివరించారు. మత్తు పదార్థాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, విక్రయించడం, సేవించడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. అటువంటి కార్యకలాపాలపై ఎవరికి అయినా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యార్థులకు మార్గనిర్దేశం**

కాలనీలోని తల్లిదండ్రులు, విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఇన్స్పెక్టర్, పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. చదువు, ఉద్యోగం లేదా ఇతర అవసరాల విషయంలో ఏదైనా సహాయం కావాలంటే తనను నేరుగా సంప్రదించాలని సూచించారు.

క్రమశిక్షణ, పట్టుదల, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.

**పోలీసులపై కాలనీవాసుల ప్రశంసలు**

కాలనీలోకి స్వయంగా వచ్చి ప్రజలతో, తల్లిదండ్రులతో, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్‌ను కాలనీవాసులు అభినందించారు. ప్రజల భాగస్వామ్యంతోనే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమని పోలీసులు స్పష్టం చేశారు.

# మహిళ అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



ఎందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మధు స్మిత శెట్టి(25) బుధవారం సాయంత్రం 4 గంటల నుండి అదృశ్యమయ్యారు. ఆమె ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాలేదు. బంధువులు అన్ని చోట్ల ఆమెను వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు. ఈ నేపథ్యంలో పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. పెందుర్తి సీఐ సతీష్ కుమార్ నేతృత్వంలో మిస్సింగ్ కేసు దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన మహిళ తెల్లటి రంగు, ఎత్తు సుమారు 5'6"; నీలం చుడిదార్ ధరించినట్లుగా బంధువులు తెలిపారు. ఆమె ఒరియా భాష మాట్లాడుతుందని కూడా పేర్కొన్నారు. మిస్సింగ్ మహిళను చూసిన వారు లేదా సమాచారం తెలిసినవారు 9676797314 ,8341177148, 9440796039 నెంబర్లకు సమాచారం అందజేయాలని పెందుర్తి పోలీసులు కోరారు

# వాణిజ్య సరుకులు రవాణా చేయడంపై కఠిన చర్యలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రయాణికుల భద్రత దృష్ట్యా కాంట్రాక్టు క్యారేజ్ (ప్రయాణికుల) వాహనాలలో అక్రమంగా వాణిజ్య సరుకులు రవాణా చేయడంపై కఠిన చర్యలు తీసుకోబడును. పర్మిట్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై మోటార్ వాహన చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడును. ముఖ్య కూడళ్ళు, జాతీయ రహదారులు మరియు ప్రమాద ప్రదేశాలలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించబడును. నిబంధనలు ఉల్లంఘించిన వాహన యజమానులు/డ్రైవర్లపై భారీ జరిమానాలు విధించబడును. అవసరమైతే వాహనాల స్వాధీనం చేయుటతో పాటు పర్మిట్ రద్దుకు చర్యలు కూడా చేపట్టబడును. కావున వాహన యజమానులు మరియు డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించి రోడ్డు భద్రతకు మరియు ప్రయాణికుల భద్రతకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.



# పాఠశాల అభివృద్ధికి దాతల ఆసరా

## -ఇస్లాంపేట హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు




గాజువాక,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త

గాజువాక ఇస్లాంపేట ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ (ఫేర్‌వెల్) అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను గౌరవించుకోవడంతో పాటు, విద్యార్థులు తమ పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞతను చాటుకున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థికంగా తోడ్పాటునందించిన గ్రామ పెద్దలు షేక్ శుభాన్ (మస్తాన్), మహమ్మద్ షమీలతో పాటు, విశేష సేవలు అందిస్తున్న తెలుగు ఉపాధ్యాయిని ఆశాలతను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశానిర్దేశం చేయగా, విద్యార్థులు తమ గురువులను గౌరవపూర్వకంగా సన్మానించుకున్నారు. ఈ వేడుకలో భాగంగా పలు విరాళాలు అందాయి. గోన్నా విద్యా సంస్థల కార్యదర్శి గొన్న హేమచందర్ అందజేసిన రూ 12 వేలు, ఫార్మసిటీ నిర్వాసిత సంఘ నాయకులు కర్రి దశంద్ర అందజేసిన రూ 5 వేల ఆర్థిక సాయంతో పాఠశాలకు అవసరమైన టెంట్‌ను కొనుగోలు చేసి వితరణ చేశారు. అలాగే, పదో తరగతి విద్యార్థులు తమ వంతు బాధ్యతగా రూ 25 వేల విలువైన 40 ప్లాస్టిక్ కుర్చీలను పాఠశాలకు బహుకరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మహమ్మద్ షాకీర్, ప్రధానోపాధ్యాయిని జి. ప్రమీల మాట్లాడుతూ.. "పదో తరగతి విద్యార్థులకు ఇది కీలక సమయం. సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 22న గాజువాకలో బీఎంఎస్ రాష్ట్రస్థాయి సదస్సు



గాజువాక,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త

ఈనెల 22న గాజువాక శీలానగర్‌లోని బీవీకే పాఠశాలలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి లోవారెడ్డి తెలిపారు. బుధవారం పాతకర్నవానిపాలెంలోని బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావుతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోవారెడ్డిని సత్కరించిన నరసింగరావు.. సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘమైన బీఎంఎస్, కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. జిల్లా కమిటీలో విశాఖ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా, లోవారెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వలంటీర్‌గా ఎస్తేరు రాణి ఎంపిక



గాజువాక,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :

భారతదేశ ప్రత్యేకత అయిన భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి పిలుపునిచ్చారు. తమిళనాడులోని సేలం (పెరియార్ యూనివర్సిటీ)లో ఈనెల 5 నుంచి 11 వరకు జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని, ఉత్తమ వలంటీర్ అవార్డు సాధించిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ కొండా ఎస్తేరు రాణిని బుధవారం కళాశాలలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన ఎస్తేరు రాణి కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. విద్యార్థులు విభిన్న సంస్కృతుల గొప్పతనాన్ని అర్థం చేసుకుని జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు వై. అనసూయ దేవి, అంజలీదేవి, సంధ్య, నదియా తదితరులు పాల్గొని ఎస్తేరును స్ఫూర్తిగా తీసుకోవాలని తోటి విద్యార్థులకు సూచించారు.

# రిమోట్ గ్రామాలలో రీ సర్వే ప్రారంభం




అనందపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

సెల్ సిగ్నల్స్ అందక గతంలో రీసర్వే నిలిసిపోయిన గ్రామాలలో ప్రత్యేక యంత్రాల ద్వారా మరలా రీసర్వే ప్రారంభిస్తున్నామని డి ఐ ఓ ఎస్ ఎస్.కనకబాబు చెప్పారు. ఆనందపురం మండలంలోని కుసులువాడలో బుధవారం రీసర్వే పై అధికారులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుసులువాడ తో పాటు దబ్బంద, రామవరం, ముచర్ల గ్రామాలలో సెల్ సిగ్నల్స్ అందక సర్వే అర్ధాంతరంగా నిలిచి పోయిందన్నారు. కాగా ప్రభుత్వం ప్రత్యేక యంత్ర పరికరాలను సమాకూర్చడంతో సర్వే ఇఎలాంటి అవాంతరాలు లేకుకుండా సాగుతుందన్నారు. రైతులు తమవద్ద ఉన్న భూహక్కులకు సంబంధించిన పత్రాలతో సర్వే సమయంలో హాజరు కావాలన్నారు. సర్వే జరిగే కమతాల వివరాలను ముందుగానే రైతులకు తెలియ జేస్తామని రైతులు సహకరించి భూములు వివరాలను నమోదుచేసుకోవాలని కోరారు. సర్పంచ్ మహంతి వెంకట లక్ష్మి శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటి గోవింద్, మండల సర్వేయర్ అప్పన్న, వీఆర్వో నరసింహలు రైతులు పాల్గొన్నారు.




# అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ విజయక్రిష్ణన్

**అనకాపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**

రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలని , రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ డి.ఆర్వో. ,ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రెవెన్యూ, సర్వే, భూమి రికార్డులు, పౌర సరఫరాల శాఖల పై మండల, డివిజన్ ల వారిగా , గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పిజిఆర్ ఎస్ లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత



చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు. నీటి తీరువ పన్ను వసూలు కోసం ప్రతి మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.అర్వో., వై.సత్యనారాయణ రావు, ఎన్ ఎ ఓ బి, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు కె.మనోరమ, ఎస్. సుబ్బలక్ష్మి, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, ఎడి సర్వే, జిల్లా పౌర సరఫరాల అధికారి మరియు పౌర సరఫరాల డి.ఎం., డి సి ఎస్ ఓ లు కె.ఎన్.మూర్తి, కె జయంతి, అన్ని మండలాల తహసీల్దార్లు, కలక్టరేట్ పరిపాలన అధికారి, మేజిస్ట్రియల్, కో ఆర్డినేషన్, భూ వ్యవహారాల పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .

## పేద మహిళలకు చీరలు పంపిణీ

**అనకాపల్లి ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పలక రవి ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లెప్పర్స్ కాలనీలో400 మంది మహిళలకు చీరలు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు. జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావుఅనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ విజయ్ నాయుడు ను విజయరామరాజుపేట గ్రామ పెద్దలు వినాయక మందిరంలో పూజలు చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కర్రీ రామకృష్ణ, బోడ్డేడ నాగేశ్వరరావు, పోలవరపు త్రినాధ్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేర్ ల్యాబ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి: సిఐటియు

**(రాంబిల్లి ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**





రాంబిల్లి అచ్చుతాపురం మండలాలలో ఉన్న ప్రత్యేక ఆర్థిక మండలి లో తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి, జనవరి 3 ఎస్ వి ఎస్ కెమికల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదం మరువకముందే మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో అమ్మోనియా గ్యాస్ సిలిండర్ పేలి మరల ప్రమాదం చోటుచేసుకుంది, ఈ ఘటనలో బొద్దా అజయ్ కుమార్ (21)అను కెమిస్ట్రీ ఉద్యోగి మృతి చెందగా జె. పోతురాజు (షిఫ్ట్ ఇంచార్జ్) తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఈ ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శులు ఆర్ రాము, జి దేవుడు నాయుడు, అచ్యుతాపురం మండల కన్వీనర్ కే. సోమినాయుడు డిమాండ్ చేశారు, సెజ్, నాన్ సెజ్ లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయడంలో విఫలమయ్యారని, ప్రమాదకరమైన యంత్రాలు, గ్యాస్, కెమికల్స్, విషయం లో భద్రత నియమాలు పాటించడం లేదని వాపోయారు, భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమ లపై తగుచర్యలు తీసుకొని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని సిఐటియు డిమాండ్ చేశారు.



## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా. డివిజనల్ అభివృద్ధి అధికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ..నిర్ణీత సమయంలో పన్నులు వసూలు చేయాలని.. పన్నులు చెల్లించని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అవసరమైతే విద్యుత్ సరఫరా నిలిపి వేయుటకు నోటీసులు ఇవ్వాలని ఆమె ఆదేశించారు.. ఈ సమావేశంలో ఎంపిడిఒ. పీ. మీనా కుమారి.. డిప్యూటీ ఎంపిడిఒలు బంగారు సత్యనారాయణ. ఇ. సతీష్. ఏ ఓ.రమేష్ బాబు.సిబ్బంది నరసింహమూర్తి.సుజాత. జయ లక్ష్మి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ధారావత్‌ను కలిసిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు "నానాజీ".!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



నక్కపల్లి నూతన తాసిల్దార్ గా నియమితులైన ధారావత్ శ్రీను బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయనతోపాటు సత్కరించిన వారిలో ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, తదితరులు ఉన్నారు.

## రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావుకు ఘనంగా స్వాగతం

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



రాజ్యసభ సభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబురావు బుధవారం ఉదయం మండలం లో అడ్డరోడ్డు ప్రధాన కూడలి వద్ద వైకాపా పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. . ఈ సందర్భంగా ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ.. పాయకరావుపేట నియోజకవర్గానికి ఉన్న సంబంధాలను దృష్టిలో ఉంచుకొని ఎవరికి ఏ కష్టం వచ్చినా మీ బాబురావు ఉన్నాడనేది మర్చిపోవద్దని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ మీ ముందుంటానని. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2029 ఎన్నికల్లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాజ్యసభ నిధులు సంవత్సరాల ఐదు కోట్లు కేటాయిస్తారని ఆ నిధులు పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని ఎంపీ బాబురావు అన్నారు. స్వాగతం పలికిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు శ్రీపతి రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ మామిడి చంటి, సీతారామరాజు. మాజీ జెడ్పిటిసి నీలేంద్ర. అల్లడ నాగరాజు . వాకపాడు సర్పంచ్ శ్రీనివాసరావు. అన్నం దేవర బాబ్జి. ఏ. శ్రీరామ్మూర్తి శెట్టి కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## టిడ్కో గృహ సముదాయములో ఘనంగా హనుమాన్ ద్వితీయ వార్షికోత్సవం

**ఎలమంచిలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో రామ్ నగర్ టిడ్కో కాలనీలో వెలసిన శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి బ్లాక్ నుండి పిండి వంటలు వండి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు, విద్యుత్ దీపాలంకరణ నిర్వహించారు.

## ఘనంగా ఎంపీ సీఎం రమేష్ పుట్టినరోజు వేడుకలు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



అనకాపల్లి పార్లమెంటు సభ్యులు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ముందుగా పార్టీ కార్యాలయం వద్ద పుట్టినరోజు కేక్ కట్ చేసి సీఎం రమేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు , జిల్లా నాయకులు దాడిశెట్టి ఈశ్వరరావు, కోసూరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు మీగడ సత్తిబాబు , కర్రీ వెంకట సత్యనారాయణ( కేవీ), బిజెపి అనుబంధ సంఘాల నాయకులు ఇబ్రహీం భాషా, షేక్ ఇమామ్, గింజాల వెంకటరమణ, కొలనాటి అప్పారావు , గటైం నానాజీ , బుద్దాల నాగమణి, బంగారు శివ , ఈగల వెంకటేశ్వరరావు , మైలపల్లి అమ్మోరయ్య, రంజాజ్ బీ, కుమారి, శ్రీరంగ రమేష్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జనసైనికులు.!

**(నక్కపల్లి రూరల్, అడ్డు రోడ్డు)**



మండలంలో ఆరు గ్రామాలకు ఆరు కోట్ల రూపాయలు ఎన్ఆర్జిఎస్ నిధులు కేటాయించినందుకు ఆ నిధుల్లో కోటి రూపాయలు నిధులు జనసైనికులు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించడం పట్ల మండలంలోని జనసేన కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి లకు ప్రత్యేక ధన్యవాదాలు సమావేశమైన జనసేన మండల పార్టీ అధ్యక్షులు వెలగ సుధాకర్ ,మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజీ ,శ్యామ్ కిషోర్ ,ఎస్ గణపతి ,సతీష్ సీనియర్ నాయకులు పేకెట్ రాజారావు, హరికృష్ణ, మహేష్ లక్ష్మణరావు ,సూరిబాబులు, వీరబాబు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావుకు స్వాగతం పలికిన వైకాపా నాయకులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





రాజ్యసభ సభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబురావు బుధవారం ఉదయం నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన సందర్భంగా వైకాపా పార్టీ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి నాయకత్వంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఎంపీ గొల్ల బాబురావు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు పురోహితులు నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే నుంచి ఆశీర్వదించి రాజ్యసభ వరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో చేరుకోగలిగానని, ఆ పేరు పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు దక్కుతుందని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ఉన్న సంబంధాలను దృష్టిలో ఉంచుకొని ఎవరికి ఏ కష్టం వచ్చినా మీ బాబురావు ఉన్నాడనేది మర్చిపోవద్దని, అప్పుడప్పుడు మిమ్మల్ని కలుసుకునేందుకు వచ్చి వెళ్ళడం జరుగుతుంటాదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2029 ఎన్నికల్లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాజ్యసభ నిధులు సంవత్సరాల ఐదు కోట్లు కేటాయిస్తారని ఆ నిధులు పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని ఎంపీ బాబురావు అన్నారు. స్వాగతం పలికిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీత బాబు రాజు, శ్రీపతి రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ మామిడి చంటి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ లు లోడగల చంద్రావు, ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, జనపరెడ్డి శేషారత్నం, బచ్చల రాజు, గొర్ల నరసింహమూర్తి, వియ్యపు శ్రీను, కర్రి శ్రీను, సిద్ధ బత్తుల జోగారావు సోదరుడు, బ్యాంకు మోహన్, నిలందరేశ్వర రావు, మెరుగు కొర్లయ్య ,మామిడి సత్తిబాబు, ఎరుపల్లి శ్రీను, నగేష్, ముసలయ్య ,కొంకుపూడి రామకృష్ణ లతోపాటు ముస్లిం నాయకులు ఉన్నారు.

## నక్కపల్లి తాసిల్దారుగా "ధారావత్" బాధ్యతలు స్వీకరణ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



నక్కపల్లి నూతన తాసిల్దార్‌గా ధారావత్ శ్రీను బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో వివి రమణ సమక్షంలో ఇన్చార్జి తాసిల్దార్ మహేష్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కొద్దిరోజులు క్రితం వరకు తాసిల్దారుగా ఆర్. నరసింహమూర్తి బాధ్యతలు చేపట్టి కొద్దిరోజుల క్రితం పదవీ విరమణ చేసిన విషయం తెలిసినదే .!ఈ మేరకు ధారావత్ శ్రీను స్పెషల్ డిప్యూటీ తాసిల్దార్ గా నేషనల్ హైవే భూసేకరణ విషయంలో పనిచేస్తూ ఆ భూములకు సంబంధించిన హైకోర్టు కేసుల విషయంలో పనిచేస్తూ ఇక్కడికి నియమితులయ్యారు. నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ధారావత్ శ్రీను మాట్లాడుతూ రెవిన్యూ పరమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్యల పై వచ్చిన ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ధారావతు శ్రీను డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు ,సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు, ఆర్ఐ రవి, వీఆర్వో లు, కార్యాలయ సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎంపీడీవో మీనా కుమారి

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో బుధవారం స్టడీ అవర్స్ లో భాగంగా విద్యార్థులను ఎంపీడీవో మీనా కుమారి పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో రాణించగలరని ఆమె సూచించారు. విద్యార్థులందరికీ స్నాక్స్ ఫ్రూట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌యం వీసం ప్రసాదు. ఉపాధ్యాయులు ఎండి సాదిక్.రామనాయుడు సత్యవతి.హేమావతి. అరుణ్ కుమారి పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలు కామ్రేడ్ గోవిందరావు

**అనకాపల్లి,ఫిభ్రవరి18:. ( ప్రభాతవార్త)**



నీతి నిజాయితి, విలువలు తో కూడిన రాజకీయాలు సాగించి నకామ్రేడ్ గోవిందరావు జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన 13వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వ్యక్తలు పిలుపునిచ్చారు. బుధవారంఅనకాపల్లి నెహ్రూ చౌక్ లోని స్వర్గీయ గోవిందరావు విగ్రహానికి సిపిఐఅనకాపల్లి జోనల్ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, వై ఎన్ భద్రం పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధునిగా, జైలు జీవితం గడిపి,రైతుల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీని ఉమ్మడి విశాఖ జిల్లాలో నెలకొల్పి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల్లో మమేకమైన గోవిందరావు ను అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఒక్క పైసా ఖర్చు చేయకుండా ఎన్నుకున్నారన్నారు. ఆనాటి అసెంబ్లీలో మంత్రుల అవినీతి బాగోతాన్ని బట్ట బయలు చేసిన చరిత్ర గోవిందరావు ది అన్నారు . పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి గృహ నిర్మాణం గావించారని, వేలాది ఎకరాల బంజరు భూమి లను వ్యవసాయ కూలీలకు పంపిణీ చేయించారన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పనిచేశారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. రైవాడ నీటి కోసం, నల్ల బెల్లం ఆంక్షలు ఎత్తివేయాలని, పోరాడరన్నారు. పోలవరం ప్రాజెక్టు సాధన కోసం తన తుది శ్వాస విడిచే వరకు పోరాటం కొనసాగించినందునే రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. అవినీతి రహిత రాజకీయాలు చేసి ఆయన జీవితం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు, కరణం మాణిక్యాలరావు, నాయుడు మల్లికార్జున్ రావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, చిన్ని, మల్లి బాబు, రావాడ వెంకటరమణ, మత్తుర్తి సూరిబాబు, కే ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జైలును పరిశీలించిన న్యాయమూర్తి సన్యాసి నాయుడు

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



నిందితులకు ఆరోగ్య సమస్య తదితర సమస్య ఏది వచ్చినా అధికారులుదే బాధ్యత అని న్యాయమూర్తి సన్యాసి నాయుడు స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బుధవారం జైలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిందితులతో మాట్లాడుతూ సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం కావాలంటే కల్పిస్తామన్నారు. వారములో రెండు రోజులు డాక్టర్ తో వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆహార మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాళ్ళపాలెం ఏపీ గురుకుల బాలికల కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు ఇంచార్జి సూపరిండంట్ డి. వి. లేయర్, ప్రిన్సిపల్ గ్రేసి, ఏఎస్ఐ మణి కుమారి, కశింకోట పోలీస్ స్టేషన్, న్యాయ సహాయకులు కౌన్సిల్ సాయిరాం, పి ఎల్ వి మణి, ఎం ఎల్ ఎస్ సి సిబ్బంది సత్యనారాయణ, సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయంలో ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు


**అనకాపల్లి ఫిబ్రవరి 18: (ప్రభాతవార్త)**



అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, రైల్వే బోర్డ్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సి ఎం రమేష్ జన్మదిన వేడుకలు ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అమ్మవారి ఆలయంలో ఎంపీ సీఎం రమేష్ పేరు మీద అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి భీమర శెట్టి రామ్ కి, నూకాంబిక దేవస్థానం చైర్మన్ పీల నాగ శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామ్ కి మాట్లాడుతూ ఎంపీ సీఎం రమేష్ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఆత్మీయ నేత, సమాజ సేవలో నూతన అధ్యాయాన్ని సృష్టిస్తూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీల నాగ శ్రీను (గొల్ల బాబు) , ఇతర దేవస్థానం చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పది విద్యార్థుల ప్రగతి పరిశీలన... యంఇఓ "నరేష్"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు బుధవారం మండలంలో చిన్న దొడ్డి గళ్ళు, వేంపాడు హై స్కూల్స్ లో అమలవుతున్న పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే నరేష్ పరిశీలించారు. ఉదయం స్టడీ అవర్ సమయంలో పాఠశాలలో విద్యార్థుల తో ఆయన మాట్లాడారు. హెచ్ఎం బాలాజీ , హెచ్ఎం వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి వందరోజుల ప్రణాళికలు అమలు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలకు మరికొద్ది రోజులు సమయం మాత్రమే ఉన్న కారణంగా ఈ సమయం చాలా విలువైనదని ,ప్రతి ఒక్కరూ ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు .పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెరుగైన ఫలితాలు సాధనకు మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల హెచ్‌యంలు, ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా వేంపాడు ఉన్నత పాఠశాలను అదనపు ఎంఈఓ నాగన్న దొర పరిశీలించారు. విద్యార్థుల సంసిద్ధత పరీక్షల సమాధాన పత్రాలను పరిశీలించారు.

## ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నూతన సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



మండలంలో ధర్మవరం గ్రామ పరిధిలో నూతనంగా సిమెంట్ రోడ్లు నిర్మాణానికి బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబద్ధం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం మంత్రి అనిత సొరవ తో ఉపాధి హామీ పథకం నిధుల నుండి వీటిని నిర్మాణం సుమారు 5 లక్షలు మంజూరు అయినట్లు తెలియజేశారు గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు సుంకర శ్రీను.గ్రామ శాఖ అధ్యక్షులు బండి నాగేశ్వరావు. నాయకులు. గ్రామస్తులు పాల్గొన్నారు.




# పోలవరం ఫేస్‌వన్‌బి ప్రక్రియ మరింత వేగవంతం..

- ఏ ఒక్క నిర్వాసితుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్

**చింతూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

పోలవరం ఫేస్ వన్ బి ప్రక్రియను మరింత వేగవంతం చేసి అతికొద్ది కాలంలోనే నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించటంతో పాటు ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించడం కోసం ప్రక్రియను వేగవంతం చేసినట్లు పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి అభిషేక్ స్వస్థం చేశారు. బుధవారం చింతూరు పర్యటనకు వచ్చిన ఆయన ఐటీడీఏ కార్యాలయంలో పోలవరం అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకుపోలవరం ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.ఫేస్ వన్ బి క్రింద మొత్తం 44 గ్రామాలు ఉన్నాయని, వాటిలో చింతూరు ఐ టీ డి ఏ పరిధిలో 30 గ్రామాల్లో సుమారు 14,000 కుటుంబాలు నిర్వశితులుగా ఉన్నారని, గ్రామసభలు నిర్వహించామని, సుమారు 10,000 మందికి డ్రాఫ్ట్ స్కీమ్స్ 30 గ్రామాల్లో మొత్తం 14,000 మంది ఉన్నప్పటికీ 10,000 మందికి రాష్ట్ర ప్రభుత్వం అర్ అండ్ అర్



స్కీమ్ అప్రూవ్ చేసిందని . మిగిలిన 4,000 మందికి రెండవ విడత సప్లిమెంటరీ డ్రాఫ్ట్ స్కీమ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఏ ఒక్క నిర్వాసితుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో అన్నిటిని పరిశీలించిన తర్వాత తాసిల్దార్, ఎంపీడీవోలు వాటిని పూర్తిస్థాయిలో ఆమోదించిన తర్వాత స్కీమును అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.4000 మంది దగ్గర ఉన్న డాక్యుమెంట్స్ ని వాళ్ళ దగ్గరికే వెళ్లి స్వీకరిస్తూ, వాళ్ళని కూడా ప్రభుత్వ దృష్టిలో పెట్టి అప్రూవ్ చేయించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఇంకా ఏడు గ్రామాలు మాత్రమే పెండింగ్ లో ఉన్నా యని,అవి కూడా మార్చి 15 లోపల పూర్తి అవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు . మొత్తం 10,000 మందికి సంబంధించిన అవార్డు మార్చి 15 లోపల మేము పూర్తి చేసేస్తాము. అదే మార్చి 15 లోపు సప్లిమెంటరీగా ఉన్న 4,000 మంది మంది వాళ్ళెవరు భయపడాల్సిన అవసరం లేదని, ఎవరిని తొలగించటం జరగదని ఆయన తెలిపారు. నిర్వాసితుల కోసం కాలనీల నిర్మాణం ప్లాట్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నట్టు ఆయన తెలిపారు. పుష్కరాల నాటికీ పూర్తిస్థాయిలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి వారందరినీ అర్ అండ్ అర్ కాలనీ లకు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆయనతోపాటు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పాల్గొన్నారు

## ఇవేం...పనులు ఆర్అండ్‌బి అధికారులూ..

ఒక చోట రంగులు.. మరొకచోట నిర్లక్ష్యం...?

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం నుండి వైకుంఠపురం వరకూ ఆర్ అండ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 2 కోట్లు వ్యయంతో వేసిన బి. టి. రహదారి పనుల్లో అధికారులు పర్యవేక్షణ లోపమో లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో ఒకో చోట రంగులు మరొక చోట వంతెనకు రంగులు వేయలేదు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలకు 100 మీటర్లు దూరంలో వాగుపై ఈఇనుప వంతెన ఉంది. బోర్నగూడెం గ్రామం దాటిన తరువాత వైకుంటపురం మధ్యలో ఉన్న వంతెనకు రంగులను వేశారు.చెరుకుంపాలెం నుండి వేసిన ఈ బిటి రహదారిలో ఎక్కడా ప్రయాణికులకు గమ్యం తెలిపే కిలోమీటర్లు రాళ్ళను ఏర్పాటు చేయలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అప్పుడు ఏర్పాటు చేసిన కిలోమీటర్లు రాళ్లు ఉన్నా వాటి స్థానంలో కనీసం నూతన రాళ్ళను ఏర్పాటు పట్ల పట్టించు కోలేదు. కోట్ల రూపాయలు పనుల్లో కనీసం పర్యవేక్షణ లోపించిందని గిరిజన ప్రజలు ఆరోపిస్తున్నారు.

## చెత్త సంపద కేంద్రాలను తనిఖీ

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



శరభవరంలో చెత్త సంపద కేంద్రాలను బుధవారం రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పరిశీలించారు పశువుల కోసం ఏర్పాటు నీటి తొట్టెలను చూసారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో నీటి తొట్టెలు చాలా ఉపయోగకరమని అన్నారు. చెత్త సంపద కేంద్రాలు పట్ల ప్రజలకు మరింత అవగాహనను కల్పించాకాని సచివాలయ ఉద్యోగులకు ఎంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి శివ, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలో గల 19 పంచాయితీల్లో 112 పశువులు నీటి తోట్టేల నిర్మాణానికి 107 పూర్తి అయ్యాయాని ఏ. పి. ఓ శ్రీనివాస్ అన్నారు. పశువుల నీటి తొట్టెలు విలువ రూ. 30 వేలు కాగా వాటిలో కేవలం నాలుగు రోజులు ఉపాధి పని దినాలు, మిగతా విలువ మెటీరియల్‌కు విని యోగించాలన్నారు. ఒక్కో పశువులు నీటి తొట్టే నిర్మాణ పనుల్లో ఎత్తు రెండు అడుగులు, వెడల్పు 15 అడుగులు, పొడవు ఆరు అడుగులు కొలతలుతో పనులు చేయాలని అన్నారు.

## శివాలయం వద్ద అన్న సమారాదనకు పోటెట్టిన భక్తులు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద మాహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. నాలుగో రోజు బుధవారం ఆలయ ప్రాంగణంలో వైస్సార్సీపీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆధ్య రమేష్ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిర్యాని, పళ్ళు, ఐదు రకాలతో అన్న సమారాధనను ఏర్పాటు చేయడం జరిగింది. 2వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నాలుగో రోజు కూడా శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జస్వామి ని భక్తులు దర్శించుకొని పూజలను చేశారు. జడ్డంగి పి. హెచ్. సి డా. పావని ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, ఎల్. టి తమ్మరావు, రాజు, ఏ. ఎన్. యం. లు, ఆశవర్కర్స్ పాల్గొన్నారు. జడ్డంగి పి. హెచ్. సి అంబులెన్సు కూడా డ్రైవర్ ప్రకాష్ అందుబాటులో ఉంచారు.

## రెండు గ్రామాల్లో ప్రభుత్వ సంచార వైద్యశిభిరాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పి. హెచ్. సి పరిధిలో కొండపల్లి, దాకరాయి గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ సంచార వైద్య శిభిరాలను నిర్వహించారు. 25 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో యం. ఏల్. హెచ్. పి. దేవి, పి. హెచ్. ఎన్. రత్నమ్మ, ఏ. ఎన్. యం. సూర్య, 104 డి. ఇ. ఓ. శ్రీనివాస్, ఫైలట్ శివకనకరాజు, ఆశలు పాల్గొన్నారు.

## పిజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారిగా తూతిక



**రంపచోడవరం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజీఆర్ఎస్) నోడల్ అధికారిగా ద్వామా ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నియమించారు. ప్రజా సమస్యలు పట్ల అవగాహన కలిగి ఉండడం, సమస్యలు పరిష్కారంలో చురుకైనా పాత్ర పోషించడం, విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండడం వెరసి శ్రీనివాస విశ్వనాధ్ పేరును జిల్లా నోడల్ అధికారిగా నియామకానికి కారణమని తెలిసింది. సందర్భంగా శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను బలోపేతం చేసి ప్రజల సంతృప్తికర స్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశాలు మేరకు ఇప్పటికే పదిమంది సిబ్బందితో జిల్లాలో పిజీఆర్ఎస్ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని డిపార్ట్మెంట్ వారీగా వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆడిట్ చేసి ప్రజలు ఆశించే విధంగా నిబంధనలు మేరకు పరిష్కరించడం జరుగుతుందని శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

## వేటమామిడి జంక్షన్‌లో విస్తృత తనిఖీలు

**అడ్డతీగల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్. సీఐ బి.నరసింహ మూర్తి ఆదేశాలు మేరకు బుధవారం పోలవరం జిల్లా అడ్డతీగల మండలంలో పరిధిలో నేర నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రాకపోకలు అధికంగా ఉండే వేటమామిడి జంక్షన్‌లో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. స్థానిక ఎస్సై బి. వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, సరుకు రవాణా వాహనాలు సహా పలువురు ప్రయాణికులను ఆపి వివరాలు సేకరించారు. నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎస్సై వినోద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వారు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత ఫ్లెక్సీల ఏర్పాట్లు. ఎస్సై ఎల్.సురేష్

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 18:( ప్రభాత వార్త):**

రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని అల్లూరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యాన జాతీయ రహదారికి అనుకుని చాపరాయి, జైపూర్ కూడలిలో ఫ్లెక్సీలను బుధవారం ఏర్పాటు చేశారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ పత్రాలు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాల బారిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. 18 ఏళ్లలోపు పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులే బాధ్యులవుతారన్నారు

## రూ. 1.17 కోట్ల జడ్పీ నిధులతో పనులు వేగవంతం

- పనులు పరిశీలించిన జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో సమగ్ర శిశు అభివృద్ధి భవనాల కోసం రూ.1.17 కోట్లు మంజూరు చేసినట్లు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. పాడేరులో ఐసిడిఎస్ కేంద్ర కార్యాలయ భవన నిర్మాణ పనులను సుభద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో శిశు సమగ్ర అభివృద్ధి భవనాల నిర్మాణం కోసం జిల్లా పరిషత్ నుంచి ఎన్నడూ లేని విధంగా అత్యధిక నిధులను కేటాయించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో స్వతంత్ర సమరయోధులు, మనందరికీ స్ఫూర్తిదాత అల్లూరి సీతారామరాజు పేరిట ఏర్పడిన కొత్త జిల్లాలో సొంత భవనాల నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ నుంచి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ క్రమంలో సమగ్ర శిశు అభివృద్ధి (ఐసిడిఎస్) భవనాలు నిర్మాణానికి తొలి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. అందులో ఐసిడిఎస్ అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్ర కార్యాలయ భవనానికి రూ.30 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు శిశు గృహ నూతన భవనానికి మరో రూ. 5లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఐసిడిఎస్ కేంద్ర కార్యాలయం, శిశు గృహ భవనం నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పనులు నిర్మాణ ప్రక్రియను పరిశీలించేందుకు బుధవారం పాడేరు రావడం జరిగిందని ఈ భవనాల నిర్మాణం పనులను అనుకున్న సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అయితే సమగ్ర శిశు అభివృద్ధి భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల పాటించడం రాజీ పడొద్దని సూచించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనాలకు రూ. 87 లక్షలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన 17 అంగన్ వాడీ భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు జిల్లా పరిషత్ నుంచి రూ.87 లక్షలు మంజూరు చేసినట్లు జల్లిపల్లి సుభద్ర వెల్లడించారు. వీటిల్లో జీకే వీధి, జి.మాడుగుల, పాడేరు, అనంతగిరి, అరకు, డుంబ్రిగూడ, ముంచంగిపుట్టు మండలాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ కేంద్రాలకు ఈ నిధులు కేటాయించినట్లు చైర్ పర్సన్ జర్లపల్లి సుభద్ర తెలిపారు.

## ఎట్టకేలకు మండల కేంద్రంలో బస్సు షెల్టర్..!

- ఎంపీ తనుజారాణి రూ.5 లక్షల నిధుల విడుదల

**కొయ్యూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



ఎట్టకేలకు మండల కేంద్ర రాజేంద్ర పాలెంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. అరకు ఎంపీ తనూజా రాణి రూ. 5 లక్షల నిధులు బస్సు షెల్టర్ నిర్మాణానికి విడుదల చేయడంతో బుధవారం ఎంపీపీ బడుగు రమేష్ బాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ స్థలంలో ముందుగా ఉన్నటువంటి శిథిలావస్థలో ఉన్న బస్సు షెల్టర్ ను తొలగింప చేశారు. బస్ షెల్టర్ నిర్మాణంతో ప్రయాణికులకు ఎండ వానల నుండి రక్షణ కలుగుతుందని నేతలు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, స్థానిక నేతలు ఎస్ కే బి ఖాన్, దిబ్బా కుమారి, వంతల నారాయణ, కొప్పుశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారంఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండు జిల్లాల అధికారులతో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాలలో 72 కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 47 కేంద్రాల్లో రెగ్యులర్ 7299 మంది, ప్రైవేట్ 505 మంది, ఓపెన్ స్కూల్లో 10వ తరగతి పరీక్షలకు 10 కేంద్రాల్లో 1003 మంది, పోలవరం జిల్లాలో 32 కేంద్రాల్లో రెగ్యులర్ 4158 మంది, ప్రైవేట్ 26 మంది ఓపెన్ స్కూల్లో 10వ తరగతి పరీక్షలకు 5 కేంద్రాల్లో 414 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. తెలిపారు. ఇంటర్మీడియట్ కు ఓపెన్ స్కూల్ సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 3 కేంద్రాల్లో 582 మంది, పోలవరం జిల్లాకు సంబంధించి 3 కేంద్రాల్లో 603 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులందరూ సకాలంలో కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదు అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష పత్రాలకు తనిఖీ బృందాలకు ఎస్కార్ట్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. తపాలా సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు,కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు భద్రతా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు డి.ఎస్.పి అభిషేక్, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి అంబేద్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి కె రామకృష్ణారావు, పలువురు జిల్లా అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగురాళ్ల క్వారిపై అధికారుల సమావేశం..!

**కొయ్యూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మండలంలోని బకులూరు పంచాయతీ, బకులూరు గ్రామంలోని రంగురాళ్ల క్వారీ తవ్వకాలకై ప్రభుత్వ అనుమతులపై బుధవారం గ్రామస్తులతో పాడేరు ఆర్డీవో లోకేశ్వరరావు, తహసిల్దార్ మురళి బాబు, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామానికి దరిలోని ఒక కొండపై రంగురాళ్ల తవ్వకానికై ప్రభుత్వం ఒక గిరిజనుడి పేరిట అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే గ్రామంలో రంగురాళ్ల తవ్వకం కుదరదంటూ, పర్యావరణం పాడవుతుందంటూ గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడం, ఆ గ్రామస్తులకు వివిధ గిరిజన సంఘాలు మద్దతు తెలపడం తెలిసిన విషయమే. ఈ విషయమై బుధవారం గ్రామస్తులతో అధికారులు చర్చించి, సానుకూల వాతావరణానికి చర్చలు జరిపారు. అయితే ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ గ్రామంలో రంగురాళ్ల క్వారీ తవ్వకాలను అనుమతించేది లేదని సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్, తదితర గ్రామస్తులు భీష్మించు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పరిసర గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా బీజేపీ అధ్యక్ష ఎన్నికల నోటిఫికేషన్

**రంపచోడవరం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**





నూతన పోలవరం జిల్లా బీజేపీ అధ్యక్ష ఎన్నికకు ఆ పార్టీ నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. రంపచోడవరం మండలం గెద్దాడ గ్రామంలో అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షులు మఠం శాంత కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నామి నేషన్ ప్రక్రియ ప్రారంభించారు. సంస్థాగత ఎన్నిక లత్రి సభ్య కమిటీ సభ్యులుగా, జోనల్ ఇంచార్జి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు,ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేశారు.నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాకు బీజేపీ అధ్యక్షుడు నియామకం కు సంబంధించి జిల్లా లో పనిచేస్తున్న మండల అధ్యక్షులు, జిల్లా మరియు రాష్ట్ర బాధ్యతలున్న నాయకులు, సీనియర్ కార్యకర్తల నుండి అభిప్రాయ సేకరణతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు అయింది. మంగళవారం మధ్యాహ్నం వరకు నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. 9 మంది నామినేషన్లు దాఖలు చేశారు, నామినేషన్ దాఖలు చేసిన వారిలో మాజీ శాసనసభ్యులు కే వి వి సత్యనారాయణ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, రంపచోడవరం నియోజకవర్గం బిజెపి మాజీ కన్వీనర్ ఈక బుల్లి కొండలు దొర, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు నోముల రామారావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుంజం సత్యనారా యణమ్మ, జిల్లా మాజీ కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బట్ట సుప్రజ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తుర్రం బాబురావు నామినేషన్ దాఖలు చేశారు. ఓటింగ్ మరియు అభిప్రాయ సేకరణలు పరిశీలించి అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ బీజేపీ నూతన పోల వరం అధ్యక్షులు ఎవరనేది ఒక ప్రకటన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి కారం సీతారామన్నదొర (ఢిల్లీ (బాబు) రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ రేలంగి శ్రీదేవి, అల్లూరి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు సల్ల రామకృష్ణ, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి సల్లంగి అచ్యుత్, బిజెపి సీనియర్ నాయకులు కురసం సుబ్బారావు, కట్టం మూతయ్య, వివిధ క్షేత్రాల జిల్లా రాష్ట్ర బాధ్యులు, 11మండలాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## 45 రోజులు పాటు ఉచితంగా శిక్షణ



**రంపచోడవరం, ఫిబ్రవరి 18 : ప్రభాతవార్త**

పోలవరం జిల్లాలోని గిరిజన మహిళలకు 45 రోజులపాటు 60 మందికి బ్యూటీషన్ పై ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన యువతులకు ఉపాధి అవకాశాలు కల్పించే భాగంగా మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లో 45 రోజులపాటు 60 మందికి ఉచిత భోజన వసతి తో పాటు బ్యూటీషన్ పై అనుభవజ్ఞులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల యువతులు పదవ తరగతి పాసై వారు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ఫిబ్రవరి నెల 21 వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన అన్నారు అదేవిధంగా ఈ ప్రాంత గిరిజన యువతులు బ్యూటిషన్ శిక్షణను సద్వినియోగపరుచుకుంటారని ఆయన తెలిపారు. వివరాలకు 7569098197,9440844871 సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**అడ్డతీగల,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



అడ్డతీగల బాలురి ఆశ్రమ పాఠశాల నందు బుధవారం హై స్కూల్ పిల్లలకి జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళు పరిశీలించి వారికి తగిన విధంగా డాక్టర్లు సలహా మేరకు వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయుట జరిగినది. దీనిని మండల విద్యాశాఖ అధికారి. పి.శ్రీనివాసరావు పంపిణీ చేశారు. అలాగే శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలకి డాక్టర్లు ఇచ్చిన మందులు కళ్లజోడు జాగ్రత్తగా వాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ.ఏసుపాదం ఆత్మాలజిస్ట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆనందబాబు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**రంపచోడవరం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలవరం జిల్లా రవాణా శాఖ అధికారి రాజేష్ కుమార్, రంపచోడవరం సిఐ సన్యాసినాయుడు తెలిపారు. బుధవారం రంపచోడవరం పరిధిలో పందిరిమామిడి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగాలు తెలియజేశారు. హెల్మెట్ ధరించకపోతే జరిగే అనర్థాలు ప్రతి ఒక్కరికి వివరించారు. వాహనాల రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. వాహనాలు తనిఖీ చేసి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు కంటే ఎక్కువ వెళ్లరాదని, అధికలోడు కలిగి ఉన్న వాహనాలకి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎస్సై వెంకట్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో అనర్థాలు: సిడిపిఓ ఎస్తేర్ రాణి

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 18: (ప్రభాతవార్త)**



బాల్య వివాహలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తోందని సీడీపీవో ఎస్తేరురాణి అన్నారు. మండలంలోని కించుమండ పంచాయతీ శుక్రపుట్టు గ్రామంలోని అంగన్వాడీ పరిధిలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామంలోని కిశోర బాలికలతో ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21 ఏళ్లు నిండకుండా వివాహలు చేసుకోకూడదన్నారు. చిన్న వయసులో వివాహలు చేసుకోకుండా చదువుపై మక్కువ పెంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 2/19/2026 12:10 AM Page 1



## 351 మంది అక్రిడిటేషన్ల జారీకి కమిటీ ఆమోదం

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన తొలి విడత సమావేశం

**అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



జిల్లాలోని ఎలక్ట్రానిక్ మీడియా, పత్రికా రంగంలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు 351 మందికి తొలి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం కమిటీ సమావేశం జరిగింది. కన్వీనర్ డిఐపిఆర్ఓ తో పాటు కమిటీ సభ్యులైన మీడియా ప్రతినిధులు, అధికారులు, కె. చంద్రరావు, బి. కొండలరావు, వై. నాగేశ్వరరావు, వై. సన్యాశినాయుడు, బి.గోపీనాథ్ రావు, ఎం. వెంకటరావు పట్నాయక్, ఎ. వెంకట అప్పారావు, పి. నాగశ్రీనివాసరావు, ఎస్. ప్రసాద్ బాబు, బి. ఈశ్వరరావు, పి. గిరిబాబు, ఆర్టీసీ డిపిటిఓ వి.ప్రవీణ, డీఎం హెచ్వో ఎం.హైమావతి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పి.సుజాత పాల్గొన్నారు. జీవో.ఎం.ఎస్. నెం.84, అందులో పేర్కొన్న నిబంధనలు, జర్నలిస్టుల అర్హతలు తదితర అంశాలపై చర్చించారు. ముందుగా కన్వీనర్ డిఐపిఆర్ఓ ఎస్.వి. రమణ అజెండా అంశాలను కమిటీకి వివరించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, ఇతర అంశాలను తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు 402 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అందాయని చెప్పారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన సమావేశంలో 389 ప్రతిపాదించగా 351కి కమిటీ ఆమోదం లభించింది. ప్రింట్ మీడియా నుంచి 236, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 115 దరఖాస్తులు అర్హత పొందాయి. వివిధ కారణాల వల్ల 38 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగులు, లాయర్ లు,టీచర్లు గా పనిచేసే వారు ఉన్నట్లయితే వారి సమాచారం తెలిపితే వారి అక్రెడిటేషన్ నిలుపుదల చేస్తామన్నారు. పోలీసు కేసులు నమోదై ఉన్న జర్నలిస్టుల విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

## కొనసాగుతున్న పిఎసిఎస్ ఉద్యోగుల సమ్మె

- ప్రభుత్వంలో కానరాని స్పందన.. డిసిసిబి బ్యాంక్ ఎదుట నిరసనకారుల ధర్నా
- స్తంభించిన సొసైటీలు లావాదేవీలు డిపాజిటర్ల గొగ్గోలు.. అయోమయంలో రైతు రుణగ్రస్తులు

**అనకాపల్లి ఫిబ్రవరి18( ప్రభాతవార్త)**



సమస్యలు పరిష్కారం కోరుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన ముకుమ్మడి సమ్మె బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. సమ్మెను ఉధృతం చేసే చర్యల్లో భాగంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అనకాపల్లి బ్రాంచ్ ఎదుట ఉమ్మడి విశాఖ జిల్లాల పీఏసీస్ ఉద్యోగుల సమైక్య నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కారం కోరుతూ నినాదాలు చేశారు. వేతన సవరణ జరగాలని, తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తదితర ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా విశాఖ జిల్లాలోని 98 పిఎసిఎస్ లలో పనిచేసే 354 మంది ఉద్యోగులు మూకుమ్మడి సమ్మెకు దిగారు. దీంతో సొసైటీల వ్యాపార లావాదేవీలు స్తంభించిపోయాయి. ఆర్థిక సంవత్సరం ముగియనున్న తరుణంలో చేపట్టిన సమ్మె వల్ల తీసుకునే రుణాలు చెల్లించే మార్గం లేక, గడువు మీరితే 0 వడ్డీ రాయితీ కోల్పోతామని రైతులు కలవరం చెందుతున్నారు. రైతుల నుండి ధాన్యం విక్రయాలు నిలిచిపోయాయి. సొసైటీల లో ని ఎరువుల దుకాణాలు మూతపడ్డాయి. సహజంగా రైతులు ఆర్థికపరమైన సేవలు అన్ని సహకార సంఘాల ద్వారానే పొందుతుంటారు. ఉద్యోగుల సమ్మెతో వారిలో అయోమయం నెలకొంది. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అనకాపల్లి బ్రాంచ్ వద్ద నిర్వహించిన ధర్నాలో జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జి రమణ తదితరులు మాట్లాడుతూ 2019 తర్వాత జాయిన్ అయిన పిఎసిఎస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి. గ్రాడ్యుటి సొమ్ము ఐదు లక్షలకు పెంచాలి. డ్యూటీ పద్దులను రద్దు చేయాలి తదితరు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు సంఘం గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. సంఘం జిల్లా నాయకులు వై లక్ష్మణరావు, లోవరాజు, జగన్, ఈశ్వరరావు అనకాపల్లి జిల్లా లోని పిఎసిఎస్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చెరువులు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి.. సంపద కేంద్రాల వైఫల్యం

**(రాంబిల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం గోవింద పాలెం గ్రామంలో చెరువులు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయి, చెరువుల్లో, చెట్ల కింద, నేల మీద ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, నీటి సీసాలు, ప్యాకెట్లు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి, నావికాస్తావరం ప్రాజెక్టుకు సమీపంగా ఉన్న నాలుగు పంచాయతీల్లో ఆయా గ్రామాల ప్రజలతో పాటుగా వలస కార్మికులు అధిక సంఖ్యలో ఉంటున్నారు, కొందరు స్థానికేతరులు వలస కార్మికుల కోసం భారీ విస్తీర్ణంలో రేకుల షెడ్ లు నిర్మించారు, గత ఐదేళ్లుగా వీటికి పంచాయతీ పన్ను లు కూడా విధించడం లేదు, ఇదే స్థాయిలో వ్యాపార దుకాణాలు వెలిసాయి, సంపద కేంద్రాలు ఉన్నా చెత్తను తెచ్చి సమీపంగా ఉన్న మంచినీటి చెరువుల్లో పడేస్తున్నారు, గోవిందపాలెం, కొత్తపేట గ్రామాలకు సర్వేనెంబర్ 170లో 9.70 ఎకరాల విస్తీర్ణంలో రెండు చెరువులు ఉన్నాయి. 2008లో గ్రామీణ ఉపాధి పథకం మండలంలో అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈ చెరువుల్లో పలు దఫాలుగా సుమారు కోటికి పైగా ఖర్చు



చేసి పూడికలు తీశారు, చెరువుల్లోకి నీరు చేరే కాలువలు కప్పేయడంతో అవి బోసిపోతున్నాయి, గోవిందపాలెం సమీపంగా కొందరు చెత్తను చెరువులో వేస్తున్నారు, దీని వల్లనే మూడు అంతస్తుల భవనం నుంచి ప్రధాన రహదారిని తవ్వేసి చెరువులోకి పైపులు నిర్మించారు, ఆ భవనం బాత్రూంలో నుంచి వచ్చే వ్యర్థ జలాలు చెరువులోకి విడిచి పెడుతున్నారు, రహదారిపై వెళ్లే వారు ముక్కుమూసుకుని దుర్గంధంతో మూసుకోవాల్సిందే, అంతటా వాసన వస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని కొందరు గ్రామస్తులు వాపోతున్నారు, ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కె. హారిష్ వద్ద ప్రస్తావించగా చెరువులోకి వ్యర్థ జలాలు వెళ్లకుండా కట్టడి చేసే కొందరు గ్రామ పెద్దల తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు, సంపద కేంద్రం ఉన్న క్లాప్ మిత్ర ఒక్కరే ఉండటంతో వ్యాపారులు పడేసే చెత్తను తరలించేందుకు ఇబ్బందుల ఉన్నాయని ఆయన చెప్పారు, వ్యర్థ జలాల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కార్యదర్శి తెలిపారు.

## ఆర్.టి.సి కాంప్లెక్స్ స్వాధీనం చేయాలన్న పిర్యాదు పై విచారణ

**(ఎస్.రాయవరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త)**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టర్, జిల్లా ప్రజా రవాణా అధికారికి కు మండల లోని ఎస్.పి.పి బొలిశెట్టి గోవిందరావు, సోమిరెడ్డి రాజు లను కలిసి పిర్యాదు చేయగా బుధవారం ఈ పిర్యాదు పై అనకాపల్లి డిపో మేనేజర్ అనుమంత్రి పిర్యాదు పై కాంప్లెక్స్ పరిసరాలను పరిశీలించి.విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిర్యాదుదారులైన వైస్ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు, సోమిరెడ్డి రాజు లను కలిసి ప్రస్తుతం ప్రాథమిక దర్యాప్తు చేయడం జరిగిందని, జిల్లా ప్రజా రవాణా అధికారికి పిర్యాదు పై పూర్తి స్థాయి విచారణ చేసి కాంప్లెక్స్ కలప తయారు చేయు వ్యక్తికి.పాపు నిర్వహిస్తున్న వ్యక్తిని త్వరలో ఖాళీ చేయించి నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది డి.శంకరరావు.తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు...

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**





జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద బుధవారం ఉదయం బస్సు బైక్ ఢీ కొట్టిన సంఘట నలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. కొక్కిరాపల్లి నుండి ఎలమంచిలి పట్టణంలోకి ద్విచక్ర వాహనం పై వస్తున్న వాహనాన్ని ఎలమంచిలి పట్టణం నుండి అనకాపల్లి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద బైకును ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాగా వీరిని అంబులెన్స్ లోని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలు అయిన వారి వివరాలు తెలియ రాయవలసి ఉంది.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు...

- తరచూ జరిగే ప్రమాదాలు జరిగే ప్రదేశాలు గుర్తింపు...

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



ఎలమంచిలి జాతీయ రహదారి తరచూ జరిగే ప్రమాదాల ప్రదేశాలను గుర్తించి అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలను రూరల్ ఎస్సై ఉపేంద్ర, అనకాపల్లి రవాణా శాఖ అధికారి, నేషనల్ హైవే అధికారి ప్రదేశాలను గుర్తించారు. అనంతరం అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్షించారు.

## వరాహనది రక్షణ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలి: ఎస్సీ అప్పలనాయుడు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 18 ప్రభాత వార్త)**



వరాహనది గట్టు రక్షణ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఇరిగేషన్ (జల వనరుల శాఖ)ఎస్సీ అప్పలనాయుడు ఆదేశించారు. బుధవారం సోముదేవపల్లి రక్షణ గోడ నిర్మాణ కొరకు 9.9 కోట్లు మంజూరు కావడంతో వీటి డిజైన్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. వరాహనది రక్షణ కూడా కట్టడంతోపాటు మూలపాలెం పాడైన గ్రోయిన్. కాలువలు గతంలో పోయిన కాలువ నిర్మాణాలు కూడా పరిశీలించి వీటితోపాటు వాటిని కూడా నిర్మించాలని ఆయన అన్నారు.కాలువల ద్వారా నీరు ప్రవహించి పనులు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈయన వెంట ఏఈ భాను సూర్యం. డి ఇ.సురేష్ కుమార్. ఏ.ఇ.భాను. తెలుగుదేశం మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం. జనసేన నాయకులు పులి సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి సబ్ రిజిస్టర్‌కు జిల్లా రిజిస్టర్‌గా పదోన్నతి

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



నక్కపల్లి సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న చెన్న నరసింహామూర్తికి జిల్లా రిజిస్టర్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు చెన్న నరసింహామూర్తికి అల్లూరి సీతారామరాజు జిల్లా కి కేటాయించారు. నరసింహామూర్తికి జిల్లా రిజిస్టర్ గా పదోన్నతి లభించడం పట్ల నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది దస్తావేజులేఖర్ల సంఘం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సీనియర్ అసిస్టెంట్ సిలార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఏం.ఏం నాయక్‌ను కలిసిన గిరిజన ఉద్యోగుల సంఘం

**పాడేరు,ఫిబ్రవరి18, ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మెగా దీఎస్సీ లో నియామకం పొందిన ఎస్జీ లటి లను డిప్యూటీ వార్డెన్‌లుగా నియమించిన నేపథ్యంలో అప్రెంటిస్ కూడా పూర్తి చేయని ఉపాధ్యాయులను డిప్యూటీ వార్డెన్లుగా నియమించడం సరికాదని వారికి నియామకం రద్దు చేయమని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి తెలియజేసారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా ను జోన్ వన్ లోనే కొనసాగించాలని జోన్ 2 లో కలపడం వలన కలిగే నష్టాల గురించి ఏం ఎల్ సి గాదె శ్రీనివాస్ నాయుడు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు మసాడ ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, ప్రసాద్ పడల్ పాల్గొని వివరించారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న నలుగురు అరెస్టు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో బోయ పాడు జంక్షన్ వద్ద జాతీయ రహదారి ప్రక్కన బుధవారం సాయంత్రం బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న నలుగురుని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భం గా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరూ కూడా బహిరంగంగా మద్యం సేవించకూడద న్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి, గ్రామీణ రహదారుల్లో బహిరంగ మద్యం తాగితే వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 24న అరకువ్యాలీలో గిరిజన హిందూ సమ్మేళ్నన

**అరకులోయ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:**



ఈ నెల 24 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి అరకు వ్యాలీ లో కొలువుదీరి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో గిరిజన హిందూ సమ్మేళన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఉప మండలి కార్యకర్తలు పేర్కొన్నారు.హిందూ సమ్మేళనంకు సంబంధించిన పోస్టర్ ను బుధవారం అరకు వ్యాలీలో ఆవిష్కరించారు.గిరిజన హిందూ సమ్మేళనంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం,భజన,థింసా గుమ్మలాట,కనుల పండువగా నిర్వహించ నున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ గిరిజన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ప్రాంత శారీరక్ ప్రముఖ ముఖ్య అతిథిగా చంద్రశేఖర్,స్వామి రాధామనోహర్ దాస్ హాజరు అవుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## సబ్ జైలు సందర్శించిన జిల్లా న్యాయ శాఖ అధికారి

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



పట్టణంలోని సబ్ జైలు ను న్యాయశాఖ అధికారి బుధవారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాదర్శి ఆర్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడు తూ నిందితులను కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఉచిత న్యాయ సహాయం కావాలంటే వారికీ ప్రభుత్వ వకీలను కేటాయించి బెయిలు పెట్టిస్తాం అని తెలిపారు. జైల్లో ఆరోగ్య సమస్యలు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయ్ కూమర్, ప్రిజన్ డాక్టర్ హాజరయ్యి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఒక గోల్ అనేది పెట్టుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ జి వి విజయలక్ష్మి బాలికల ఉద్దేశించి బాలి బాలికలు బాగా చదువుకోవాలని ఇంటికి స్కూల్ కి మంచి పేరు తేవాలని అన్నారు. గురుకుల పాఠశాల వంట శాలను కూడా పరిశీలించారు. భోజనం వసతులు గురించి ఆరాతీసి మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. సబ్ జైలు హెడ్ వార్డెన్ పి సుబ్బారావు, ప్రిజన్ లీగల్ ఎయిడ్ లాయర్లు పివి రమణ, హరి శంకర్ రావు, ప్యానెల్ లాయర్ టి. నూకరాజు, పారా లీగల్ వాలంటీర్ కోసూరు చిరంజీవి,స్కూలు ఉపాధ్యాయులు, జైలు సిబ్బంది, న్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఎస్సై నాని

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**



రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముంచంగిపుట్టి ఎస్సై పి నాని అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ముంచంగిపుట్టు ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు మండలంలోని కీలక ప్రాంతాలైన బస్టాప్ వద్ద ఒకటి మరియు పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద మరొకటి భారీ ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి. నాని మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.

## రైతుల అవసరాలకు గ్రోమోర్‌లో 40 టన్నుల యూరియాని

**అడ్డతీగల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాలోని అడ్డతీగల ప్రాంత రైతులకు శుభవార్త. అడ్డతీగల గ్రోమోర్ కేంద్రంలో 40 టన్నుల యూరియా ఎరువు అందుబాటులో ఉన్నట్లు గ్రోమోర్ మేనేజర్ బేలం వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం సాగు సీజన్ ఉత్సాహంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరాను సమృద్ధిగా ఉంచినట్లు పేర్కొన్నారు. యూరియా కొరతపై రైతుల్లో నెలకొన్న ఆందోళనలను నివారించేందుకు తగిన నిల్వలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు వెంట తీసుకుని వచ్చి, ఒక్కొక్కరికి గరిష్టంగా రెండు బస్తాల యూరియా తీసుకోవచ్చని తెలిపారు. సరఫరా ప్రక్రియ పారదర్శకంగా, ముందస్తు నమోదు ప్రకారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై జాగ్రత్త సుమీ...!

- చింతలపూడిలో పోలీసు అవగాహన కార్యక్రమం

**కొయ్యూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని చింతలపూడి గ్రామంలో బుధవారం కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ, సిబ్బంది గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం మరియు డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు, మహిళలపై నేరాలు, చట్టపరమైన రక్షణలు గంజాయి అక్రమ రవాణా, దాని దుష్పరిణామాలు, నాటు సారా తయారీ, రవాణా మరియు వినియోగం వల్ల కలిగే ప్రమాదాలుపై అవగాహన కల్పించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. సమాజ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## మారుమూల మఠం భీమవరంలో వైద్య శిబిరం

**కొయ్యూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని అతి మారుమూల, యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మఠం భీమవరంలో బుధవారం పీహెచ్సీ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్, హెచ్.వి. విజయలక్ష్మి, ఎంపిహెచ్ఇఓ గంగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ జె. ఆనంద్, తదితర వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు మందులు అందజేశారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహణ పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## 140 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

: కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,ఫిబ్రవరి18, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి విడత సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 20262027 ద్వైవార్షిక కాలానికి అక్రిడిటేషన్లు కోరుతూ, మీడియా సంస్థలు, వారి ప్రతినిధుల నుండి అందిన 169 ధరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు ప్రకారం కమిటీ పరిశీలన చేసి అర్హులైన 140 మందికి అక్రిడిటేషన్ల జారీకి ఆమోదించింది. అక్రిడిటేషన్లు ఆమోదించిన జర్నలిస్టులు అందరికీ త్వరలోనే అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను జిల్లాలో అర్హులైన వారందరికీ సమగ్రంగా అందేలా చర్యలు గైకొంటున్నామని, సమాజాభివృద్ధి, జిల్లా ప్రగతి కొరకు జర్నలిస్టులు తమ వంతు భూమికను నిబద్ధతో చైతన్యవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్ కన్వీనర్, డిఐపిఆర్ఓ కె బాల మాన్ సింగ్ వర్చువల్ లో, డివిజనల్ పి ఆర్ ఓ కే. వెంకట్రావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం బస్టాండ్ అభివృద్ధి పరిచే విధంగా చర్యలు...!

కూనవరం ఆర్టీసీ డిఎం సుచరిత

**కూనవరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా మండల కేంద్రమైన కూనవరం బస్టాండ్ ను అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఈ మేరకు 5 లక్షల రూపాయల వ్యయంతో బస్టాండ్ ఆవరణను సిమెంట్ తో నిర్మించడం జరుగుతుందని గోకవరం ఆర్టీసీ డిఎం సుచరిత అన్నారు. స్థానిక బస్టాండ్ ను బుధవారం రోజున ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. బస్టాండ్ ఆవరణ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, అలాగే అదనంగా టాయిలెట్ ఏర్పాట్లు చేసేందుకు కూడా తాము ఉన్నతాధికారులకు నివేదికను పంపనున్నట్లు వివరించారు. ప్రస్తుతం రూట్లలో తిరుగుతున్న బస్సులనే వినియోగించుకోవాలని, అదనంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ఆమె అన్నారు. ఉదయం భద్రాచలం వెళ్లే బస్సు సర్వీస్ టైమింగ్ మార్చాలని, కొన్ని సర్వీసులు టైమింగ్స్ ను మార్చాలన్న సూచనకు ఆమె తప్పకుండా కొన్ని సర్వీసుల టైమింగ్ మార్చడం జరుగుతుందన్నారు. ఆమె వెంట ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి. ఎస్. ఐ. శివకుమార్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



రోడ్డుభద్రతా నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్ వాహనదారులకు అవగాహనను కల్పించారు. బుధవారం దూసరపాము జంక్షన్ వద్ద రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను చేశారు. వాహనదారులకు ఎస్. ఐ శివకుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను దరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు లేకపోవడం, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. ఓవర్ స్పీడ్ వంటి మోటార్ వెహికల్ చట్ట ఉల్లంఘనలను గుర్తించి, సంబంధిత వాహనదారులపై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం ఎంవీ చలాన్లు వాట్సాప్ గవర్నన్స్ ద్వారా విధించబడినని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ: యాచకుడు మృతి

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**

మండలంలోని కాగిత వేంపాడు టోల్ ప్లాజా జాతీయ రహదారిపై ట్రాక్టర్ ఢీకొట్టిన సంఘటనలో ఒక యాచకుడు మృతి చెందినట్లు పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి జాస్ హోటల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి 50 సంవత్సరాలు పైబడి ఉంటుంది. ఆ వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ జూ రెడ్డి మురళి తెలిపారు. మృతుడి వివరాల కోసం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి మార్చరీలో భద్రపరచడం జరిగిందని చెప్పారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలి



గరివిడి ఫిబ్రవరి,18 ప్రభాత వార్త

విద్యార్థులు విద్య తో పాటు క్రీడల్లోనూ రాణించాలని గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు కోరారు. గరివిడి ఉన్నత పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు, క్రీడాకారులకి 20 వేల రూపాయల విలువ చేసే క్రీడా పరికరాలను కొండ పాలెం (గరివిడి)మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ సమకూర్చారు. ఉప సర్పంచ్ అందించిన క్రీడా సామగ్రి విద్యార్థుల కు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న వాకాడ మాట్లాడుతూ విద్యార్థులు మెదడు చురుకుగా పని చేసేందుకు ఆటలు ఆడాలన్నారు. క్రీడా పరికరాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బమ్మిడి కార్తీక్ ఉదారతకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పి.కుమార్, కొండ పాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ ,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పల్లా రాంబాబు,బడిగంటి బంగార్రాజు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు ప్రభృతులు పాల్గొన్నారు.

## ముంజేరు బాధ్యులపై చర్యలు కోరుతూ హైకోర్టు ని ఆశ్రయిస్తాము

### ఎపి దళిత మహా సభ జిల్లా అధ్యక్షులు గంటాన



గరివిడి ఫిబ్రవరి,18 ప్రభాత వార్త

నెల్లిమర్ల నియోజకవర్గం,భోగాపురం మండలం ముంజేరు పంచాయతీ సిద్దార్థ ఎస్ సి కాలనీ లో చోటుచేసుకున్న వివాదం లో బాధ్యులైన అధికారులు, అగ్రవర్ణాల పై చర్యలు కోరుతూ రాష్ట్ర హైకోర్టు ని ఆశ్రయిస్తామని ఆంధ్రప్రదేశ్ దళిత మహా సభ జిల్లా అధ్యక్షులు, సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు వెల్లడించారు. గరివిడి లో ఆయన పాత్రికేయులు తో మాట్లాడుతూ నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి కనుసన్నల్లో అధికారులు పనిచేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులస్తుల వాడిన మురికి నీరు రహదారులు, భవనాలు రహదారి పక్కనుండి చాకలి గెడ్డకు వెళ్ళేదని, అయితే ఆ మార్గాన్ని మూసి గ్రామానికి కిలోమీటరు ఎత్తులో ఉన్న ఎస్ సి కాలనీ వైపు మురికి నీరు మళ్లించేందుకు ప్రయత్నించడం కులఅహంకారానికి నిదర్శనమని ఆయన ఆక్షేపించారు.ముంజేరు దళితులపై పెట్టిన అక్రమ కౌంటర్ కేసులు తక్షణమే ఎత్తివేయాలని, ఎస్సీ అట్రాసిటీ కేసులో ఉన్న ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని,గ్రామంలో సాంఘిక బహిష్కరణ లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని, ముంజేరు ఘటనను తప్పుదోవ పట్టించిన భోగాపురం సి ఐ, డిఎస్పీ లపై చర్యలు తీసుకోవాలని,ఉద్దేశ్యపూర్వకంగా మళ్లించిన మురుకి నీటిని పాత కాలువ గుండా మురికి నీరు పంపించాలని గంటాన డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు బాధ్యులైన ఉన్నతాధికారులు,పాలకులు పై హైకోర్టు ని ఆశ్రయించనున్నామని ఆయన స్పష్టం చేశారు.

## పూసపాటిరేగ జూనియర్ కళాశాలకు ఉపాధి కోర్సులు మంజూరు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రం పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026- 27 విద్యాసంవత్సరం నుంచి ఎం. పి. హెచ్. డబ్ల్యు (ఎఫ్ ) (ఏ. ఎన్. ఎం) కోర్సు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద హనుమంతరావు వెల్లడించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్ అకడమిక్ విద్య తో పాటు కొన్ని ఉపాధి కోర్సులను కూడా అమలు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ఈ కళాశాలలో మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ ఉపాధి కోర్సులను కూడా యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఏ ఎన్ ఎం కోర్స్ కేవలం మహిళలకు మాత్రమేనని డాక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కళాశాలకు 40 సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తమ అభ్యర్థన మేరకు సిపిఎఫ్ కంపెనీ యాజమాన్యం జూనియర్ కళాశాల భవనాలకు రంగులు వేసేందుకు అంగీకరించిందని, ఆ కార్యక్రమం త్వరలో జరుగుతుందని అన్నారు. అలాగే ఆ కంపెనీ యాజమాన్యం కళాశాలలోని ఇంటర్మీడియట్, ల్యాబ్ టెక్నాలజీ, ఏఎన్ఎం కోర్సుల ల్యాబ్ పరికరాలను కూడా సమకూర్చడానికి ముందుకు వచ్చిందని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో 200 మంది విద్యార్థులను ఇంటర్లో చేర్పించడమే తమ లక్షమని డాక్టర్ హనుమంతరావు తెలిపారు. ఇందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించాలని అన్నారు. తమ కళాశాల లో అధ్యాపకులు అంకిత భావంతో పనిచేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. కళాశాల ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకు వినతి పత్రం అందజేశామని, ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, నిధుల మంజూరుకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశారని హనుమంతరావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలలో ఫైర్ మ్యాన్ హరికృష్ణకు పతకాలు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నెల్లిమర్ల కు చెందిన మాజీ సైనికుడు, చీపురుపల్లి ఫైర్ స్టేషన్ లో పనిచేస్తున్న ఫైర్ మాన్ ఎస్. హరికృష్ణ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో ఇటీవల జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. జబల్పూర్ లో జరిగిన 45వ అఖిలభారత మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో 45 ప్లస్ వయస్సు క్యాటగిరి లో పాల్గొన్న హరికృష్ణ 1500 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకాన్ని, 4ఇ100 రిలే పరుగుపందెంలో రజిత పథకాన్ని సాధించారు. రెండు దశాబ్దాల పాటు ఆర్మీ సైనికుడిగా పని చేసిన హరికృష్ణ ఉద్యోగ విరమణ అనంతరం ఫైర్ మాన్ గా ఉద్యోగంలో చేరారు. జబల్పూర్ పోటీలకు ముందు గుంటూరు జిల్లా పెదనందిపాడు లో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో 400 మీటర్లు, 1500 మీటర్లు, 5000 మీటర్లు,4ఇ100 రిలే పరుగు పందెం పోటీలలో హరికృష్ణ నాలుగు బంగారు పత కాలను సాధించి సంచలనం సృష్టించి రాష్ట్ర జట్టు తరుపున జాతీయస్థాయి పోటీలకు వెళ్లారు. అలాగే రాజస్థాన్ లోని ఉదయపూర్ కేలగాన్ లో జరిగిన 1వ అఖిలభారత ఫైర్ సర్వీస్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్న హరికృష్ణ 1500 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించారు.హరికృష్ణ జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం పట్ల జిల్లా అగ్నిమాపకశాధికారి బీవీ రామ్ ప్రకాష్, చీపురుపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం సాంబమూర్తి, సహచర సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఈ ప్రాంతానికి, అగ్నిమాపక దళ శాఖకు కీర్తి ప్రతిష్టల పెంచాలని ఆకాంక్షించారు.

## విద్యుత్ షాక్‌కు గురైన వివాహితుడు మృతి..

### పెళ్ళి రోజే అంతిమయాత్ర..అవయవాలు దానం.. కొందరికి ప్రాణం పోసిన మహానుడు ఆయనే చిరంజీవుడు..



శృంగవరపుకోట,ఫిబ్రవరి18,ప్రభాతవార్త

పొట్ట కూటి కోసం కూలీ పనులు, అందులో ప్రమాదంతో కూడుకున్న విద్యుత్ పనులు.ఇక ఏముంది ఏక్షణంలో ఏప్రమాద మైనా జరగొచ్చు.అదే ప్రమాదం ఒక వివాహిత యువకుడుకు జరిగింది.మండలంలో బొడ్డవర గ్రామానికి చెందిన మాసాద కొండబాబు ఆలియాస్ భాను (33) అనే యువ వివాహితుడు అదే మండలానికి చెందిన విద్యుత్ శాఖలో కొందరు ఉద్యోగుల వద్ద కొంత కాలంగా తాత్కాలికంగా విద్యుత్ పనులు చేస్తున్నాడు.ఈనెల 13వ తేదీన మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ రాయవానిపాలెంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం కోసం విద్యుత్ ఉద్యోగుల ఆదేశాలతో భాను స్తంభ ఎక్కాడు.ఆసమయంలో భాను షాక్ కు గురై హఠాత్తుగా కిందకు పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయాలతో పాటు శరీరంలో పలు భాగాలు బాగా దెబ్బ తిన్నాయి.ఘటన జరిగిన అనంతరం స్థానికలు వెంటనే స్పందించి భానును ఎస్.కోట ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెదడుకు శస్త్రచికిత్సలు చేసి ఇంకా మెరుగైన వైద్యం కోసం విశాఖలోని విశాఖ డైరీ(కిమ్స్) ఆసుపత్రికి తరలించారు.అక్కడకూడా పరిస్థితి విషమించడంతో ఇక మరణం సాధ్యమని ఆసుపత్రి వైద్యులు చెప్పడంతో వైద్యుల సూచనల మేరకు భాను అవయావాలు దానానికి వారి కుటుంభ సభ్యులు అంగీకరించారు.

### పెళ్ళి రోజే అంతిమయాత్ర..

బొడ్డవర గ్రామానికి చెందిన భాను అదే గ్రామానికి చెందిన జాగరపు రమణీ కొంత కాలంగా ప్రేమించుకొని వారి ఇరు కుటుంభాలు ఒకటై ఇద్దరికీ వివాహం జరిపించారు.భాను భార్య రమణీ ప్రస్తుతం సచివాలయంలో ఉద్యోగం చేస్తుంది.ఆమె నాలుగు నెలల గర్భిణీతో ఉంది.ఈనెల 18వ తేదీన భాను రమణీల పెళ్లి రోజు కావడం అదే రోజు భాను అంతిమయాత్ర జరగడంతో భాను భార్య రమణీ వారి కుటుంభం సభ్యులు స్నేహితులలో విషాదఛాయలు అలుముకున్నాయి.బుధవారం గ్రామంలో జరిగిన భాను అంతిమయాత్రలో పలు గ్రామాల నుంచి వేల సంఖ్యలో విశేష జనసందోహం పాల్గొనడం విశేషం.భాను భౌతికంగా మరణించినా చిరంజీవిగా భూలోకంలో జీవించే ఉన్నాడనడంలో ఎటువంటి సందేహం లేదు.కుటుంభం సభ్యులు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జేఈఈ మెయిన్స్-1లో సత్తా చాటిన గ్లోబల్ స్కూల్ విద్యార్థులు

రామభద్రపురం, ఫిబ్రవరి18,ప్రభాతవార్త



GENJI BHARATH KUMAR
D.O.P 30.08.2023

నిన్న విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ -1ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగువారి ప్రతిభ కనిపించింది.స్థానిక మండల కేంద్రంలోని గ్లోబల్ వ్యూ స్కూల్ మొదటి సిబియస్ఈ బ్యాచ్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ -1ఫలితాల్లో తమ సత్తా చాటారు.2023-24విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన గెంజి భరత్ కుమార్,రుంకాన జ్ఞానదీప్,కొల్లి యతీష్ కుమార్,కిర్ల నవదీప్, పూజారి జస్వంత్ లు ఉత్తమ ప్రతిభ కనపర్చారని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు గుర్తింపు తీసుకొని వస్తారని ఆశీస్తూ పాఠశాల కరస్పాండెంట్ పి.వేంకటరమణ, డైరెక్టర్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తమ అభినందనలు తెలిపారు.

## అన్ని కార్యక్రమాలు మెలకువగా చేయాలి : ఎంపిడివో రత్నం



రామభద్రపురం, ఫిబ్రవరి,18 ప్రభాత వార్త

ఎంపీడీవో తారాపురం గ్రామపంచాయతీ జరుగుతున్నటువంటి ఉపాది హామీ టాంక్ వర్క్ పనులను తనిఖీ చేయడం జరిగినది. గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీచేశారు. సచివాలయం మరియు అంగన్వాడీ కేంద్రము లలో రికార్డులను తనికిచేశారు. ప్రజల వద్ద నుంచి వచ్చిన గ్రీవెన్స్ ను త్వరగా కంప్లీట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సన్యాసిరావు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని సభ్యత్వ నమోదుతో బలోపేతం చేయండి



బొబ్బిలి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జనసేన పార్టీని క్రియాశీలక సభ్యత్వంతో బలోపేతం చేయాలని జనసేన ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత సునీత సభ్యత్వ నమోదు చేసుకొని రెండు కోట్ల విరాళం అందజేసిన. ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు ప్రతి ఒక్క కార్యకర్త చేయాలన్నారు ఉద్యమి జన సైనికులు సాదక్ ఈ ఉద్యమి సాధకు తదితర అంశాలను నూతనంగా పార్టీ నాయకులు పెట్టారని దీని ద్వారా పార్టీ ఆశయాలు బలమైన సాధన కృషి చేయాలని అన్నారు ప్రదాత అంశాలు పెట్టారు. పార్టీ బలోపేతానికి మీరంతా కృషిచేసి ఎక్కువమంది కార్యకర్తలు నమోదు చేయాలన్నారు బలహీన వర్గానికి నా వంతు 50,000 క్రియాశీలక సభ్యత్వ నమోదు సొమ్ము అందజేస్తున్న అన్నారు ఈ కార్యక్రమంలో రామలక్ష్మి లక్ష్మి సంచల గంగాధర్ పైలహరి ట్రావెల్ కిరణ్ పొట్టేడు సురేష్ భాస్కర్ అడబాలు మాకు తదితరు పాల్గొన్నారు.

## ఈ -నారీలకు ఎస్‌జి హెచ్ ఇన్కమ్ ప్రొఫైల్ పైన శిక్షణ

చీపురుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం మండల సమైక్య ఆధ్వర్యంలో గల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు బుధవారం స్థానిక మండల సమైక్య కార్యాలయం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకించి సభ్యుల యొక్క జీవనోపాధుల కు సంబందించి ఇన్కమ్ ప్రొఫైల్ తయారు చేయడం పైన, ఈ - నారీలకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా స్పెషల్ ఆఫీసర్ డి పి ఎం హెచ్ ఆర్, జి సీతారామయ్య హాజరై ఈ - నారీలకు మ్యాప్ చేయబడిన పది స్వయం సహాయక సంఘాలలో గల సభ్యులు అందరికి, వారు చేస్తున్న జీవనోపాధుల వివరాలు వివరించారు. అదేవిధంగా వారికి వ్యక్తిగతంగాను కుటుంబ పరంగాను వస్తున్న నెల వారీ ఆదాయ వివరాలు, ఖర్చులు వివరాలు యాప్ లోనమోదు చేయాలని సూచించారు. 5 రోజులలో వర్క్ పూర్తి చేయాలని చేయాలని వివరించారు. ఏపిఎం ఏపీఎం ఎన్. అప్పలనాయుడు, ఎస్ ఎన్ మేనేజర్ ఎర్నినాయుడు ఎల్సిసి సి దుర్గాప్రసాద్, సీసీలు, ఈ -నారీ లు, వివో ఏ లు పాల్గొన్నారు.



## బొబ్బిలి సబ్ జైల్ తనిఖీ

బొబ్బిలి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి యొక్క ఉత్తర్వులు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ బొబ్బిలి సబ్ జైల్ సందర్శించి తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించినారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసిరి.

జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు .జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీల వివరాలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర ప్రవృత్తిని విడనాడాలని మారుమనస్సు పొంది మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. మరియు స్టోర్ రూమ్ సందర్శించి వంట సరుకులను పప్పు దినుసులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ అకస్మిక తనికి తనిఖీలో భాగంగా సబ్ జైల్ రీపరింటెండెంట్ పాల్గొన్నారు.

## ఆశాజనకంగా మొక్కజొన్న పంట



పాచిపెంట,ఫిబ్రవరి 18 ప్రబాతవార్త

మండలంలో వాణిజ్య పంటలో ఒకటైన మొక్కజొన్న పంట ఈఏడాది ఆశాజనకంగా ఉంది. మండలంలో అధిక విస్తీర్ణంలో ఈ పంట పై రైతులు ఆసక్తి కనపడుతున్నారు. ఏడాదిలో విద్యుత్ పంపుసెట్లు ఉన్న రైతాంగం ఏడాదిలో రెండు పంటలు పండిస్తున్నారు. గతంలో పాచిపెంట మండలంలో పొగాకు పంట విస్తీర్ణంగా రైతులు సాగు చేసినప్పటికీ ,మొక్కజొన్న పంటకు అధికంగా మద్దతు ధర పలకడంతో మంచి లాభాలు రావడంతో పొగాకు పంటను రైతులు విస్మరించారు. మొక్కజొన్న పంట కర్రివలస అమ్మ వలస పీ.కోనవలస విశ్వనాధపురం మోసూరు కురువ నాయుడుపేట మాతుమూరు కోటికి పెంట కేసలి పాచిపెంట పద్మాపురం, పంచాయతీల్లో ఈ పంట విస్తీర్ణంగా రైతులు సాగు చేస్తున్నారు. రైతు మొక్కజొన్న పండించిన వెంటనే ఈ పంట కొనుగోలుకు వ్యాపారులు ముగ్గు చూపడంతో అధిక విస్తీర్ణంలో రైతులు పంటను సాగిస్తున్నారు.

## గణితంలో మేధస్సు పెంపుదలకు పోటీ పరీక్షలు నిర్వహణ



నెల్లిమర్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జరజాపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామానుజన్ గణిత క్లబ్ ఆధ్వర్యంలో నెలవారీగా జరుపుతున్న కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు 20ఐ20 టేబుల్స్ కాంపిటేషన్ మూడు దశల్లో విజయవంతంగా జరిగింది. గణితంపై పట్టు పెంపొందించడం లక్ష్యంగా ఈ పోటీని నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నల్లి నందిని (6వ తరగతి), చింతకాయల హర్షిణి (9వ తరగతి), బోలే జానకిరామ్ (7వ తరగతి)లను ఎంపిక చేసి ప్రధానోపాధ్యాయులు సుసర్ల కామేశ్వరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని కామేశ్వరి మాట్లాడుతూ, గణిత పట్టికలపై పట్టు ఉంటే గణితం సులభమవుతుందని, ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా అభ్యాసం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం రామానుజన్ గణిత క్లబ్ ఇంచార్జ్ శివకు బంగారయ్య ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షులు చంద్రహాసన్, కార్యదర్శి లాస్య, సభ్యుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ తో పాటు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## దివ్యాంగుల దీక్షలకు బంగార్రాజు మద్దతు

భోగాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



భోగాపురం పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు కు భారతరత్న ఇవ్వాలని నియోజ కవర్గంలోని వికలాంగులు మూడు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షకు ఏపీ మార్కెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బంగార్రాజు సంఘీభావం తెలిపారు. బుధవారం ఆ శిబిరాన్ని సందర్శించిన బంగార్రాజు వారికి నిమ్మరసం ఇచ్చిన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ "ఎన్టీఆర్ కేవలం ఒక నటుడు కాదు, ఒక రాజకీయ నాయకుడు కాదు -- ఆయన తెలుగు ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచిన మహానుభావుడు అని అన్నారు. పేదల కోసం రాజ్యాంగ హక్కులను, సంక్షేమ పథకాలను తెచ్చిన మహోన్నతుడని పేర్కొన్నారు. ఆయన చేసిన సామాజిక న్యాయం, మహిళల సాధికారత, రైతుల రక్షణ, బడుగు బలహీన వర్గాల ఉద్ధరణ భారతదేశ చరిత్రలో అంతులేని ముద్ర వేశాయని అన్నారు. భారతరత్న అంటే దేశం ఇచ్చే అత్యున్నత గౌరవ మని. ఆ గౌరవానికి ఎన్టీఆర్ ఎంతో అర్హులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి ,ఏ ఎం సి డైరెక్టర్ గరి వెంకటరమణ ,మండల తెలుగుయువత అధ్యక్షులు సిరివూరి మౌళివర్మ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## లారీ డీ కొని ఒకరి మృతి ఒకరికి గాయాలు

తె ర్లాం ఫిబ్రవరి 18(ప్రభాత వార్త)

మండల పరిధిలోని కూ నాయ వలస గ్రామ కొండ పోలమ్మ గుడి సమీపంలో మంగళ వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఎస్సై సాగర్ బాబు కథనం మేరకు జన్నివలస గ్రామానికి చెందిన చ ప్ప అప్పలస్వామి ( 56) బొడ్డు సీతన్న లు టి.వి.ఎస్ యక్సిల్.మోపెడ్ పై అర్.ఆర్.రోడ్డు పై న వెళుతుండగా కూనాయవలస రోడ్డు దగ్గర ఉన్నగుడి దగ్గరకు వస్తున్న సమయములోవెనకనుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో మోపెడ్‌పై వెనుక కూర్చున్న చప్ప అప్పలస్వామి అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవింగ్ చేస్తున్న బొడ్డు సేతన్న కు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలు తగిలిన అతనిని బాడ సి. హెచ్.సి.ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై న మృతిని కుమారుడు గంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాగర్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



మక్కువ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

సంబర పోలమాంబ అమ్మవారి చదురు గుడి వనం గుడిల వద్ద భక్తులు అధిక సంఖ్యలో అమ్మ వార్లను దర్శించుకున్నారు. నాలుగో మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కు వచ్చినప్పటికీ బుధవారం కూడా అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు ఎదురుగా ఉన్న తోటలలో భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.

## జిందాల్ నిర్వాసితుల సమస్యల పై ఢిల్లీలో విచారణ..

### అధికారుల గైర్హాజరుపై ఎస్టీ కమిషన్ అసహనం..



శృంగవరపుకోట,ఫిబ్రవరి18,ప్రభాతవార్త..

డిల్లీ వేదికగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సమక్షంలో జిందాల్ నిర్వాసితుల సమస్యపై బుధవారం కీలక విచారణ జరిగింది. తమకు అన్యాయం జరిగిందంటూ నిర్వాసితులు చేసిన ఫిర్యాదుపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరగింది.తాజాగా జరిగిన విచారణలో ప్రాధాన్యత సంతరించుకుంది.విచారణకు జిల్లా కలెక్టర్,ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరుకావాల్సి ఉండగా వారు రాకపోవడం ఆర్డీవోను పంపించడంతో కమిషన్ మండిపడింది. మీరు ఎందుకు వచ్చారని ఆర్డీవోను కమిషన్ ప్రశ్నించింది.అనంతరం బాధితుల తరపున స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కమిషన్‌కు వివరణ ఇచ్చారు.ఒకపక్క కోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ రైతులను వారి భూముల నుండి బలవంతంగా తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రెవెన్యూ,పోలీస్ యంత్రాంగం పూర్తిగా కంపెనీకే మద్దతు తెలుపుతున్నాయని ఆరు నెలల క్రితం రైతులను అన్యాయంగా తమ భూముల నుండి బయటకు పంపించేశారని ఎమ్మెల్సీ వివరించారు. తమ ప్రాంతానికి స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని రైతులు ఎస్టీ కమిషన్‌ను కోరారు. జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకుంటేనే తమకు న్యాయం జరుగుతుందని బాధితులు నమ్ముతున్నారు.త్వరలోనే కమిషన్ క్షేత్రస్థాయి పర్యటన చేసి తమ భూములకు సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటుందని నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఈ నారీలకు ఆదాయ ప్రణాళికలపై శిక్షణ



గరివిడి ఫిబ్రవరి,18 ప్రభాత వార్త

ఈ నారీ లకు ఆదాయ ప్రణాళికలపై స్థానిక వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో చీపురుపల్లి నియోజకవర్గ వెలుగు ప్రత్యేక అధికారి సీతా రామయ్య పాల్గొని స్వయం సహాయక సంఘాల ఆదాయ ప్రణాళికలు పై యాప్ పై దిశానిర్దేశం చేశారు. ఈ నారీ లు గ్రామాల్లో గల సంఘాల సభ్యుల జీవనోపాధి, ఆదాయ ప్రణాళికలు కి సంబంధించి సర్వే నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మార్ట్ ఏ పి ఎం గీత, వెలుగు ఎంపీఎం ధనలక్ష్మి, సీసీలు,ఈ నారీలు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి--సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్

కురుపాం, ఫిబ్రవరి18ప్రభాతవార్త.



రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మరియు భవిష్యత్ దృష్టిని కేంద్రంగా చేసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. కోట్లాది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలనే విజన్‌తో ఈ బడ్జెట్ రూపొందించబడిందని ఆమె అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశం చేసే విధంగా, ప్రజల ఆశలు--ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించిందని తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగం, త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, పర్యాటకం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం వంటి కీలక రంగాలను బలోపేతం చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి ఇది ఎంతో లాభదాయకమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం అప్పులతో నెట్టిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, పేదల గృహ కల నెరవేర్చే కార్యక్రమాలకు గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం మరింత మెరుగైన ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు. గిరిజన సంక్షేమం కోసం రూ.9,190 కోట్లు కేటాయించడం హర్షణీయమని పేర్కొంటూ, కురుపాం నియోజకవర్గం మరియు గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక భవనాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను



విజయనగరం, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త ప్రతినిధి ) :

జామి మండలం కలగాడ పంచాయతీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సుమారు రూ. 25 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని విజయనగరం జడ్పీ చైర్ పర్సన్, వైఎస్ఆర్ సీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) బుధవారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, పేదలకు పక్కా గృహాలు, నాణ్యమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేసే నాయకత్వం గతంలో ఎన్నడూ లేదని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో బొత్స సత్యనారాయణ, సహకారంతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగాయన్నారు. అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడుస్తున్నా, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని అని కూడా ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి పథకాలను అందించారని గుర్తు చేశారు. ఎన్నో ఆశలు చూపి ఓట్లు దండుకోవాలని చూసినా, మామిడిపల్లి గ్రామస్తులు ప్రలోభాలకు లొంగకుండా వైఎస్ఆర్ సీపీకి 95% ఓట్లు వేసి అండగా నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీపై నమ్మకం ఉంచిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు

## నేడు జిల్లాకు రానున్న గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు

విజయనగరం, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త ప్రతినిధి

గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు నేడు జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం ఆయన తన బంగ్లాకు చేరుకుంటారు. 20వ తేదీ శుక్రవారం వ్యక్తిగత ఫంక్షన్ లకు హాజరవుతారు. 21వ తేదీన శనివారం ఉదయం సింహాచలం దేవాలయానికి వెళతారు. అదే రోజు సాయంత్రం జొన్నవలస వెళతారు. 22వ తేదీ ఆదివారం ఉదయం కోటలో జరిగే వివిధ దేవ స్థానం ట్రస్టు బోర్డు మెంబర్స్ సమావేశంలో పాల్గొంటారు.అనంతరం కోటలోని మోతి మహల్ ఆడిటోరియంలో మాన్సాస్ విద్యా సంస్థల వాడ్ ఆఫ్ డిపార్టుమెంటు ప్రతినిధులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. 23వ తేదీ సోమవారం ఉదయం విజ్జి స్టేడియంలో పనులను పరిశీలిస్తారు. 24వ తేదీ మంగళవారం ఉదయం బీసెంటు స్కూలు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.

# జీలకర్ర నిజమైనదేనా ?



ఒక్కోసారి మార్కెట్లో దొరికే జీలకర్ర చూసి.. అసలు ఇది నిజమైనదేనా? అనే సందేహం కలుగుతుంది. అలాంటప్పుడు, కల్తీ జరిగిందో లేదో ఇలా కని పెట్టేయండి.

- జీలకర్రని చేత్తో నలిపితే విరగకుండా ఉంటే సహజమైనది. అప్పుడు సువాసన కూడా వస్తుంది. అలా రాకపోతే కల్తీ జరిగినట్లే
- . కొద్దిగా నీళ్లలో జీలకర్రను వేసి నానబెడితే రంగు రాకుండా ఉంటే సహజం.
- వేయించినప్పుడు మంచి సువాసన రాకపోతే.. అనుమానించాల్సిందే!

# ఆమె మనసు బంగారం



**ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి రూ. లక్ష. తాజాగా సినీ నటుడు రజనీకాంత్ ఆమెను ఇంటికి పిలిచి బంగారు గొలుసుతో సన్మానించారు. ఇంతకీ అంతలా ఆమె ఏం చేశారంటే..** తమకున్న కష్టాలకు... డబ్బు, బంగారం దొరికితే బాగుడని ఆశపడుతుంటారు చాలా మంది. పారిశుద్ధ్య కార్మికురాలు పద్మకి అలానే ఓ నగల మూట దొరికింది. ఆమె అనుభవిస్తున్న పేదరికానికి ఆ నగలను చూడగానే సంబరపడిపోవాలి. కానీ ఆమె అలా చేయలేదు. పోలీస్ స్టేషన్‌లో అప్పగించి నిజాయతీ చాటుకున్నారు. పరుల సొమ్ముకు ఆశపడని ఆమె తీరుకు ప్రశంసలు అందుకుంటున్నారు. ఓ ప్రైవేటు సంస్థ తరపున గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పద్మ. 11న టీనగర్‌లో జనవరి విధుల్లో ఉండగా రోడ్డుపై ఓ బ్యాగుని గమనించారు. తెరిచి చూడగా అందులో బంగారు ఆభరణాలు కనిపించాయి. ఆ బ్యాగును తీసుకెళ్లి, పాండ బజార్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు దర్యాప్తు చేసి ఆ నగల బ్యాగును తిరిగి యజమానికి ఉంచారు. అందులోని నగల విలువ రూ.45 లక్షలు. అయినా నిజాయతీగా బ్యాగును అప్పగించిన పద్మను పోలీసులు అభినందించారు. ఈమె గురించి తెలిసి హీరో రజనీకాంత్ తన నివాసానికి పిలిచి బంగారు గొలుసు బహుకరించారు. భారత తపాలాశాఖ తమిళ నాడు సర్కిల్ 'మై స్టాంప్' పథకం కింద పద్మ ఫొటోతో ప్రత్యేక స్టాంపును విడుదల చేసింది. ఇండియా పంపింగ్స్ బ్యాంకు ప్రీమియం సేవింగ్స్ ఖాతాతోపాటు ఆమెకు రూ.15 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించింది. కోవిడ్ సమయంలో పద్మ భర్త సుబ్రమణి మరీనా బీచ్ సమీపంలో పారిశుద్ధ్య పనులు చేస్తుండగా రూ.1.5 లక్షల నగదు దొరికింది. ఆయన కూడా ఆ డబ్బును పోలీసులకు అప్పగించారు. ఈ దంపతుల నిజాయతీని ప్రశంసించిన వాళ్లు లేరంటే నమ్మండి!

# వ్యథ

# అది స్వభావం కాదు, రుగ్మత ప్రభావం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న**: మా కోడలు గత 10 ఏళ్ళుగా స్కిజోఫ్రెనియాతో బాధ పడుతోంది. సైకియాట్రిస్ట్ ద్వారా మందులు వాడుతున్నది. అయితే రోజంతా బద్ధకంగా కూర్చుంటుంది. చెప్పిన పని చేయదు, మాట వినదు. ఆమె వయస్సు 36 ఏళ్ళు, ఆరేళ్ల బాబు ఉన్నాడు. పిల్లవాని మీద కూడా శ్రద్ధ చూపదు. కోపం వచ్చినపుడు వాడిని స్కూలుకు పంపదు. చికిత్సతో పాటు కౌన్సెలింగ్ , వ్యాయామాలు, యోగా, ధ్యానం కూడా మంచిదన్నారు. అయితే ఆమె దేనికి సహకరించడం లేదు. ఆమె స్వభావం మార్చడానికి తగిన మార్గం చెప్పండి- **ఒక సోదరి రాజమండ్రి**

**జవాబు:** అమ్మా మీ కోడలి పరిస్థితి సున్నితమైనది, క్లిష్టమైనది కూడా. 10 ఏళ్లుగా స్కిజోఫ్రెనియా వంటి దీర్ఘకాల మానసిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిలో బద్ధకం, పనుల్లో ఆసక్తి లేకపోవడం, బాధ్యతల్ని తప్పించుకోవడం, పిల్లల పై శ్రద్ధ తగ్గడం లాంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయి. ఇది అమె స్వభావం వల్ల కాదు, రుగ్మత ప్రభావం వల్ల అని గుర్తుంచుకోవాలి. కొన్ని పద్ధతుల ద్వారా మార్పు తీసుకుని రావచ్చు. కొన్ని మందులు అలసట, నిద్రమత్తు, ఆసక్తి తగ్గడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ ఇస్తాయి..సైకియాట్రిస్ట్‌ను కలిసినప్పుడు లక్షణాలు వివరంగా చెప్పండి. డోస్ తగ్గించడం లేదా మందు మార్చడం ద్వారా చాలా మార్పు వస్తుంది.స్కిజోఫ్రెనియా ఉన్నవారిని బలవంతంగా ఏదైనా చేయమంటే ప్రతిఘటన పెరుగుతుంది. కాబట్టి చిన్న చిన్న పనులు మాత్రమే చెప్పండి. ఉదాహరణకు ఐదు నిమిషాలు నడవడం, ఒక కప్పు టీ తయారు చేయడం లాంటివి. అవి చేసినప్పుడు చేసినప్పుడు ప్రశంసించండి. ఇక ఆమెతో పాటు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ చేయిస్తే ఎక్కువ ఫలితం ఉంటుంది. ఆమెకి ఒత్తిడి తగ్గుతుంది, ప్రవర్తన మెరుగవుతుంది. రొటీన్ షెడ్యూల్ తయారు చేయండి ఉదాహరణకు ఉదయం నిద్రలేవడం, టిఫిన్, భోజనం చేయడం,10 నిమిషాల నడక, పిల్లవాడితో 15 నిమిషాలు మాట్లాడడం లాంటివి. షెడ్యూల్ రాసి గోడకు అంటిస్తే మంచిది. పిల్లవాడి బాధ్యత కుటుంబంలో ఒకరు తీసుకోవాలి. పిల్లవాడు అస్థిర వాతావరణంలో పెరగకుండా చూడాలి. ఆమె సహకరించకపోతే "యోగ చేయాలి" అని చెప్పకండి. బదులుగా "మనిద్దరం కలిసి కూర్చొని 5 నిమిషాలు ఊపిరి పీలుద్దాం" అని చెప్పండి. పేరు మార్చితే ప్రతిఘటన తగ్గుతుంది. కోపం వచ్చినపుడు వాదన మాని చెప్పేది విని అర్థం చేసుకోండి.. ప్రశాంతంగా తర్వాత మాట్లాడండి. కోప సమయంలో తార్కికంగా మాట్లాడటం అసాధ్యం. స్కిజోఫ్రెనియా పూర్తిగా నయం కాకపోయినా సరైన మందులు , కుటుంబ మద్దతు , కౌన్సెలింగ్ ఉంటే వ్యక్తి సాధారణ జీవితం గడప గలదు. చికిత్స, కౌన్సెలింగ్,ఆదరణ, సహకారం అందిస్తే ఆమెలో మార్పు తప్పక వస్తుంది.





# సాయి కరుణ కిరణం

మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును. ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్నితెలుసుకోలేక పోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రులందు సుఖంగా నిద్రించసాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్ గోండ్కరుకు చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్టరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారా మాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డ నుంచి, ధునికి ఎదురుగా గల సాయి ఫొటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ. ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతాపూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

**- యం.పి.సాయినాథ్**

# బీరకాయ మసాల



కాకర, దొండ, వంకాయల్లో మసాలా కూరి. కూర చేయడం మనందరికీ తెలుసు. బీరకాయలూ ఇందుకు అనుకూలమే. **కావలసినవి :** మూడు బీరకాయలు, కప్పు పల్లీలు, 2 చెంచాల నువ్వులు, పావు కప్పు ఎండు కొబ్బరి తురుము, వెల్లుల్లిపాయ ఒకటి, కారం, ధనియాలపొడి, జీలకర్ర చెంచా చొప్పున, తగినంత ఉప్పు, పసుపు అర చెంచా, కరివేపాకు రెబ్బలు 4, నూనె 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. **తయారీ:** బీరకాయలను కడిగి, గీర పోయేలా పీల్ చేయాలి. వాటిని మూడంగుళాల పొడవున ముక్కలు చేసి.. మధ్యలో నిలువుగా కోయాలి. పల్లీలు, నువ్వులను వేరువేరుగా వేయించాలి. అవి చల్లారాక.. ఎండు కొబ్బరి తురుము, వెల్లుల్లిపాయ, కారం, ధనియాలపొడి, జీలకర్ర, ఉప్పు, పసుపు చేర్చి మెత్తగా నూరాలి. ఈ పొడిని బీరకాయ ముక్కల్లో కూరాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ముందుగా కరివేపాకు.. అది వేగాక.. బీరకాయ ముక్కలు వేసి కలియతిప్పాలి. అందులో ఇంకా మిగిలున్న పల్లీల పొడి కూడా జతచేసి మూతపెట్టాలి. మగ్గిన తర్వాత దించేస్తే.. నోరూరించే ఖీబీరకాయ మసాలా కూర సిద్ధం. వేదన్నంలో ఈ కూర వేసుకుని తింటే మజాగా ఉంటుంది.

# ఏకాగ్రతను పెంచే కుర్చీలు







పిల్ల లంటే అల్లరి... అల్లరంటే పిల్లలు. కుదురుగా ఓ చోట కూర్చుంటేనా! కాళ్లకు చక్రాలు పరుగులు పెడతారు. వీళ్లెక్కడ పడి దెబ్బలు తగిలించుకుంటారోనన్న భయంతో అమ్మలూ ఆ రేసులో భాగం అవుతారు. గడుగ్గాయిలు ఎంత చెప్పినా వినరు సరికదా! వద్దన్న పనే చేస్తారు. భయపెట్టో, దండించో ఒక దగ్గర కూర్చోమన్నా... ఆ భయం ఎంత సేపు ఉండదు, నిమిషాల్లోనే యథాతథం. మీ పిల్లలూ అంతేనా? అలా అయితే వాళ్లకే 'సెన్సరీ చెయిర్లు' బహుమతిగా ఇచ్చి చూడండి. దూకుడు స్వభావం ఉన్న పిల్లల్ని శాంతపరచడానికి ఉపయోగపడతాయి. మృదువుగా, మెత్తగా ఉండి వాళ్లకు సాంత్వన ఇస్తాయి. మెదడును విశ్రాంతి మోడ్‌లోకి తీసుకువెళతాయి. ఈ సెన్సరీ కుర్చీల్లో చాలావరకూ ఎయిర్ ఫిల్లింగ్ టెక్నాలజీతో పనిచేసేవే కాబట్టి పిల్లలకు ఆటవస్తువులుగానూ ఉపయోగపడతాయి. సెల్ఫ్ రెగ్యులేషన్ అలవాటు అవుతుంది. చేస్తున్న పనిపై ఏకగ్రత పెరుగుతుంది. యాంగ్జయిటీ తగ్గి పిల్లలు ప్రశాంతంగా ఉండటానికీ ఉపయోగపడే తాయా కుర్చీలు,పోజిషన్ సరిచేసేవి ఉన్నాయి. ఆన్‌లైన్ వేదికల్లో దొరుకుతున్నాయి. అవసరం అయితే వెతికేయండి మరి!

# తెర

# నాని పుట్టినరోజున 'ది ప్యారడైజ్' రిలీజ్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం తన పాన్ వరల్డ్ సినిమా 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ కాన్వాస్ పై నిర్మిస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు, మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక వేడుకలకు టీమ్ సిద్ధమవుతోంది. అదే రోజున చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'ఆయా షేర్"ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గూస్‌బంప్స్ తెప్పించే ఈ ఇంట్రడక్షన్ ట్రాక్‌తో సినిమా ప్రమోషన్స్‌కు ఘనమైన ఆరంభం ఇవ్వబోతున్నారు మేకర్స్.ఈ పాటను వందలాది డ్యాన్సర్లతో భారీ సెట్లో చిత్రీకరించారు. నాని ఫియర్స్, మాస్సీ అవతార్‌లో కనిపించే ఈ సాంగ్ కోసం రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ పవర్‌ఫుల్ మాస్ ట్యూన్ అందించారు. ఈ చిత్రంలో మోహన్‌బాబు, బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయాల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.సిహెచ్ సాయి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తారు అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.ది ప్యారడైజ్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాల్, స్పానిష్, ఇంగ్లీష్ భాషలలో పాన్‌వరల్డ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# అనిల్ రావిపూడి క్లాప్‌తో సత్యదేవ్, ఫరియా అబ్దుల్లా నూతన చిత్రం




హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సత్యదేవ్ నటిస్తున్న 15వ చిత్రమిది. ఈ చిత్రాన్ని త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మి మినారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. లక్ష్మి మినారాయణ పుట్టంచెట్టి ఫస్ట్ షాట్ కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ నా స్నేహితుడు ప్రొడ్యూసర్ నరేంద్ర మరో మంచి చిత్రాన్ని చేస్తున్నారు. హీరో సత్యదేవ్ గారు ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో నటిస్తున్నారు.ఈ సినిమా ఆయనకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది.డైరెక్టర్ లక్ష్మి మి నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ మా సినిమా జానర్ ఏంటి అని అందరూ అడుగుతున్నారు. అందరి పెదాలపై నవ్వుల పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తున్నాం. రామ్ మిరియాల అన్న మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిరియాల మాట్లాడుతూ మా అందరికీ ఇదొక బ్యూటిఫుల్ ప్రాజెక్ట్. సత్య అన్నతో వర్క్ చేయడం సంతోషంగా ఉంది.

# 'బూకి' అందరూ రిలేట్ అయ్యే సినిమా : విజయ్ ఆంటోనీ



అజయ్ దిషన్, ధనుషా హీరో హీరోయిన్స్‌గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బూకి'. విజయ్ ఆంటోనీ సమర్పణలో శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామంజేయులు జవ్వాజీ నిర్మించారు. సునీల్, లక్ష్మి మిమంచు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే తమిల్‌లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ ని అందుకుంది. తెలుగులో ఈ సినిమా ఫిబ్రవరి 20న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రెస్ మీట్ లో మూవీ ప్రజెంటర్, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ వేడుకకు మంచు లక్ష్మి మి గారు రావడం చాలా ఆనందంగా ఉంది. యాక్ట్రెస్ మంచు లక్ష్మి మి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత శుక్రవారం ఈ సినిమా తమిళ్లో రిలీజ్ అయ్యి అద్భుతమైన రెస్పాన్స్ ని అందుకుంది. ఇది యూనివర్సల్ గా కరెక్ట్ అయ్యే సిని. మా అజయ్ ధనుషా ఇలా మంచి టీంతో కలిసి చేసిన సినిమా ఇది. విజయ్ గారు ఒక సినిమాకి మ్యూజిక్ ఇస్తున్నారంటే ఆ కంటెంట్ అద్భుతంగా ఉంటుంది. హీరో అజయ్ దిషన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మార్గన్ లో నా నటన ఇష్టపడడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. హీరోయిన్ ధనుషా మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది నా ఫస్ట్ సినిమా. హీరోయిన్ అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనీ గారికి థాంక్యూ. డైరెక్టర్ గణేష్ చంద్ర మాట్లాడుతూ.. నాకు తెలుగు అనుబంధం వుంది. నేను తమిళ్ అబ్బాయిని. విజయవాడ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను. నాకు ఈసినిమా అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనీ గారికి థాంక్యూ. రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ.. మనం ప్రేమించిన అమ్మాయిని ముద్దుగా పిలుచుకునే పేరు బూకి. బ్రేకప్ తో ఈ సినిమా మొదలవుతుంది.

# 'మరకతమణి 2' పూజా గ్రాండ్‌గా ప్రారంభం



2017లో విడుదలై తన మ్యాజికల్ కాన్సెప్ట్, కామెడీతో ఫాంటసీ కామెడీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న చిత్రం మరకతమణి. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా సీక్వెల్ 'మరకతమణి 2' అధికారికంగా ప్రారంభమైంది. శివరాత్రి శుభ సందర్భంగా ఈ చిత్రం షూటింగ్ నిన్న (ఫిబ్రవరి 16, 2026) చెన్నైలో జరిగిన పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. హీరో కార్తీ క్లాప్ కొట్టగా, హీరో ఆర్య, దర్శకుడు వెంకట్ ప్రభు "కెమెరా రోలింగ్, యాక్షన్" అంటూ షూటింగ్ ప్రారంభించారు. యాక్సెస్ ఫిల్మ్ ఫ్యాక్టరీతో అనుబంధం వున్న అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ప్యాషన్ స్టూడియోస్, దంగల్ టీవీ, ఆర్‌డిసి మీడియా, యాక్సెస్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, గుడ్ షో బ్యానర్‌లపై సుధన్ సుందరం, మనీష్ సింఘాల్, దుర్గారం చౌదరి, దేవ్ కెవి దురై నిర్మిస్తున్న ఈ చిత్రానికి గత బ్లాక్ బస్టర్ "మరకతమణి"కి దర్శకత్వం వహించిన ఎఆర్‌కె శరవణ్ దర్శకత్వం వహిస్తున్నారు. మరకతమణి 2లో ఆది పినిశెట్టి, సత్యరాజ్, ప్రియా భవాని శంకర్, నిక్కి గల్రానీ పినిశెట్టి, మునిష్కాంత్, ఆనందరాజ్, డానీ, అరుణ్‌రాజా కామరాజ్, మురుగానందం కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'హే బల్‌వంత్' బ్లాక్‌బస్టర్ హిట్ : సుహాస్

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై "హే బల్‌వంత్' ( హే భగవాన్ చిత్రం టైటిల్ మార్పు) అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నాగారం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశూల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రంకు సంబంధించి నాట్ ఏ టైటిల్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో సందీప్ కిషన్ విచ్చేశాడు. ఈసందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ ఈ ఈవెంట్‌కు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. వంశీ నందిపాటి పేరు గత కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఆయన కాన్ఫిడెంట్ నచ్చుతుంది. సుహాస్ నాకు చాలా ఇష్టం. కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ నన్ను ఎప్పుడూ ఎంకరైజ్ చేసే హీరో సందీప్‌కిషన్‌కు నా కృతజ్ఞతలు. టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేశారు. నా తోటి ఆర్టిస్టులు ఈ సినిమా కోసం ఎంతో హార్డ్ వర్క్ పెట్టారు. అన్నారు.



# 'అమ్మా.. నాకు ఆ అబ్బాయి కావాలి' పాటల రికార్డింగ్ పూర్తి

'అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి".. పాటల రికార్డింగ్ పూర్తి!! సంగీత సంచలనం సాయి



కార్తీక్ స్వర సారథ్యంలో చిత్ర దర్శకుడు శివాల ప్రభాకర్ సింగిల్ కార్డు సాహిత్యం!!.. జి.ఎస్.ఆర్.మూవీ మేకర్స్ పతాకంపై పవన్ మహావీర్ ను హీరోగా పరిచయం చేస్తూ... ప్రముఖ మహిళా వ్యాపారవేత్త జి.శైలజారెడ్డి నిర్మిస్తున్న ముక్కోణపు ప్రేమకథాచిత్రం "అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి".శివాల ప్రభాకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ వినూత్న ప్రేమ కథాచిత్రం షూటింగ్‌కి ముందే పాటల రికార్డింగ్ పూర్తి చేసుకుని సంగీత సౌరభాలు వెదజల్లుతోంది. పవన్ మహావీర్ సరసన సుహాన జంటగా నటిస్తున్న ఈ చిత్రంలోని మరో హీరోయిన్ ను త్వరలో రివీల్ చేస్తారు!! ప్రముఖ సంగీత దర్శకుడు సాయి కార్తీక్ స్వర సారథ్యంలో... దర్శకుడు శివాల ప్రభాకర్ సమకూర్చిన సాహిత్యానికి సుప్రసిద్ధ గాయనీ గాయకులు చిత్ర, హారిణి, బృంద, అరుణ్, సాయి చరణ్, కృష్ణ తేజస్వి గాత్రమందించారు. జి.ఎస్.ఆర్.మూవీ మేకర్స్ అధినేత్రి శ్రీమతి జి.శైలజా రెడ్డి మాట్లాడుతూ.. "మా దర్శకుడు శివాల ప్రభాకర్ ఒక యజ్ఞంలా ఈ చిత్ర రూపకల్పన బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



## 22న శ్రీకాశీ అన్నపూర్ణ దేవి విగ్రహ ప్రతిష్టాపన

కంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
ఈ నెల 22 ఆదివారం శ్రీ కంచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి విగ్రహం ప్రతిష్టాపన జరుగు సందర్భంలో అమ్మవారికి పాయసం సమర్పించే నేపథ్యంలో ప్రతి ఇంటి నుండి పిడికెడు బియ్యం, కొద్దిగా బెల్లం ముందు రోజు అనగా శనివారం సాయంత్రం భక్తులు అమ్మవారి ఆలయానికి తీసుకురావలసిందిగా కంచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## డిజి పురం ఉన్నత పాఠశాల సందర్శించిన ఉప విద్యాశాఖాధికారి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డెప్యూటీ విద్యాశాఖధికారి విలియమ్స్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాల రికార్డులు పరిశీలించి పదో తరగతి విద్యార్థుల 100రోజులు ప్రణాళిక ఏ విధంగా అమలు చేస్తున్నారు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టెన్త్ విద్యార్థులతో సిలబస్, విద్యాప్రణాళికపై కొంత సేపు ముచ్చటించి తగు సూచనలు అందించారు. టెన్త్ విద్యార్థుల ప్రగతిని ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. మధ్యాహ్న భోజన పథకం వంట తీరుని పరిశీలించారు. వంట వారితో మాట్లాడి, భోజనం విషయంలో సుచి, శుభ్రత పాటించి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీ, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, శ్రీధర్ విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సీఆర్పీ గిరి పాల్గొన్నారు.

## ఘనంగా విక్రమపురం సర్పంచ్ మాచర్ల మహేష్ జన్మదిన వేడుకలు

### పలు సేవా కార్యక్రమాలను నిర్వహించిన అభిమానులు


వీరఘట్టం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :
మండలంలోని యువ నాయకులు, విక్రమపురం సర్పంచ్, బిజెపి నాయకులు మాచర్ల మహేష్ జన్మదిన వేడుకలను బుధవారం ఆయన అభిమానులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్య దైవం శ్రీ కోట దుర్గమ్మతల్లి ఆలయంలో మహేష్ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించి, ప్రార్థనలు జరిపారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడ రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేసి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామ ప్రజలు, యువత అంతా కలిసి గ్రామంలో కేకును కట్ చేస్తూ బాణాసంచా కాలుస్తూ, కేరింతలు కొడుతూ మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి నాయకత్వాన్ని గర్వంగా మోస్తూ, ఆధునిక రాజకీయాలకు కొత్త వరవడిని సృష్టిస్తున్న యువ నాయకులు సర్పంచ్ మహేష్ అని వారంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న విద్యుత్ సరఫరా నిలుపుదల

### విద్యుత్ శాఖ ఈఈ నరసింహకుమార్

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండల నౌపడ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న ఈ క్రింది గ్రామాలకు ఫిబ్రవరి 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహకుమార్ బుధవారం తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం, ఎరక్షన్ కొత్త లైన్ పనులు జరుగుతున్నందున ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నౌపడ, హనుమంతు నాయుడుపేట, మూలపేట, మేఘవరం, భావనపాడు, యామలపేట, మర్రిపాడు, ఆకాశలక్కవరం, ఎం.సున్నపల్లి, ఇజ్జువరం పంచాయతీలలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విని యోగదారులు రియల్ చెరువుల యజమానులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామాలను ముస్తాబుగా తీర్చిదిద్దాలి ..మండల ప్రత్యేకాధికారి జి.చిన్నబాబు

సీతంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సీతంపేట మండలంలోని అన్ని గ్రామాలను ముస్తాబుగా తయారు చేయాలని మండల ప్రత్యేకాధి కారి జి.చిన్నబాబు స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఇప్పగూడ గ్రామాన్ని పరిశీలించారు. గ్రామాన్ని ముస్తాబుగా తయారు చేయడంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించి సూచ నలు, సలహాలు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్వాగత ద్వారాన్ని వెదురుతో ఏర్పాటు చేసి, కూర్చోవడానికి వీలుగా బెంచీలను ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నీళ్లు డ్రమ్ములను తొలగించిన కమిషనర్

వార్త ప్రభావం


రాజాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త
రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీనివాసనగర్‌కి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా నీళ్ల డ్రమ్ములను పెట్టడంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడవలసి వస్తుంది అనే కథనానికి మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావు తక్షణమే స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న నీళ్ల డ్రమ్ములను తొలగించి వేశారు. ఈ విధంగా చేయడంతో స్థానికులు అధికారులు తీరుపై హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మృతి

కోటబొమ్మాళి ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):

జలుమూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన గద్దిబోయిన మణికంఠ (15) 10వ తరగతి విద్యార్థి నరసన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన కథనం మేరకు మణికంఠ నిమ్మాడ వసతి గృహంలో ఉంటూ అక్కడ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. అయితే ఈనెల 16న మణికంఠ గావు పండగ కోసం తన స్వగ్రామానికి వెళ్లి ఆదివారం రాత్రి టీవీఎస్ వాహ నంపై వసతి గృహానికి వస్తుండగా నిమ్మాడ ఊడికలపాడు గ్రామాల రహదారిలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన మణికంఠను తన బంధువుల సహాయంతో నరసన్నపేట ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడని మృతుడు తల్లి గద్దిబోయిన రాజులు మంగళవారం అర్ధరాత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు


కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):
మండలం జాతీయ రహదారి కొర్లేవలస పెట్రోల్ బంకు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన కుసుమ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కుసుమ కుమార్ కొత్తపేట నుంచి టెక్కలి వైపు ద్విచక్రవాహనంపై వెలుతుండగా కొర్లేవలస పెట్రోల్‌బంకు సమీపంలో జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది, గాయపడిన కుసుమకుమార్‌ను 108 సహాయంతో టెక్కలి జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ వైద్యులు సూచనలు మేరకు శ్రీకాకుళం ప్రైవేటు ఆస పత్రికి తరలించారు.

## అమరావతిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అనుబంధ కమిటీలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

ఆమదాలవలస, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ అనుబంధ కమిటీల సమీక్షా సమావేశంలో ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, అనుబంధ కమిటీల వ్యవస్థీకరణ, యువత, మహిళల భాగస్వామ్యంపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో పార్టీ అనుబంధంగా ఉన్న వివిధ కమిటీల నిర్మాణం, బాధ్యతలు, కార్యాచరణ ప్రణాళికలపై వివరాలను వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ అనుబంధ కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చేయాలని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయం పెంపొందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు వంటి విభాగాలకు ప్రత్యేక కమిటీలను బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. అనుబంధ కమిటీలు, శిక్షణ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, విధి విధానాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. పార్టీకి బలమైన వ్యవస్థే విజయానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి 7 నియోజకవర్గాలకు సంబంధించిన కూటమి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పంపిణీ చేసిన ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన


ఆమదాలవలస, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)
చిలకపాలెం గ్రామానికి చెందిన కరువోడు కుటుంబానికి రెండు లక్షల వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం విజయవాడలో పంపిణీ చేశారు. వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని పలువురు ఎమ్మెల్యే రవికుమార్‌కు విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ఈ దరఖాస్తులు పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం సహాయనిధి మంజూరు చేశారు. సీఎం సహాయనిధి చెక్కులను వైద్య చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లవలసిన బాధ్యత ప్రతి టిడిపి కార్యకర్తపై ఉందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందడంతో కరువు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దృష్టిలోపం ఉన్న విద్యార్థులు ప్రతి యేడాది కంటి పరీక్షలు నిర్వహించుకోవాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):

దృష్టిలోపం ఉన్న విద్యార్థులంతా ప్రతి ఏడాది కంటి పరీక్షలు నిర్వహించుకొని కంటి అద్దాలు అవసరమైతే ప్రతినిత్యం ధరించి కంటి చూపును కాపాడుకోవాలని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. జి.గురుమూర్తి అన్నారు. జాతీయ అంధత్వ, దృష్టిలోప నివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకు ళం వారి సౌజన్యంతో వైద్యాధికారి డా ఎన్.వరుణ్ పర్యవేక్షణలో కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి మరియు కురుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68 మంది విద్యార్థులకు ఉచిత కళ్లద్దాలను ప్రధానోపాధ్యాయులు కె.శాంతకుమారితో కలిసి పంపిణీ చేశారు. ఆప్తాలమిక్ అధికారి ఎం అర్ కె దాస్ విద్యార్థులకు కళ్లద్దాలు ఉపయోగించే విధానం మరియు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.కృష్ణారావు, ఎం ఎల్ హెచ్ పి వి.దేవి, ఆరోగ్య కార్యకర్తలు లలిత, కె జగనకుమారి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గర్ల్స్ హై స్కూల్ పేరు మార్పుకు కౌన్సిల్ ఆమోదం


ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ పేరును కాదా లక్ష్మీ కాంతం మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్‌గా మార్చుతూ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. స్థలదాత కుటుంబ సభ్యుల వినతి మేరకు కౌన్సిల్ అంగీకారం తెలిపింది. కౌన్సిల్ హాల్ మరమ్మతులు కొరకు అదనంగా 4 లక్షల రూపాయల కేటాయించడాన్ని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశంలో కమిషనర్ రమేష్ పాల్గొన్నారు.

## పోలియో ఫండ్ రైజింగ్ కోసం సైకిల్ యాత్ర

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

రోటరీ జిల్లా 3020 గవర్నర్ రొటేరియన్ కళ్యాణ్ చక్రవర్తి పోలియో ఫండ్ రైజ్ సైకిల్ ర్యాలీ ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు చేపట్టారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం నుండి ప్రారంభించారు. ఫస్ట్ ఫేజ్‌లో ఇచ్ఛాపురం, సోంపేట, ఆమదాలవలస, శ్రీకాకుళం, రాజాం, బొబ్బిలి, విజయనగరం, విశాఖపట్నంలలో పోలియో నిర్మూలన కోసం తీసుకున్నటువంటి జాగ్రత్తలు, రోటరీ పోలియో నిర్మూలన కొరకు చేసిన సేవలను వివరించారు. ఈ విషయంలో ప్రచారం చేస్తూ పోలియో నిర్మాణం కొరకు ఫండ్ రైజింగ్ చేస్తున్నారు. 1905లో ప్రారంభించిన రోటరీ క్లబ్ 125 సంవత్సరాల సేవలను కొనసాగిస్తున్నారు. 1985 నుంచి పోలియో నిర్మాణం కోసం ప్రపంచం వ్యాప్తంగా రోటరీ సేవ చేస్తోందని, పోలియో నిర్మాణం కొరకు ప్రపంచం మొత్తం మీద సైకిల్‌పై ర్యాలీ చేసిన గవర్నర్‌లలో రోటరీ జిల్లా 3020 రెండవ వారని చెప్పారు. రోటరీ క్లబ్‌లో గవర్నర్‌తో పాటు రొటేరియన్ గోపాల్ రాజు కాకినాడ రొటేరియన్ పి.మల్లికార్జునరావు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వీరిద్దరికీ ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ సమావేశంలో సన్మానించారు. రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి రోటరీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్. డి.త్రినాథ్ రెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ వెంకటేష్ సెక్రటరీ కే.రామకోటి, దక్కత కృష్ణమూర్తి రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. సైకిల్ ర్యాలీలో శ్రీకాకుళం జిల్లా రీజనల్ పల్స్ పోలియో చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి 3020 జిల్లా చైర్మన్ పార్థసారథి, బాబి, వరప్రసాద్, ఈశ్వరరావు ప్రెసిడెంట్ ఎలెక్ట్ వేదవ్యాసు, డి.కృష్ణారావు, తులసీదాస్, జోగారావు, గోపి చౌదరి, కిరణ్ కుమార్, దాస్, సురేష్, రాజ్ కుమార్, జై దేవ్, రోహిత్, కె.రామారావు, గోపాల్, అమీర్ అలీ, శ్యాం కుమార్ పాల్గొన్నారు.

## కొనుగోళ్లుకి వినియోగదారులకి ఏఐ పవర్డ్ సహాయం

టెక్కలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
వాలంటైన్స్ డే కోసం ప్రీమియం మరియు వ్యక్తిగత బహుమతులను కొనుగోలు చేయడానికి కస్టమర్లు కూర్చిన ఎంపికలు, ఏఐ పవర్డ్ ఆవిష్కరణ సాధనాలు మరియు అత్యంత వేగవంతమైన డెలివరీలను ఉపయోగించారని అమేజాన్ ఇండియా ఈరోజు తెలియచేసింది. చాక్లెట్లు, తాజా పూలు, జ్యువలరీ, ఫ్రాగ్రెన్సెస్, బ్యూటీ, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ మరియు బహుమతి కార్డ్స్ సహా విస్తృత శ్రేణిల్లో కస్టమర్లు విస్తృతమైన ఎంపిక మరియు వేగవంతమైన డెలివరీ ఎంపికలతో కొనుగోళ్లు చేసారని అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి చెప్పారు. ఈ వాలంటైన్స్ డేకి, చాక్లెట్లు, తాజా పూలు, ఫ్రాగ్రెన్సెస్, జ్యువలరీ, బ్యూటీ, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ మరియు గిఫ్ట్ కార్డ్స్ వంటి శ్రేణుల్లో ప్రీమియం మరియు కూర్పు చేసిన బహుమతి ఎంపికల్లో శక్తివంతమైన కొనుగోళ్లను చూసామన్నారు.

## డాక్టర్ మంచు కరుణాకరరావు సేవలు ఆదర్శనీయం

పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల నందు సహాయ సంచాలకులుగా పని చేసినటువంటి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ఉపసంచాల కులుగా పదోన్నతి పొంది అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరుకు బదిలీపై వెళ్లడం జరిగింది. ప్రాంతీయ పశు వైద్యశాల పాతపట్నం నందు బుధవారం పదోన్నతి ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన టెక్కలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ చందాక నరసింహులు మాట్లాడుతూ కరుణాకర రావు చేసిన సేవలను కొనియాడారు. గతంలో పాతపట్నం మండలం ప్రత్యేక అధికారిగా కూడా కరుణాకరరావు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ లోకనాథం ,పాతపట్నం మండల తహశీల్దార్ ప్రసాద్ రావు, మండల అభివృద్ధి అధికారి హనుమంతు వెంకటరమణ, పశు వైద్యాధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ శ్రీవాణి పాతపట్నం మరియు మెళియాపుట్టి మండల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు



పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
మహేంద్రతనయ నదిపై పాతపట్నం నుండి కాపు గోపాలపురం మరియు హెచ్ గోపాలపురం గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మించాలని బుధవారం అసెంబ్లీ వేదికగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ ప్రధాన సమస్యను శాసనసభ దృష్టికి తీసుకువెళ్లి, వంతెన నిర్మాణ ఆవశ్యకతను బలంగా వినిపించినందుకు కృతజ్ఞతగా కాపు గోపాలపురం మరియు హెచ్ గోపాలపురం, పాతపట్నం గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గోవిందరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాకాలంలో మహేంద్రతనయ నది ఉధృతంగా ప్రవహించే సమయంలో రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టాలను గుర్తించి ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించడం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ వంతెన నిర్మాణం జరిగితే రెండు గ్రామాల ప్రజల కల నెరవేరుతుందని, తమ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత పాల్గొని జై ఎంజీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షుడు సైలాడ సతీష్, నీలమణి దుర్గా అమ్మవారి గుడి చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, కళింగ కోమటి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ శాసనసపురి మధుబాబు, రఘుబాబు, రుంకు చలపతిరావు, ప్రశాంత్ కుమార్ పాడి, తడక లోకేష్, శాసనపురి వెంకటరమణ, బమ్మిడి రమణయ్య, తడక హరి, కరకవలస మన్మధరావు, వార్డ్ మెంబర్ దుర్గారావు, ఊర్జాన నారాయణరావు, కనకల సింహాద్రి, దుమ్మల నారాయణమ్మ, చింతకాయల రాజారావు, దాసరి వెంకటరమణ, గోకవలస ఉగాది, గుమ్మడి అప్పారావు, అక్కంద్ర ఎర్రయ్య, సంజీవ్ రాందాస్, డోలా కుమార్, మద్దిలి సంతోష్, నల్లి సాయి, యర్లంకి సంతోష్, కమకట్ల ఖగేష్, గోకవలస కిషోర్, నిసాని శ్రీనివాసరావు, ఎందు వెంకట్రావు, రేగటి నందిని, సంజీవ్ మోహిని, గొడబ హరి, బూసి వేణుగోపాలరావు, రాము పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పాతపట్నం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

రవాణా మార్గాలు (రహదారులు, వంతెనలు) సక్రమంగా ఉంటేనే ఆ ప్రాంతము, నియోజక వర్గము, రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని, పాత పట్నం నియోజకవర్గంలో రహదారులతో పాటు అవసరమైన చోట వంశధార, మహేంద్రతనయ నదులపై వంతెనలను ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో తన గళాన్ని బలంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం వినిపించారు. ముఖ్యంగా పాతపట్నం నియోజక వర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిట్టచివరన ఒడిస్సా రాష్ట్రానికి సరిహద్దు గల నియోజకవర్గమని ఇక్కడి ప్రజలు అభివృద్ధిలోనూ, తలసరి ఆదాయంలోనూ దశాబ్దాల కాలంగా వెనుకకు నెట్టివేయబడ్డారని పేర్కొన్నారు. అందుకుగాను నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. ముఖ్యంగా హిరమండలం వద్ద వంశధార నదిపై గొట్టా బ్యారేజీకి ప్రత్యామ్నాయంగా హిరమండలం భగీరథపురం గ్రామం వద్ద మరో వంతెనను నిర్మిస్తే గొట్టా బ్యారేజీపై ఒత్తిడి తగ్గి బ్యారేజీ రక్షణతో పాటు ప్రజల సమయము మరియు భారీ వాహనాల రవాణా కూడా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని పాతపట్నం మేజర్ పంచాయతీలో భాగమైన కాపు గోపాలపురం, హరిజన గోపాలపురం గ్రామాలకు వెళ్లేందుకు మహేంద్రతనయ నదిపై తక్షణమే వంతెనను నిర్మాణం చేపట్టాలన్నారు వర్షాకాలం వస్తే ఇక్కడ రైల్వే వంతెన పైనుంచే ప్రమాదకరంగా ప్రయాణం చేయవలసి ఉంటుందన్నారు. బూరగాం గ్రామం వద్ద రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు అనువుగా మరియు పండించిన పంటలను సకాలంలో దళారీ వ్యవస్థ లేకుండా లాభదాయకంగా పండిన పంటలు అమ్ముకునేందుకు, గిట్టుబాటు ధర పొందేందుకు అనువుగా వంతెనను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా దశాబ్దాల కాలంగా వంశధార నదిపై పెండింగ్ లో ఉన్న కళ్ళుట జిల్లేడుపేట వంతెనను తక్షణమే రీ టెండర్లను పిలిచి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అధికార తెదెపా ప్రభుత్వం 2019లో ఈ బ్రిడ్జి కు శంకుస్థాపన చేయగా తరువాత వచ్చిన వైసీపి ప్రభుత్వం పూర్తిగా బ్రిడ్జి నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. కనుక తక్షణమే మరలా కూటమి ప్రభుత్వం స్పందించి ఈ వంతెనల నిర్మాణానికి నిధులను మంజూరు చేసి, సకాలంలో పూర్తిచేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అసెంబ్లీ స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రివర్యులకు, ప్రభుత్వానికి ఎమ్మెల్యే గోవిందరావు విన్నవించారు.

## ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు


పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్టా మహో త్సవ కార్యక్రమాలు బుధవారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ వేడుకలు మూడు రోజుల పాటు జరగ నున్నాయి. ఈ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక బీజేపీ నేత లతో కలిసి జిల్లా బిజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వ రరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సిరిపు రంకు దుశ్శాలువతో సత్కరించారు. బిజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు, ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, కోశాధికారి శ్రీధర్, చంద్రయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నౌపడ గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు తామాడ ప్రసాద్ అనే యువకుడు గత కొద్ది రోజుల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. కిడ్నీలు చెడిపోవడంతో చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. విషయం తెలుసుకున్న ప్రసాద్ ఉంటున్న పాత పోలీస్ స్టేషన్ వీధి యువకులు, మహిళలు ఆధ్వర్యంలో కిడ్నీ బాధితుడు ప్రసాద్‌కు బుధవారం లక్షా 40 వేలు ఆర్థిక సాయం అందించారు. రెండు కిడ్నీలు దెబ్బతినడంతో తక్షణ చికిత్స కోసం వీధి మహిళలు, యువకులు కలిసి గత కొద్ది రోజులుగా విరాళాలు సేకరించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ప్రసాదకు వారంతా భరోసా కల్పించారు. అలాగే దాతలు ముందుకొచ్చి ప్రసాద్ కు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. ప్రసాద్, కుటుంబ సభ్యులు పాత పోలీస్ స్టేషన్ వీధి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత పోలీస్ స్టేషన్ వీధి యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్వహణలో భాగంగా మండలంలోని పాతపట్నం పట్టణం, దశరథపురం, తిడ్డిమి, సూర్యనారాయణపురం, రంకిని, చంగుడి, సరాళి, గోపాలపురం, కొరసవాడ, బూరగం, బోరుభద్ర, సీతారాంపల్లి, కాగువాడ, కమలమ్మకొట్టు జంక్షన్, బగదల, గురండి గ్రామాలకు విద్యుత్ సరఫరాకి అంతరాయం కలుగుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ.నరసింహకుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## సింగుపురం గ్రామంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ


పాతపట్నం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:
మండలంలోని సింగుపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వామి వారి చక్రతీర్థ స్నానాలను గ్రామ ప్రజలంతా కలిసి వేడుకగా జరిపారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రంగులు పూసుకుని యువత, మహిళలు, గ్రామ ప్రజలు కలిసి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. హర హర మహాదేవ అంటూ సింగుపురం గ్రామం శివనామస్మరణతో మారుమోగింది. ఊరంతా ఒకే కుటుంబంలా కలిసి భక్తి మార్గంలో శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు.

## మొబైల్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం

వంగర, ప్రభాతవార్త

వంగర మండల పరిషత్ కార్యాలయంలో ఈ-నారీ సీఆర్పీ, వివోఎ, ఇన్‌కం ప్రొఫైల్ సర్వే మొబైల్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణకు డి.ఆర్.డి.ఏ సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ.చిరంజీవి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు తీసుకున్న, బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి మరియు ఉన్నతి ద్వారా తీసుకున్న రుణాలతో ఏటువంటి జీవనోపాధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు, ఆ కార్యక్రమం ద్వారా వ్యక్తి గతంగా వస్తున్న ఆదాయం, కుటుంబ పరంగా వస్తున్న ఆదాయం, పెట్టుబడి, ఖర్చులు మొదలగు వివరాలు సర్వే ద్వారా తెలుసుకోవడం జరుగుతుంది. ఈ సర్వే ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళా పారిశ్రామిక వేత్తలు గా ఉన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం లో ఇంకా ఎంత మందిని తయారు చేయవచ్చు అనే దానికి ఉపయోగ పడుతుంది. ప్రతీ కుటుంబం లో ఒక మహిళా పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే ప్రభుత్వం యొక్క ఆలోచన అని, దీనికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ఏపిఎం సభ్యుల ఆదాయ ప్రొఫైల్ సర్వే అనేది పథకాల విజయవంతమైన అమలు, నిధుల సమర్థ వినియోగం మరియు సభ్యుల స్థిరమైన అభివృద్ధికి మౌలిక సాధనంగా ఉపయోగ పడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వంగర ఇ్రావీ టి. మంగమ్మ స్త్రీ నిధి మేనేజర్ వి.సుధాకర్ పాల్గొన్నారు.

## జింకీభద్రలో ఎంపీపీ డా.నిమ్మన దాసు పరామర్శలు

### మాజీ సర్పంచ్ పోకల వెంకటరావును సందర్శించి, తామాడ యర్రమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి


సోంపేట ప్రభాతవార్త
సోంపేట మండలం పరిధిలోని జింకీభద్ర గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోకల వెంకటరావు అనారోగ్యంతో ఉండటంతో వారిని పరామర్శించిన డాక్టర్ నిమ్మన దాసు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మరణించిన తామాడ యర్రమ్మ (68) నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తమాడ చంద్రశేఖర్, వైస్ సర్పంచ్ సాహూకారి జానీ, పెద్దకోట ఆనంత్, రాజం లక్ష్మణరావు, బత్తుల షణ్ముఖరావు, తామాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రంజీ ట్రోఫీ ఫైనల్‌కు జమ్మూ కాశ్మీర్

### 6 వికెట్లు తేడాతో బెంగాల్ ఓటమి

**న్యూఢిల్లీ:** బెంగాల్‌ను ఓడించి జమ్మూ కాశ్మీర్ తొలి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం బెంగాల్ క్రికెట్ అకాడమీ మైదానంలో జరిగిన సెమీఫైనల్‌లో నాలుగో రోజు బెంగాల్‌పై 6 వికెట్ల తేడాతో జమ్మూ కాశ్మీర్ విజయం సాధించింది. సీమ్‌బౌలింగ్ ఆల్ రౌండర్ ఔకిబ్ నబీ మరోసారి అవకాశాన్ని అందిపుచ్చుకుని సునీల్ కుమార్ తో కలిసి 4 వికెట్లు పడగొట్టాడు. బెంగాల్ తన రెండవ ఇన్నింగ్స్‌లో 99 పరుగులకే ఆలౌటైంది. గెలవడానికి 126 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన జమ్మూ కాశ్మీర్ 34.4 ఓవర్లలోనే ఛేదించింది. వంశజ్ శర్మ, అబ్దుల్ సమద్ వరుసగా 43 మరియు 30 పరుగులతో అజేయంగా నిలిచారు. మహమ్మద్ షమీ, ఆకాష్ దీప్ త్వరగానే గోల్ చేసి శుభమ్ పుండిర్ (27), కెప్టెన్ పరాస్ డోగ్రా (తొమ్మిది)లను అవుట్ చేశారు. కానీ సమద్ ఎదురుదాడి, షాబాజ్ అహ్మద్ బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్సర్లు బాదడంతో జమ్మూ కాశ్మీర్ తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. సూరజ్ సింధు జైస్వాల్ మూడు బౌండరీలు కొట్టిన తర్వాత, శర్మ ముఖేష్ కుమార్ సిక్స్ కొట్టి విజయాన్ని నమోదు చేశాడు. కాగా ఈ నెల 24 నుండి 28 వరకు జరిగే టైటిల్ పోరులో జమ్మూ కాశ్మీర్ ఇప్పుడు కర్ణాటకతో తలపడనుంది.





## టి20 వరల్డ్ కప్: దక్షిణాఫ్రికా ఘన విజయం

### టోర్నీ నుండి యుఎఇ ఔట్

**న్యూఢిల్లీ:** యుఏఈతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 122 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్ (36), ర్యాన్ రికెల్టన్ (30), ఐడెన్ మార్‌క్రమ్ (28) రాణించారు. యూఏఈ బౌలర్లలో హైదర్ అలీ, జవాదుల్లా, అర్ఫాన్, ఫారుఖ్ తలో వికెట్ తీసుకున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన యూఏఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. దీంతో దక్షిణాఫ్రికా ముందు 123 పరుగుల లక్ష్యం నిలిచింది. యూఏఈ బ్యాటర్లలో అలీషన్ షరాఫు (45; 38 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. కెప్టెన్ ముహమ్మద్ వసీం (22; 12 బంతుల్లో 4 ఫోర్లు) వేగంగా ఆడాడు. ఆర్యన్ష్ శర్మ (13), ముహమ్మద్ అర్ఫాన్ (11) మినహా మిగిలిన వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బాష్ మూడు వికెట్లు పడగొట్టాడు. అన్రిచ్ నోర్జే రెండు వికెట్లు తీశాడు. జార్జ్ లిండే ఓ వికెట్ సాధించాడు.




## వరల్డ్ ర్యాంకింగ్ 1 నం. అభిషేక్ శర్మ

**న్యూఢిల్లీ:** భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవలి ఫామ్ ఆందోళనలు ఉన్నప్పటికీ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన ఆధిక్యాన్ని నిలుపుకున్నాడు, వికెట్ కీపర్‌బ్యాటర్ ఇషాన్ కిషన్ తాజా ర్యాంకింగ్స్ టాప్ 10లోకి ప్రవేశించాడు. టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ ఇప్పటివరకు మంచి ప్రదర్శన చేయలేదు అయినా ఈ యువ ఓపెనర్ బ్యాటింగ్‌లో తన ఆధిక్యాన్ని నిలబెట్టుకోగలిగాడు. అలాగే టీ20 ప్రపంచ కప్‌లో వరుసగా రెండో హాఫ్ సెంచరీ సాధించిన ఇషాన్, కేవలం 40 బంతుల్లో 77 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న తర్వాత 17 స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానంలో నిలిచాడు. కాండీలో ఆస్ట్రేలియాపై అద్భుతమైన సెంచరీ సాధించిన తర్వాత శ్రీలంక హార్డ్ హిట్టర్ పాతుమ్ నిస్సాంక మూడు స్థానాలు ఎగబాకి బ్యాటర్ల జాబితాలో మూడవ స్థానానికి చేరుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో మంచి ఇన్నింగ్స్‌లు ఆడటంతో దక్షిణాఫ్రికా ద్వయం ర్యాన్ రికెల్టన్ (22 స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి), ఐడెన్ మార్క్రామ్ (ఆరు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి), అమెరికాకు చెందిన సాయితేజా ముక్కమల్లా (16 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి), ఇంగ్లాండ్ యువ ఆటగాడు జాకబ్ బెథెల్ (22 స్థానాలు ఎగబాకి 32వ స్థానానికి) బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపరచుకున్నాడు. ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో పాకిస్తాన్‌కు చెందిన సైమ్ అయూబ్ మరోసారి అగ్రస్థానానికి ఎగబాకాడు. బౌలర్ ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక స్థానం మెరుగుపడి మొత్తం మీద రెండవ స్థానానికి చేరుకుని, భారత ప్రత్యర్థి వరుణ్ చక్రవర్తికి దగ్గరగా ఉన్నాడు. టి20 ప్రపంచకప్‌లో వరుసగా మూడు వికెట్లు తీసిన జింబాబ్వే పేసర్ బ్రాడ్ ఎవాన్స్ 10 స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకున్నారు, భారత జత అక్షర్ పటేల్ (నాలుగు స్థానాలు ఎగబాకి 14వ స్థానానికి), జస్ప్రీత్ బుమ్రా (ఆరు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి), ఐర్లాండ్ స్పిన్నర్ మాథ్యూ హంఫ్రీస్ (23 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి) కూడా ఉన్నారు.

## ఢిల్లీ ఓపెన్‌లో.. దూసుకుపోతున్న సుమిత్



**న్యూఢిల్లీ:** 2026 ఢిల్లీ ఓపెన్ ఎటిపి 75 ఛాలెంజర్ ఈవెంట్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు సుమిత్ నాగల్ పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. ప్రపంచ ర్యాంక్‌లో 297వ స్థానంలో ఉన్న నాగల్, మొదటి సెట్ ప్రారంభ గేమ్‌లో స్పెయిన్‌కు చెందిన డేవిడ్ జోర్డా సాంచిస్‌ను అధిగమించి 6-3తో తన ఆధిక్యాన్ని కొనసాగించాడు. రెండవ సెట్ మరింత పోటీతత్వాన్ని నిరూపించింది, 11వ గేమ్‌లో భారత ఆటగాడు నిర్ణయాత్మక బ్రేక్ సాధించే వరకు ఇద్దరు ఆటగాళ్లు సర్వీస్‌ను నిలుపుకున్నారు. ఒక గంటా 27 నిమిషాల్లో 6-3, 7-5తో మ్యాచ్‌ను ముగించాడు. టోర్నమెంట్ చరిత్రలో ఏకైక హోమ్ సింగిల్స్ ఛాంపియన్‌గా నిలిచిన సోమ్‌దేవ్ దేవ్‌వర్మన్ తర్వాత ఢిల్లీ ఓపెన్‌లో తొలి భారత సింగిల్స్ విజేతగా నిలిచేందుకు నాగల్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇక ఆస్ట్రేలియాకు చెందిన టాప్ సీడ్ డేన్ స్వీనీ తన ప్రారంభ రౌండ్ మ్యాచ్‌లో కజకిస్తాన్‌కు చెందిన బీబిట్ జుగాయేవ్ చేతిలో ఓడిపోవడం పెద్ద సంచలనం సృష్టించింది. ప్రపంచ ర్యాంక్‌లో 292వ స్థానంలో ఉన్న జుకోయేవ్, ఒక సెట్ పరాజయం తర్వాత టాప్ సీడ్ మరియు ప్రపంచ 134వ స్థానంలో ఉన్న డేన్ స్వీనీని 6-7 (6), 6-2, 6-2తో ఓడించాడు.

## ఖతార్ ఓపెన్‌లో సత్తా చాటుతున్న అల్కరాజ్

**న్యూఢిల్లీ:** ఖతార్ ఓపెన్ 2026లో కార్లోస్ అల్కరాజ్ సత్తా చాటుతున్నాడు. తొలి రౌండ్‌లో ఆర్థర్ రిండర్‌క్నేచ్‌ను 6-4, 7-6 (7/5) తేడాతో ఓడించి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజయం తర్వాత కార్లోస్ అల్కరాజ్ తిరిగి ఖతార్ ఓపెన్‌లో దూసుకుపోతున్నాడు. మెల్‌బోర్న్‌లో విజయంతో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచిన అల్కరాజ్, 30వ ర్యాంక్‌లో ఉన్న రిండర్‌క్నేచ్‌ను రెండు సెట్లలో ఓడించాడు. ఐదవ గేమ్‌లో బ్రేక్ చేసిన తర్వాత అల్కరాజ్ మొదటి సెట్‌ను కైవసం చేసుకున్నాడు. కానీ రిండర్‌క్నేచ్ నుండి గట్టి ప్రతిఘటనను ఎదుర్కొన్నాడు, అతను మ్యాచ్‌లో తన మొదటి బ్రేక్ పాయింట్లను సాధించాడు, టాప్ సీడ్ రెండవ సెట్‌లో టైబ్రేక్‌తో వత్తిడి తీసుకొచ్చాడు. టైబ్రేక్‌లో మ్యాచ్ పాయింట్ వద్ద ఫోర్‌హ్యాండ్‌ను బద్దలు కొట్టి విజయంతో ముగించాడు. ఇక అల్కరాజ్ ప్రధాన ప్రత్యర్థి జానిక్ సిన్నర్ డ్రాలో మరో వైపు ఉన్నాడు. డచ్‌కు చెందిన జెస్పర్ డి జోంగ్‌పై 6-4, 6-3 తేడాతో విజయం సాధించి రుబ్లెవ్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. జపాన్‌కు చెందిన షింటారో మోచిజుకిని ఓడించడానికి ఏడో సీడ్ ఖచనోవ్‌కు మూడు సెట్లు అవసరం కాగా, స్టెఫానోస్ సిట్సిపాస్ ట్యునీషియా వైల్డ్ కార్డ్ మోయెజ్ ఎచార్గుయ్‌ను ఓడించాడు.



## పాకిస్థాన్ సంచలన విజయం

### 102 పరుగులతో నమీబియా ఓటమి

**న్యూఢిల్లీ:** పొట్టి ప్రపంచకప్‌లో భారత జట్టు చేతిలో కంగుతిన్న పాకిస్థాన్ నాకౌట్ ఆశల్ని నిలబెట్టుకుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో నమీబియాపై భారీ స్కోర్ చేసిన పాక్ సునాయస విజయంతో సూపర్ 8కు దూసుకెళ్లింది. ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(100) మెరుపు సెంచరీకి మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీఖ్(416) మ్యాజిక్ తోడవ్వగా 102 పరుగుల తేడాతో నమీబియాను మట్టికరిపించింది. 200 పరుగుల ఛేదనలో పసికూనను పడగొట్టింది. పాక్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న నమీబియా భారీ ఛేదనలో ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. టీమిండియాపై సున్నాకై ఔటైన ఓపెనర్ షహిబ్జద ఫర్హాన్(100 :58 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు) నమీబియాపై చెలరేగిపోయాడు. సయీం ఆయూబ్(14) విఫలమైనా, దూకుడే మంత్రగా బౌండరీలతో విధ్వంసం సృష్టించాడు ఫర్హాన్. చివరి ఓవర్ వరకూ నిలబడి సెంచరీతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. సల్మాన్ అఘా(38), షాదాబ్ ఖాన్(36 నాటౌట్)లు సైతం రాణించగా 3 వికెట్ల నష్టానికి పాక్ నిర్ణీత ఓవర్లలో 199 పరుగులు చేసింది. వరల్డ్‌కప్ చరిత్రలో మూడో అత్యధిక స్కోర్‌తో నమీబియాకు సవాల్ విసిరింది సల్మాన్ అఘా సేన. ఇక నమీబియా ఓపెనర్లు లౌరెన్ స్టీన్‌కాంప్(23), జన్ ఫ్రైలింక్(9)లు దూకుడగా ఆడారు. కానీ, సల్మాన్ మిర్జా ఈ జోడీని బ్రేకిచ్చాడు. ఆ తర్వాత బంతి అందుకున్న ఉస్మాన్ తారీఖ్(416), షాదాబ్ ఖాన్(319)లు వికెట్ల వేటతో ప్రత్యర్థి బ్యాటర్లను హడలెత్తించారు. వీరిద్దరి విజృంభణతో అలెగ్జాండర్ వొల్స్‌చెంక్(20) మినహా మిడిలార్డర్‌లో ఏ ఒక్కరూ రెండంకెల స్కోర్ చేయలేదు. చివరి బ్యాటర్‌ను తారీఖ్ ఔట్ చేయగా నమీబియా 97 పరుగులకే ఆలౌటయ్యింది. దాంతో 102 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన పాక్ సూపర్ 8కు క్వాలిఫై అయింది.

## మార్కెట్‌లోకి మూడు ఐపిఒలు

### 23 నుంచే బిడ్డింగ్




**ముంబయి, ఫిబ్రవరి 18:** మార్కెట్‌లోకి ఈనెల 23వ తేదీ మూడుఐపిఒలు రాబోతున్నాయి. క్లీన్‌మాక్స్ సంస్థ 3100 కోట్ల సమీకరణకు ఐపిఒకు వస్తుంటే మొబిలైజ్ యాప్ కూడా 23నే ఐపిఒకకు వస్తోంది. అదేవిధంగా శ్రీరామ్ ట్విస్టెక్స్ ఐపిఒ కూడా ఈనెల 23వ తేదీనే రానున్నది. క్లీన్‌మాక్స్‌సంస్థ ఇష్యూధరలను రూ.1000 నుంచి రూ.1053గా నిర్ణయించారు. మొత్తం కంపెనీ విలువలు 12,325 కోట్లుగా అంచనావేసారు. యాంకర్ ఇన్వెస్టర్లకు 20వ తేదీనుంచే బిడ్డింగ్ తెరుస్తారు. రూ.1200 కోట్లమేర నిధులసమీకరణకు షేర్లు జారీచేస్తారు. ఆఫర్‌ఫర్‌సేల్ కింద 1900 కోట్లు ప్రమోటర్లు కూడా వాటా జారీ ఉంటుందని క్లీన్‌మ్యాక్స్ తెలిపింది. ఐపిఒ సైజును 5200 కోట్లనుంచి కొంతమేర తగ్గించి 1200 కోట్లకే పరిమితంచేసింది. అదేవిధంగా మొబిలైజ్ యాప్ ఐపిఒ కూడా 23వ తేదీనే ఓపెన్ అవుతోంది. కంపెనీ 20.10 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. తాజాగా 2.5 మిలియన్ల షేర్లనుజారీచేస్తోంది. ఇష్యూధర రూ.75 నుంచి రూ.80వరకూ నిర్ణయించింది. లాట్ ఇనిషియల్‌సైజ్ 1600 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ 2.56 లక్షలు రెండు స్లాట్‌లకు బిడ్ వేయాల్సి ఉంటుంది. అంటే కనీసం 3200 షేర్లు కొనుగోలుచేయాలి. ఇక శ్రీరామ్ ట్విస్టెక్స్ సోమవారంనుంచి బిడ్డింగ్ ఓపెన్ అవుతుంది. కాటన్ నూలు ఉత్పత్తి సంస్థ అయిన ట్విస్టెక్స్ 110.24 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఇందుకోసం 10.6 మిలియన్‌ల షేర్లను జారీచేస్తోంది. ఇష్యూధర రూ.95 నుంచి రూ.104గా కొనసాగుతోంది.

వాణిజ్యం





## ఎఐలో దూసుకు పోతున్న భారత్

### మీడియాతో సుందర్ పిచాయ్ చిట్‌చాట్

**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 18:** గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ భారత్ లో జరుగుతున్న అంతర్జాతీయ ఏఐ సదస్సు సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏఐ సమ్మిట్ సందర్భంగా మన మీడియాతో ఆయన కాలిఫోర్నియా నుంచి వర్చువల్ గా మాట్లాడుతూ భారత్ తో గూగుల్ భవిష్యత్ భాగస్వామ్యం గురించి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోంది. ఏఐ వినియోగంతో మరికొన్నేళ్లలో భారత్ మరింత ముందుకు వెళ్తుందని నేను నమ్ముతున్నాను. అందుకే ఇండియాతో భాగస్వామిగా ఉండాలనే స్పష్టమైన ఆశయంతో ఉన్నాం. భారత్ లో మౌలిక సదుపాయాలు, స్థిరమైన పెట్టుబడులు, డేటా సెంటర్ల ఏర్పాటు, స్థానిక భాగస్వాములతో పరిశోధనలు, యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంపై గూగుల్ దృష్టి సారిస్తోంది.

భారత్ లో క్లౌడ్ రీజియన్ స్థాపన కోసం రిలయన్స్ జియోతో కలిసి పనిచేస్తున్నాం. రాజస్థాన్ లో 150 మెగావాట్ల పునరుత్పాదక ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం. అదానీ, క్లీన్‌మాక్స్ వంటి సంస్థల భాగస్వామ్యంతో డేటా సెంటర్ల విస్తరణ జరుగుతోంది. భారత వినియోగదారుల కోసం ఏఐ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. ఏఐ సదస్సు కోసం భారత్ కు రావడం తనకు చాలా సంతోషంగా ఉందని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఏఐ సమ్మిట్ లో ఆయన ప్రసంగించనున్నారు.

## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

### ఐటి ఒత్తిళ్లున్నా బ్యాంకింగ్ మెటల్ ఎఫ్‌ఎంసిజిల మద్దతు

**ముంబయి, ఫిబ్రవరి 18:** ఐటీ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, మెటల్, ఎఫ్‌ఎంసీజీ స్టాక్స్‌లో కొనుగోళ్లు భారీగా పెరిగి మార్కెట్లకు అండగా నిలిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 283 పాయింట్లు పెరిగి 83,734 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 93 పాయింట్లు లాభపడి 25,819 వద్ద నిలిచింది. నిఫ్టీ లాభాల్లో ముగియడం ఇది వరుసగా మూడో సెషన్ కావడంవిశేషం. రంగాల వారీగా నిఫ్టీ ఐటీ సూచీ 1.23 శాతం నష్టపోగా, మిగిలిన అన్ని సూచీలు గ్రీన్ మార్క్‌లో ముగిశాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు వరుసగా 1.21 శాతం, 1.33 శాతం, 1.31 శాతం చొప్పున లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లు కూడా సూచీలకు అనుగుణంగానే రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.50 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.54 శాతం లాభపడ్డాయి. ఉదయం సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు, మధ్యాహ్నం తర్వాత బలమైన రికవరీ కనబరిచాయి. సెన్సెక్స్ తన కనిష్ట స్థాయి అయిన 83,206 నుంచి 585 పాయింట్లకు పైగా పుంజుకుంది. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (డీఐఐ) నుంచి పెట్టుబడులు నిలకడగా కొనసాగడం మార్కెట్లకు బలమైన మద్దతు ఇచ్చినట్లు అంచనా. దేశీయ వృద్ధి అవకాశాలపై ఉన్న సానుకూల దృక్పథంతో సెంటిమెంట్ బలంగానే ఉందని వారు తెలిపారు. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 2 పైసలు స్వల్పంగా బలహీనపడి 90.66 వద్ద ట్రేడ్ అయింది. బీఎస్ఈలో 2,110 షేర్లు లాభపడగా, 1,916 షేర్లు నష్టపోయాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఏప్రిల్‌రెండునాటి సెటిల్‌మెంట్లు 0.74శాం లాభపడి రూ.1,52,541గా ముగిసాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు 41 సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 67.83 డాలర్లుగా కొనసాగింది.





## రూ.2 లక్షలకోట్లకు టెక్నాలజీ మార్కెట్‌క్యాప్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** భారత్ వచ్చే దశాబ్దంలోపు టెక్నాలజీరంగంలో రెండులక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువలకు పెరుగుతుందని భారీ కంపెనీలు వస్తున్నాయని, దేశ ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుందని వెంచర్‌క్యాపిటల్‌సంస్థ యాక్సెల్ వెల్లడించింది. ఎఐ ఇంపాక్ట్ సదస్సులో మాట్లాడుతూ యాక్సెల్ భాగస్వామి ప్రయాంక్ స్వరూప్ మాట్లాడుతూ టెక్నాలజీ కంపెనీలుప్రస్తుతం నాలుగునుంచి ఐదుశాం మాత్రమే వాటాతో ఉన్నాయని, భారత్ మొత్తం కంపెనీల మార్కెట్ మూలధన విలువల్లో అతితక్కువ వాటాతో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ వాటా వచ్చే పదేళ్లలో 15 నుంచి 20శాతానికి పెరుగుతుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పరంగా భారత్‌మరింత ముందుకు వెళుతున్న క్రమంలోరానున్న కాలంలో 100 బిలియన్ డాలర్లమేర కంపెనీలు వస్తాయని స్వరూప్ అంచనావేసారు. టెక్నాలజీ రంగంలో పెట్టుబడులకు ఇదే మంచి అవకాశమని, ఇటు భారత్‌కు అటుప్రపంచానికిసైతం పెట్టుబడుల్లో టెక్నాలజీరంగం ఇపుడు కీలకం అవుతుందని అంచనావేసారు. ఎఐఅనేది ఇపుడుకీలకంగా మారిందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. స్టార్టప్‌లు బిల్డ్‌ఫర్‌భారత్‌గా ముందుకురావాలని, అందుబాటు స్థాయిలోపరిష్కారాలు చూపించాల్సి ఉంటుందన్నారు. హెల్త్‌కేర్, విద్యారంగంలో ప్రతి ఒక్కరికీ వ్యయ భారం తగ్గించాల్సిన అవసరం ఉందని, అందువల్లనే ఈ రంగాల బిజినెస్‌లలో తాము పెట్టుబడులుపెడుతున్నట్లు యాక్సెల్‌భాగస్వామి అన్నారు. హెల్త్‌కేర్, విద్య, ఫైనాన్షియల్‌ప్లానింగ్ ఇపుడు కీలకంగా మారాయన్నారు. ఎఐ సాయంతో ఈ రంగాలేకాకుండా అనేక రంగాల్లో ప్రతిభా వంతులు కావచ్చని ఆయన అన్నారు.




## నవీముంబయి ఎయిర్‌పోర్టులో ఫెడెక్స్ గ్లోబల్ కార్గో హాబ్

**ముంబయి, ఫిబ్రవరి 18:** గ్లోబల్ ఎయిర్ లాజిస్టిక్స్ సంస్థ ఫెడెక్స్ నవీముంబయి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఎయిర్‌కార్గోను ఏర్పాటుచేస్తోంది. ఇందుకోసం రూ.2500 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లుప్రకటించింది. ఈ కొత్త కార్గో హాబ్‌ను ఆదాని ఎయిర్‌పోర్టు హోల్డింగ్స్‌తో కలిసి నిర్వహిస్తోంది. వచ్చే రెండేళ్లపాటు అత్యాధునిక కార్గో నిర్వహణ వ్యవస్థను ఫెడెక్స్ నిర్వహిస్తుంది. ఎయిర్‌పోర్టు ఆవరణలో దీర్ఘకాలిక పెట్టుబడులు 250 మిలియన్ డాలర్లకుసైతం పెరుగుతుందని, మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ గ్లోబల్ కార్గో హాబ్ డిజైన్‌చేసినట్లు తెలిపారు. దీనితోభారత్‌ను ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, యూరోప్, అమెరికాలకు కనెక్టివిటీ మరింతపెరుగుతుందని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌రాజ్ సుబ్రహ్మణియన్ అన్నారు. అలాగే ప్రపంచానికి లాజిస్టిక్స్ గేట్‌వేగా కూడా నవీముంబయి ఫెడెక్స్ కార్గోహాబ్ పనిచేస్తుందన్నారు. ఆదాని ఎయిర్‌పోర్టు హోల్డింగ్స్ డైరెక్టర్ జీత్ ఆదాని మాట్లాడుతూ కొత్తఎయిర్‌పోర్టులో సమీకృతమౌలిక వనరులన్నింటినీకల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమభారత్ అంతర్జాతీయ ట్రేడ్ కారిడార్‌ను పటిష్టంచేసి మల్టీమోడల్ కనెక్టివిటీని కలిగి ఉంటుందని, దీనివల్ల ఆరువేలకుపైగా ప్రత్యక్ష పరోక్ష ఉపాధి లభిస్తుందన్నారు. లాజిస్టిక్స్, గోదాములు, రవాణా ఇతర అనుబంధ సేవల్లోఉపాధి మరింతపెరుగుతుందన్నారు. ప్రస్తుతం 0.5 మిలియన్ టన్నులు సాలీనా కార్గో నిర్వహణ జరుగుతోందని కొత్త హాబ్‌తో సుమారు 3.2 మిలియన్ టన్నులకు పెరుగుతుందని ఫెడెక్స్ చీఫ్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.